

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

శుక్రవారం | 25-7-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 117 | శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం, తిథి: పాడ్యమి రా.11-23 తదుపరి విదియ; నక్షత్రం: పుష్యమి సా.4.01 తదుపరి ఆశ్లేష; వర్జ్యం తె.4.44 మొదలు; దుర్ముహూర్తం: ఉ.8.30-9.21, మ.12.47-1.38, అమృతఘడియలు: ఉ.9.48-11.21; రాహుకాలం: ఉ.10.30-12.00, సూర్యోదయం: 5.56, సూర్యాస్తమయం: 6.47 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఇదేం తీర్పు?



వివేకాన్ని ఉపయోగించారా?

న్యాయ విచక్షణాధికారాన్ని తీవ్రంగా దుర్వినియోగం చేశారు

కుట్ర, హత్యకు సంబంధించిన కేసును హైకోర్టు జడ్జి చూడాల్సింది ఇలాగేనా?

నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

10

థాయ్‌లాండ్, కాంబోడియా ఢీ

శివాలయాలున్న 'టా మ్యూయెన్' ప్రాంతంపై ముదిరిన వివాదం

- బీఎం-21 రాకెట్లు, శతఘ్నులతో కాంబోడియా దాడి
- ఎఫ్-16 ఫైటర్లతో విరుచుకుపడిన థాయ్‌లాండ్
- 11 మంది థాయ్ పౌరులు, ఒక సైనికుడి మృతి
- పరస్పరం దౌత్యాధికారుల బహిష్కరణ 2
- 'ఖ్మేర్' సామ్రాజ్య ప్రతీకలుగా 'టా మ్యూయెన్' ఆలయాలు



టా మ్యూయెన్‌లోని ప్రాచీన ఆలయం

భారతీయుల్ని నియమించుకోవద్దు

ఉద్యోగాల్లో అమెరికన్లకే ప్రాధాన్యమివ్వాలి

కంపెనీలు అంతర్జాతీయ ధోరణిని వదలాలి

నా పాలనలో ఈ సంస్కృతికి ముగింపు

సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరం.. ఏఐ సదస్సులో డొనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్, జూలై 24: టెక్ ఉద్యోగాల్లో అమెరికన్లకే ప్రాధాన్యం ఇవ్వాలని, భారతీయులను నియమించుకోవద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ టెక్ సంస్థలకు సున్నితంగా సూచనలు చేశారు. తాను ముందు

మిగతా 2వ పేజీలో...



రేవంత్ టీమ్ భేష్!



ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్‌గాంధీతో సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ

కులగణనపై అద్భుతంగా పని చేశారు

- దేశానికే ప్రామాణికంగా తీర్చిదిద్దారు
- సొంత కులం ఒత్తిడిని అధిగమించి సీఎం సాహసం
- ముఖ్యమంత్రిపై రాహుల్, ఖర్గే ప్రశంసల వర్షం
- రిజర్వేషన్లపై 50% సీలింగ్ ఎత్తేయడం ద్వారా హిందూత్వ రాజకీయాలు ధ్వంసం: రాహుల్
- దేశవ్యాప్త కులగణన రాహుల్ సాధించిన విజయం
- సామాజిక న్యాయం 2.0 మొదలైంది: ఖర్గే

తమ పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు తెలుసుకోవడం బీజేపీకి ఇష్టం ఉండదు. ఓబీసీలు, దళితులు, ఆదివాసులు, ఇతర కులాల స్థితిగతులు కులగణనతో వెలుగులోకి రావడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోంది. బీజేపీ నేతల పిల్లలు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో చదువుతారు. ఆ నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను వ్యతిరేకిస్తారు.

- రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో విస్తృత స్థాయిలో, శాస్త్రీయంగా, అర్థవంతంగా కులగణన జరిపిన తీరు దేశానికే ప్రామాణికంగా నిలిచిందని కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఆయన బృందాన్ని ప్రశంసించింది. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పేరిట నిర్వహించిన కులగణన గురించి రేవంత్ గురువారం ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర పార్టీ నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణలో కులగణన జరిపించాలన్న ఆలోచనను రేవంత్‌రెడ్డి కులం వాళ్లు మెచ్చక పోవచ్చునని తాను తొలుత భావించానని, కులగణన ఎలా జరిపిస్తారా? అన్న అనుమానాలు తనకుండేవని రాహుల్ గాంధీ అన్నారు. అయితే, రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు తన అంచనాలను అధిగమించి, ముందుకు వచ్చి కులగణనను జరిపించారని కొనియాడారు. ఏ స్ఫూర్తితో కులగణన జరిపించాలని అనుకున్నామో అదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని నెరవేర్చారని ప్రశంసించారు. తెలంగాణలో కులగణన జరిపించిన తీరు సమాజంలో అందరికీ న్యాయం జరిగే దిశన ఒక మైలు రాయిగా నిలిచిందని అన్నారు. ఈ కులగణనను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని, బీజేపీకి ఇష్టమున్నా లేకపోయినా దేశ వ్యాప్తంగా జరిగే కులగణనకు ఇది కొలమానంగా

మిగతా 13వ పేజీలో...



కోటాపై పోరాడుదాం

బీసీ బిల్లుల ఆమోదానికి ఎంపీలుగా మీరు పార్లమెంటులో కొట్లాడండి

నేను, మా ఎమ్మెల్యేలు కలిసి జంతర్ మంతర్ వద్ద పోరాడుతాం

13

ఇది 'రేర్' సర్వే.. 'రేర్' అంటే త్వరలో చెబుతా

కుల సర్వే, బీసీ బిల్లుల ఆమోదంపై సోనియా లేఖ.. నాకు నోబెల్, ఆస్కార్‌తో సమానం

మోదీ కన్వర్టెడ్ బీసీ.. బీజేపీ బీసీ వ్యతిరేకి

కాంగ్రెస్ ఎంపీలకు రేవంత్ ప్రజెంటేషన్

తెలంగాణ సమగ్ర కుల సర్వే డేటా మొత్తం 88 కోట్ల పేజీలు వచ్చిందని వెల్లడి

కేంద్రానికి 'బీసీ రిజర్వేషన్ల' ఆర్డినెన్స్

న్యాయసలహా కోసం పంపిన గవర్నర్

ధన్‌ఖడ్‌పై ఒక దశలో అభిశంసన యోచన

- ఆయనపై తీవ్ర ఆగ్రహంతో బీజేపీ నాయకత్వం
- కాంగ్రెస్ పట్ల మెతక వైఖరితో ఉన్నారనే భావన
- ఖర్గేకు సభలో పహల్గాం అంశాన్ని లేవనెత్తే అవకాశం ఇవ్వడంపై బీజేపీలో తీవ్ర అభ్యంతరం
- జస్టిస్ శేఖర్ యాదవ్ అంశంలోనూ కేంద్రం కినుక
- ధన్‌ఖడ్‌కు వీడ్కోలు ఇవ్వడానికీ కేంద్రం ససేమిరా
- కాంగ్రెస్ నేత జైరాం ప్రతిపాదించినా స్పందించని వైనం



న్యూఢిల్లీ, జూలై 24: ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ పట్ల కొన్నాళ్లుగా బీజేపీ తీవ్ర ఆగ్రహంతో ఉందని తెలుస్తోంది. ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో రాజీనామా చేశానని చెబుతున్నా మొదటి నుంచీ అందరూ వేరే కారణం ఉందని ఊహిస్తూనే ఉన్నారు. దాన్ని బలపరిచే విధంగా బుధవారం మరో సంఘటన జరిగింది. మాజీ ఉప రాష్ట్రపతికి రాజ్యసభ గౌరవప్రదమైన వీడ్కోలు ఇవ్వాలని పార్లమెంటులో సభా వ్యవహారాల సలహా సంఘం సమావేశంలో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ప్రతిపాదించారు. గురువారం జరిగే తమిళనాడు ఎంపీల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పేరు కూడా చేర్చాలని కోరారు. బీజేపీ మౌనం వహించింది. ఇతర పార్టీలు కూడా ఎందుకో జైరాం ప్రతిపాదనకు మద్దతు తెలపలేదు. దాంతో ధన్‌ఖడ్ వీడ్కోలు లేకుండానే ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. గత ఏడాది నుంచే బీజేపీకి ఆయనకు మధ్య ఎడం పెరిగినట్లు సమాచారం. పైగా, న్యాయవ్యవస్థపై ఆయన కొద్ది నెలలుగా తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతున్నారు. జస్టిస్ వర్మ వ్యవహారంలోనూ న్యాయ వ్యవస్థపై కీలక ప్రశ్నలు సంధించారు. ఈ నేపథ్యంలో ఆయనతో

మిగతా 2వ పేజీలో...

మబ్బులు.. జల్లులు!

రాష్ట్రంలో రోజంతా ముసురు

ఇళ్లకే పరిమితమైన ప్రజలు

ములుగు వెంకటాపురంలో 23.52 సెం.మీ వర్షపాతం

కాళేశ్వరం వద్ద 7.3 మీటర్ల ఎత్తుతో గోదావరి 14

మరో రెండ్రోజులు వర్షాలు

14 జిల్లాలకు ఎల్లో అలర్ట్

కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి

నా ఫ్లాట్‌కు వచ్చి వెళ్లే వారు!

తెలుగువాళ్లని రానిచ్చాను

వరుణ్, చాణక్య తెలుసు 13

సిట్ విచారణలో ట్యాపింగ్ నిందితుడు శ్రవణ్ రావు

రోజుకు 7వేల అడుగులు.. ఆరోగ్యం పదిలం

గుండె జబ్బులు, డిమెన్షియా, డిప్రెషన్‌ల నుంచి రక్షణ

2

బ్రిటన్‌లో సుంకాల్లేవ్

99% భారత ఉత్పత్తులకు సుంకాల నుంచి మినహాయింపు!

భారత్-బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మోదీ, స్టార్మర్ సమక్షంలో సంతకాలు

ఇక బ్రిటన్ విస్కీ, కార్లు, చాక్లెట్లు మన దగ్గర చౌకగా అందుబాటులోకి..


ఒప్పందంతో ఇరుదేశాల మధ్య ఏటా రూ.2.94 లక్షల కోట్ల వ్యాపారం!

సరికొత్త అధ్యాయాన్ని లిఖించాం

భారత యువత, రైతులు, ఎంఎస్ఎంఈలకు లబ్ధి: మోదీ

ఇరు దేశాల్లో ఉద్యోగాలకు, వ్యాపారాలకు లాభం: స్టార్మర్

రానున్న మూడేళ్లలో బ్రిటన్‌కు భారత వ్యవసాయ ఎగుమతుల్లో 20% వృద్ధి!



కీర్ స్టార్మర్‌తో మోదీ కరచాలనం. ఒప్పంద పత్రాలతో రెనాల్డ్స్, పీయూష్ గోయల్

లండన్, జూలై 24: భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్యానికి సంబంధించి చరిత్రాత్మక ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలు 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' కుదుర్చుకున్నాయి. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ)' పేరిట రూపొందించిన ఈ ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో గురువారం ఇరుదేశాల వాణిజ్య శాఖల మంత్రులు పీయూష్ గోయెల్, జోనాథన్ రెనాల్డ్స్ సంతకాలు చేశారు. లండన్‌లోని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ అధికారిక నివాసంలో ఈ ఒప్పందం జరిగింది. దీని ద్వారా భారత్-బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఇరు దేశాల మధ్య ఏటా దాదాపు రూ.2.94 లక్షల కోట్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా

మిగతా 2వ పేజీలో...

రష్యాలో విమాన ప్రమాదం..

49 మంది దుర్మరణం

ల్యాండింగ్ క్రమంలో కుప్పకూలిన విమానం

రష్యా-చైనా సరిహద్దు సమీపంలో దుర్ఘటన

ప్రతికూల వాతావరణమే కారణమన్న అంచనాలు

మాస్కో, జూలై 24: రష్యా తూర్పు సరిహద్దుల్లోని అమూర్‌లో ఓ ప్రయాణికుల విమానం కుప్పకూలిన ఘటనలో 49 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో 43 మంది ప్రయాణికులు కాగా.. మిగతా ఆరుగురిలో విమాన పైలట్లు, సిబ్బంది ఉన్నారు. మృతుల్లో ఐదుగురు చిన్నారులు కూడా ఉన్నట్లు రష్యా మీడియా పేర్కొంది. ప్రమాదానికి కారణాలేంటనేది ఇంకా తెలియరాలేదని అధికారులు చెప్పారు. పైలట్ తప్పిదమా? లేక.. సాంకేతిక లోపమా? అన్నది దర్యాప్తులో

మిగతా 2వ పేజీలో...

అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు



3,000 కోట్ల బ్యాంకు రుణం ఎగవేత, నగదు అక్రమ చలామణీ ఆరోపణలపై

35 కార్యాలయాల్లో సోదాలు

2017-19 నడుమ 'ఎస్ బ్యాంకు' నుంచి రుణాలు తీసుకుని ఆ సొమ్మును దారి మళ్లించినట్టు ఆరోపణలు

10





విమానాల్లో భద్రతా ప్రమాణాల ఉల్లంఘన

» ఎయిరిండియాకు

4 నోటీసులు జారీ చేసిన డీజీసీఏ

న్యూఢిల్లీ, జూలై 24: క్యాబిన్ సిబ్బందికి విశ్రాంతి, శిక్షణ నిబంధనలు, భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించినందుకు ఎయిరిండియాపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా ఈ సంస్థకు జూలై 23న నాలుగు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పైలట్లకు తగినంత విశ్రాంతి ఇవ్వకపోవడం, సిమ్యులేటర్‌పై శిక్షణ పొందాలన్న నిబంధనను పాటించపోవడం, శిక్షణ పొందని పైలట్లకు ఎత్తయిన ప్రాంతాల్లో ఉన్న విమానాశ్రయాలకు వెళ్లే విధులు కేటాయించడం, సరిపడా క్యాబిన్ సిబ్బంది లేకుండా అంతర్జాతీయ మార్గాల్లో ప్రయాణించడం వంటి ఉల్లంఘనలను ఉదహరించింది.

రోజుకు 7 వేల అడుగులతో ఆరోగ్యం మరింత పదిలం

» గుండె జబ్బు నుంచే కాదు

డిమెన్షియా, డిప్రెషన్ నుంచీ రక్షణ

న్యూఢిల్లీ, జూలై 24: రోజుకు రెండు వేలు కాదు... 7,000 అడుగులు వేయండి. మీ గుండె మాత్రమే కాదు... మీ మానసిక ఆరోగ్యమూ పదిలంగా ఉంటుంది అంటూ 'ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్' పాత్రిక ఓ విశ్లేషణాత్మక వ్యాసాన్ని ప్రచురించింది. సిడ్నీ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియాలోని ఇతర సంస్థలు, యూకే, స్పెయిన్, నార్వేకు చెందిన పరిశోధకుల బృందం ఈ వ్యాసాన్ని ప్రచురించింది. కేవలం గుండె సంబంధిత సమస్యలపై మాత్రమే కాకుండా మానవ ఆరోగ్య అంశాలన్నింటిపైనా దృష్టి పెడుతూ 1.6 లక్షల మందిపై పరిశోధనలు చేసి 2014-25 మధ్య కాలంలో ప్రచురించిన 88 పరిశోధనా పత్రాలను ఈ బృందం విశ్లేషించింది. నిత్య జీవితంలో అంత చురుకుగా లేని వయోజనులు ఆరోగ్యం కోసం



రోజుకు 10 వేల అడుగులు వేయాలని ఒక అనధికారిక సమాచారం ప్రచారంలో ఉంది. కనీసం రెండు వేల అడుగులు వేయాలని గతంలో కొన్ని పరిశోధనలు చెప్పాయి. రోజుకు 7 వేల అడుగులు అన్నది మరింత ఆచరణాత్మకం, ఆరోగ్యకరం అని తాజా వ్యాసం పేర్కొంది. మరణ కారక అనారోగ్యాన్ని 47% తగ్గిస్తుందని, గుండె జబ్బు వచ్చే అవకాశాలను 25 శాతం, గుండె జబ్బుతో మరణించే అవకాశాలను 47% తగ్గిస్తుందని వ్యాసం పేర్కొంది. క్యాన్సర్ కారక మరణ ప్రమాదాన్ని 34 శాతం, టైప్ 2 మధుమేహం వ్యాధి వచ్చే అవకాశాన్ని 14% తగ్గిస్తుందని వివరించింది. నిత్యం వేసే ఏడు వేల అడుగులు... చిత్తవైకల్యం(డిమెన్షియా) కలిగే అవకాశాన్ని 38 శాతం, మానసిక కుంగుబాటుకు లోనయ్యే అవకాశాలను 22 శాతం తగ్గిస్తుందని పరిశోధకుల బృందం వివరించింది.

లోకం తీరు

నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?: ఈసీ



థాయ్‌లాండ్, కాంబోడియా ఢీ

శివాలయాలున్న 'టా మ్యుయెన్' ప్రాంతంపై ముదిరిన వివాదం

బ్యాంకాక్, జూలై 24: ఆగ్నేయాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. పురాతన హిందూ ఆలయాలున్న ప్రాంతం కోసం థాయ్‌లాండ్, కాంబోడియా యుద్ధానికి దిగాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం, కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య ఉప్పూనిప్పుగా ఉన్న పరిస్థితిలో.. కాంబోడియాకు చెందిన డ్రోన్లు వివాదాస్పద ప్రాంతం మీద సంచరించడంతో అగ్గి రాజుకుంది. ఇరు దేశాల సైన్యాలు సరిహద్దుల వెంట పరస్పరం కాల్పులకు దిగాయి. తప్పు మీదంటే మీదంటూ ఇరు దేశాల నేతల ఆరోపణల పర్వం, రాయబారులు, దౌత్యాధికారుల బహిష్కరణ వంటి పరిణామాలు వేగంగా చోటుచేసుకున్నాయి. కొన్ని గంటల్లోనే పరస్పరం దాడులకు దిగాయి. గురువారం థాయ్‌లాండ్‌పై బీఎం-21 రాకెట్లు, శతఘ్నులతో కాంబోడియా దాడులు చేసింది. థాయ్‌లాండ్ కూడా యుద్ధ విమానాలతో విరుచుకుపడింది. ఆరు ఎఫ్-16 యుద్ధ విమానాలతో కాంబోడియాలోని రెండు మిలటరీ స్థావరాలపై దాడి చేసినట్టు థాయ్ రక్షణ శాఖ ప్రతినిధి సురసంత్ కాంగ్‌సిరి ప్రకటించారు. ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో ఆరు చోట్ల కాల్పులు కొనసాగుతున్నట్టు చెప్పారు. కాంబోడియా ప్రయోగించిన శతఘ్ని గుళ్లతో సరిహద్దులో పౌర ఆవాసాలు ధ్వంసం అయ్యాయని, ఒక సైనికుడితోపాటు 11 మంది పౌరులు మరణించారని థాయ్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. మరో ఏడుగురు సైనికులు, 24 మంది పౌరులు గాయపడ్డారని తెలిపింది. ఇక పురాతన ప్రీహ్ విహీర్ ఆలయం సమీపంలో రహదారిపై థాయ్‌లాండ్ యుద్ధ విమానాలు బాంబులు వేశాయని కాంబోడియా రక్షణ శాఖ ప్రకటించింది. "ఓడ్డార్ మీన్‌చే రాష్ట్రంలోని టా మ్యుయెన్ థోమ్, టా క్రాబే ఆలయాల ప్రాంతంలో ఉన్న కాంబోడియా ఆర్మీ స్థావరాలపై థాయ్‌లాండ్ దాడులు చేసింది. తర్వాత ప్రీహ్ విహీర్ ప్రాంతంలోనూ దాడులకు పాల్పడింది. మేం ఎల్లప్పుడూ శాంతియుత పరిష్కారాలనే కోరుకుంటాం. కానీ ఇప్పుడు థాయ్‌లాండ్‌కు దీటుగా జవాబు ఇవ్వడం తప్ప మాకు మరో మార్గం కనిపించడం లేదు" అని కాంబోడియా ప్రధాన మంత్రి హున్ మనెట్ పేర్కొన్నారు. అయితే కాంబోడియాలో మరణాల సంఖ్యపై ఎలాంటి ప్రకటన చేయలేదు.

దశాబ్దాలుగా సరిహద్దు వివాదం..

థాయ్‌లాండ్, కాంబోడియా దేశాలు అప్పట్లో ఫ్రెంచ్ వలస పాలనలో ఉండేవి. వాటికి స్వాతంత్ర్యం ఇచ్చిన సమయంలో ఇరు దేశాల మధ్య సరిహద్దులను నిర్ధారించారు. అందులో 'టా మ్యుయెన్' ఆలయాల సమూహం, ప్రీహ్ విహీర్ ఆలయం ఉన్న కొంత ప్రాంతం విషయంలో మాత్రం ఇరుదేశాల మధ్య వివాదం నెలకొంది. ఖ్మేర్ సామ్రాజ్య సరిహద్దుల ప్రకారం ఈ ఆలయాల ప్రాంతం తమదేనని కాంబోడియా వాదిస్తుంటే.. కాదు తమ భూభాగమేనని థాయ్‌లాండ్ చెబుతోంది. ప్రస్తుతానికి 'టా మ్యుయెన్' ఆలయాలు థాయ్‌లాండ్ పరిధిలో ఉన్నా.. ప్రీహ్ విహీర్ ఆలయానికి సంబంధించి పలుమార్లు ఉద్రిక్తతలు తలెత్తాయి. 1962లో ప్రీహ్ విహీర్ ఆలయ ప్రాంతం కాంబోడియాదేనంటూ అంతర్జాతీయ కోర్టు (ఐసీజే) తీర్పు ఇచ్చింది. కానీ ఆ ప్రాంతం తమదేనని థాయ్‌లాండ్ పట్టుబట్టింది. ఈ ప్రాంతం కోసం 2008లో ఇరు దేశాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. కాంబోడియా ప్రతిపాదన మేరకు ప్రీహ్ విహీర్ ప్రాంతాన్ని 'ప్రపంచ వారసత్వ సంపద'గా యునెస్కో గుర్తించడంతో వివాదం మరింత ముదిరింది. 2011 ఫిబ్రవరి-ఏప్రిల్ మధ్య చిన్నపాటి యుద్ధం జరిగింది. ఐక్యరాజ్యసమితి జోక్యంతో సద్దుమణిగింది. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య పరిస్థితి ఉప్పూనిప్పుగానే ఉంది. ఇది ఎంతగా అంటే.. కాంబోడియా మాజీ ప్రధానితో అంకుల్ అంటూ మాట్లాడినందుకు థాయ్ ప్రధాని షినవత్రా ఇటీవల పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చింది. ఈ ఏడాది మే నెలలోనూ ఇరు దేశాల సైన్యాలు పరస్పరం కాల్పులకు పాల్పడ్డాయి. కాంబోడియాకు చెందిన ఒక సైనికుడు మృతిచెందారు. తాజాగా బుధవారం సరిహద్దుల్లో మందుపాతర పేలి ఐదుగురు థాయ్‌లాండ్ సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి కొన్ని రోజుల ముందు కూడా మరోచోట మందుపాతర పేలి ముగ్గురు థాయ్ సైనికులు గాయపడ్డారు. ఈ క్రమంలో కాంబోడియా తమ భూభాగంలోకి చొచ్చుకువచ్చి మరీ మందుపాతరలు పెడుతోందని థాయ్‌లాండ్ ఆరోపిస్తోంది. గురువారం ఉదయం నుంచి పరిస్థితి మరింత ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. 'టా మ్యుయెన్ థోమ్' ఆలయ ప్రాంతంలో కాంబోడియా డ్రోన్ ఒకదాన్ని గుర్తించామని, ఆ తర్వాత ఆరుగురు కాంబోడియా సైనికులు తమ స్థావరం వైపు రావడం చూశామని థాయ్ ఆర్మీ తెలిపింది. థాయ్ సైనికులు గట్టిగా అరుస్తూ హెచ్చరిస్తుండగానే.. కాంబోడియా సైనికులు కాల్పులు జరపడం మొదలుపెట్టారని పేర్కొంది.



ప్రీహ్ విహీర్: 9వ శతాబ్దం నుంచి 12వ శతాబ్దం మధ్య ఒకటో యశోవర్మన్, ఒకటో సూర్యవర్మన్, రెండో సూర్యవర్మన్ రాజులు నిర్మించిన శివాలయం ఇది. డాంగ్రెక్ పర్వత శిఖరంపైన ఉన్న ఈ ఆలయంలో శివుడిని శిఖరేశ్వరుడిగా పిలుస్తారు. సంస్కృత, ఖ్మేర్ లిపిలో ఎన్నో శాసనాలు కూడా ఉన్నాయి.



ప్రసాత్ టా మ్యుయెన్ టోట్: ఇది కూడా శివాలయమే. టా మ్యుయెన్ థోమ్‌కు ఈశాన్య దిశలో 2.5 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రస్తుతం ఈ ఆలయంలో శివలింగం లేదు. తర్వాతికాలంలో వైష్ణవాలయంగా, బౌద్ధ ఆరామంగా మార్చారు. ఏడో జయవర్మన్ కాలంలో ఆస్పత్రిగా, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు వేదికగా వినియోగించినట్టు ఆధారాలు ఉన్నాయి.

ఖ్మేర్ సామ్రాజ్యం నాటి శివాలయాలు

11వ శతాబ్దంలో ఆగ్నేయాసియాను పాలించిన ఖ్మేర్ హిందూ సామ్రాజ్య ఘనకీర్తిని చాటేలా ఇప్పటికీ నిలిచి ఉన్న ఆలయాలు ఎన్నో. ప్రస్తుతమున్న కాంబోడియా, థాయిలాండ్, లావోస్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా ఖ్మేర్ సామ్రాజ్యంలో భాగంగా ఉండేవి. ఈ మూడు దేశాల మధ్య ఉన్న దట్టమైన అడవులు, డాంగ్రెక్ పర్వత ప్రాంతాన్ని 'ఎమరాల్డ్ ట్రయాంగిల్'గా పిలుస్తారు. అక్కడ 'టా మ్యుయెన్ టెంపుల్ కాంప్లెక్స్'గా పిలిచే మూడు హిందూ ఆలయాల సమూహం ఉంది. 11వ, 12వ శతాబ్దాల్లో నాటి ఖ్మేర్ రాజులువీటిని నిర్మించారు. ప్రస్తుత కాంబోడియాలోని ప్రఖ్యాత అంగ్‌కోర్‌వాట్ ఆలయం నుంచి థాయ్‌లాండ్‌లోని ఫిమై మధ్య ఖ్మేర్ సామ్రాజ్యం నాటి ప్రధాన రహదారిపై ఈ ఆలయాల సమూహం ఉంది. ఈ ఆలయాలపై సంస్కృతం, ఖ్మేర్ లిపిలో నాటి సంగతులెన్నో చెక్కి ఉన్నాయి. వాటిని ఇంకా పూర్తిగా గుర్తించలేదు.



» **'ప్రసాత్ టా మ్యుయెన్ థోమ్':** 11వ శతాబ్దంలో రెండో ఉదయాదిత్యవర్మన్ నిర్మించిన శివాలయం. ప్రస్తుతం థాయ్, కాంబోడియా సరిహద్దుల్లో డాంగ్రెక్ పర్వతంపై ఉంటుంది. చతురస్రాకారపు పీఠంపై శివలింగం ఉంటుంది. పెద్ద గోపురంతో దక్షిణాభిముఖంగా ఆలయం నిర్మించారు.

» ప్రసాత్ టా క్రాబే (క్రాబీ): టా మ్యుయెన్ థోమ్‌కు ఆగ్నేయ దిశలో 12 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవిలో ఉంది. ఈ ఆలయంలో ఉన్న స్వయంభూ శివలింగమని చెబుతారు. ఆలయం, పరిసరాల్లో ఇతర దేవతామూర్తులు కూడా ఉన్నాయి. ఖ్మేర్ సామ్రాజ్యంలో ఇక్కడ ప్రత్యేక, తాంత్రిక పూజలు చేసేవారనే ఆధారాలు ఉన్నాయి.

మోహన్ భాగవత్‌తో ముస్లిం ప్రముఖుల భేటీ

» రెండు మతాల మధ్య చర్చలు జరగాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 24: వివిధ సమస్యల పరిష్కారానికి హిందూ, ముస్లిం మతాల మధ్య చర్చలు జరగాల్సిన అవసరం ఉందని ఇరు మతాల ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ గురువారం ఇక్కడి హరియాణా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో దీనిపై అంగీకారం కుదిరింది. ఈ సమావేశానికి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ హాజరయ్యారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కృష్ణ గోపాల్, ఇంద్రేష్ కుమార్‌లు ఉన్నారు. ముస్లిం పక్షాన 60 ప్రముఖ ఇమామ్‌లు, ముఫ్తీలు, మదర్సాల మొహత్‌మిమ్‌లు పాల్గొన్నారు. మూడున్నర గంటల పాటు చర్చలు కొనసాగాయి. జాతీయ అంశాలపై చర్చలు జరిగాయని ఇమామ్‌ల ఆర్గనైజేషన్ చీఫ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసీ చెప్పారు. మందిరాలు-మసీదులు, పూజారులు-ఇమామ్‌లు, గురుకులాలు-మదర్సాల మధ్య తరచూ సంభాషణలు జరుగుతుండాలని నిర్ణయించినట్టు తెలిపారు. దీనిని ఇమామ్ ఆర్గనైజేషన్-ఆరెస్సెస్‌లు ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు.

బాంబు పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే

» విడుదలైన ఖైదీలు మళ్లీ జైలుకు వెళ్లాల్సిన పనిలేదు

» ధర్మాసనం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 24: బాంబు పేలుళ్ల కేసులోని 12 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఇప్పటికే జైలు నుంచి విడుదలైన నిందితులపై ఈ తీర్పు ప్రభావం చూపబోదని తెలిపింది. 2006లో ముంబైలోని లోకల్ రైళ్లలో జరిగిన ఏడు పేలుళ్ల సంఘటనల్లో 180 మందికిపైగా మరణించిన కేసుల్లో కింది కోర్టు వారికి శిక్షలు విధించింది. హైకోర్టు మాత్రం.. తగిన ఆధారాలు చూపడంలో ప్రాసిక్యూషన్ దారుణంగా విఫలమయినందున నిందితులు నేరం చేశారని నమ్మడం చాలా కష్టమని పేర్కొంటూ ఈ నెల 11న తీర్పు చెప్పింది. దీన్ని సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం మరుసటి రోజునే సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం ఆ తీర్పుపై స్టే ఇచ్చింది. అయితే విడుదలైన ఖైదీలు మళ్లీ జైలుకు వెళ్లాల్సిన పనిలేదని స్పష్టం చేసింది. ఈ తీర్పును ఇతర కేసుల్లో వాదనలకు ఒక ఉదాహరణగా చూపించకూడదని పేర్కొంది. ఈ తీర్పు పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పడంతో వాదనల్లో దీనిని ఉదాహరణగా ప్రస్తావించకూడదని ధర్మాసనం తెలిపింది. అందువల్ల ఆ అంశం వరకు మాత్రమే స్టే ఇస్తున్నట్టు పేర్కొంది.

జన్మతః పౌరసత్వం రద్దు ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమే..

» అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు

వాషింగ్టన్, జూలై 24: జన్మతః వచ్చే పౌరసత్వ హక్కును రద్దు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వు.. రాజ్యాంగ విరుద్ధమని ఫెడరల్ అప్పీల్స్ కోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా దాని అమలును నిలిపేస్తూ గతంలో దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఈ మేరకు శాన్‌ఫ్రాన్సిస్కోకు చెందిన యూఎస్ సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు త్రిసభ్య ప్యానెల్ బుధవారం తీర్పు వెలువరించింది. 'అమెరికాలో పుట్టిన చాలా మంది పిల్లలకు పౌరసత్వాన్ని నిరాకరిస్తూ తెచ్చిన కార్యనిర్వాహక ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని జిల్లా కోర్టు సరిగ్గానే నిర్ధారించింది. మేం కూడా పూర్తిగా అంగీకరిస్తున్నాం' అని పేర్కొంది. అంతకుముందు న్యూహ్యాంప్‌షైర్ ఫెడరల్ కోర్టు ఇదే రకమైన తీర్పునివ్వగా.. దేశాన్ని ప్రభావితం చేసే ఉత్తర్వులను దిగువ కోర్టులు ఇవ్వలేవంటూ సుప్రీంకోర్టు నిషేధాజ్ఞలు విధించింది. అయితే ఈ కేసు సుప్రీంకోర్టు పేర్కొన్న మినహాయింపుల్లో ఒకదానికిందకు వస్తుందంటూ తేల్చిన యూఎస్ సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు తాజా తీర్పునిచ్చింది. ఈ నిర్ణయంపై ట్రంప్ పరిపాలన విభాగం సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశముంది.

భారతీయుల్ని నియమించుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి జపిస్తున్న 'అమెరికా ఫస్ట్' నినాదాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ.. టెక్ కంపెనీల గ్లోబలిస్ట్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. "ఇప్పుడు విదేశీయులను నియమించుకోవడాన్ని ఆపేయాలి. అమెరికన్లకు ఉద్యోగాలివ్వాలి. అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదనే భావనలో ఉన్నారు. దేశంలో లభించే స్వేచ్ఛను వాడుకుంటున్న చాలా టెక్ కంపెనీలు.. ఇతర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయి. నా పాలనలో ఈ సంస్కృతికి ముగింపునిస్తాను" అని వ్యాఖ్యానించారు. అమెరికాకు చెందిన బడా టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలను స్థాపిస్తూ.. భారతీయులను ఉద్యోగాల్లో నియమించుకుంటున్నాయని, ఐర్లాండ్‌ను అడ్డుపెట్టుకుని తక్కువ లాభాలు చూపుతూ స్వేచ్ఛను అనుభవిస్తున్నాయని విమర్శించారు. "ఈ విషయం మీకు(టెక్ కంపెనీల యాజమాన్యాలు) తెలుసు. ఇక్కడి(అమెరికా) ప్రజల అవకాశాలను పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యం చేస్తున్నారు. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే.. సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరం. ఇక్కడి టెక్ కంపెనీలు దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. మీరూ అదే చేయాలి" అని పిలుపునిచ్చారు. ఇదే సదస్సులో ఏఐకి సంబంధించి మూడు కీలక ఆదేశాలపై ట్రంప్ సంతకాలు చేశారు. అవి.. ఏఐకు ఉన్న ఆటంకాలను తొలగించడం.. అభివృద్ధిని వేగవంతం చేయడం.. ప్రభుత్వ నిధులు పొందుతున్న సంస్థలు తయారుచేసే ఏఐ టూల్స్ రాజకీయంగా తటస్థ వైఖరితో ఉండేలా చూడడం. అంటే.. విన్నింగ్ రేస్ పేరుతో డాటా సెంటర్లను ఏర్పాటు చేసి, వేగంగా పెట్టుబడులను సాధించాలని.. ఫెడరల్ నిధులతో పనిచేసే ప్రాజెక్టులు(ఏఐ టూల్స్) రాజకీయాలకు అతీతంగా ఉండాలని ఈ సదస్సు స్పష్టంచేసింది.

రష్యాలో విమాన ప్రమాదం.. 49 మంది దుర్మరణం

(మొదటిపేజీ తరువాయి)

తెలుతుందన్నారు. గురువారం ఉదయం బ్లాగోవెష్చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయలుదేరిన అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్-24 విమానంతో తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదు. రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే క్రమంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) నుంచి సిగ్నళ్లు తెగిపోయాయి. దీంతో అధికారులు ఎమర్జెన్సీ సేవలకు సిద్ధమయ్యారు. ఆ తర్వాత ఆ విమానం తన గమ్యస్థానం టిండాకు 15 కిలోమిటర్ల దూరంలో కుప్పకూలినట్లు గుర్తించారు. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడ్డ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రమాదం ధాటికి విమానం పూర్తిగా కాలిపోయింది. రెస్క్యూ బృందాలు ఆ ప్రాంతానికి చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ల్యాండింగ్ సమయంలో ప్రతికూల వాతావరణం, పైలట్ తప్పిదం ఈ ప్రమాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే గత ఏడాది సెప్టెంబరులో ఓ హెలికాప్టర్ అదృశ్యమైన విషయం తెలిసిందే..!

బ్రిటన్‌లో సుంకాల్లేవ్

(మొదటిపేజీ తరువాయి)



ఓ కార్యక్రమంలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో ప్రధాని మోదీ

వేస్తున్నారు. 2030నాటికి ఇది రూ.9.75 లక్షల కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. 2020లో యూరోపియన్ యూనియన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత బ్రిటన్ చేసుకున్న భారీ వాణిజ్య ఒప్పందం ఇదేకావడం గమనార్హం. మూడేళ్ల చర్చలు జరిగిన తర్వాత ఇరుదేశాలు సీఈటీఏపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందంతో భారత్‌కు చెందిన అన్ని రకాల వస్తువులకు బ్రిటన్ మార్కెట్‌లో ప్రవేశం దక్కడమే గాక, సుంకాల భారం కూడా తప్పనుందని అధికారులు తెలిపారు. 99 శాతం భారతీయ ఉత్పత్తులకు యూకే మార్కెట్‌లో సుంకాలు ఉండవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంయుక్త విలేకరుల సమావేశంలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ.. "ఇరు దేశాలకు ఇదో చరిత్రాత్మక దినం. పరస్పర చిత్తశుద్ధికి నిదర్శనం.ఇలాంటి శుభసందర్భంలో మీకు స్వాగతం పలకడం నాకెంతో సంతోషంగా ఉంది" అని మోదీకి అభినందనలు తెలిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్‌లు సహజ భాగస్వాములని చెప్పారు. ఇరుదేశాలు చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించాయన్నారు. తాజా ఒప్పందంతో భారతీయ దుస్తులు, పాదరక్షలు, వజ్రాలు, ఆభరణాలు, సముద్ర ఆహారోత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులకు యూకే మార్కెట్‌లో మరింత చోటు లభించనుందని పేర్కొన్నారు. "ఈ ఒప్పందం ప్రత్యేకించి భారత యువత, రైతులు, మత్స్యకారులతోపాటు ఎంఎస్ఎంఈ రంగానికి లబ్ధి చేకూర్చుతుంది. అదే సమయంలో యూకేలో తయారయ్యే వైద్య పరికరాలు, ఏరోస్పేస్ విడిభాగాలువంటి ఉత్పత్తులు భారతీయులకు అందుబాటు ధరల్లో లభిస్తాయి" అని మోదీ చెప్పారు. "భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. ఆర్థిక, సాంకేతిక రంగాల్లోనూ కలిసి పనిచేయాలని నిర్ణయించాం" అని మోదీ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. బ్రిటిష్ గడ్డపై ఖలిస్థానీ అనుకూల శక్తులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని పరోక్షంగా వారికి చురకలంటించారు. ప్రపంచదేశాల మధ్య శాంతిని నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన బ్రిటన్ పౌరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. స్టార్మర్‌ను భారత పర్యటనకు రావాలని ఆహ్వానించారు.

ఇరుదేశాలకు భారీ ప్రయోజనం: స్టార్మర్

వాణిజ్య ఒప్పందంతో బ్రిటన్, భారత్‌కు భారీ ప్రయోజనాలు కలుగుతాయని స్టార్మర్ చెప్పారు. ఈ ఒప్పందం ఉద్యోగాలకు, వ్యాపారాలకు మంచిదని.. సుంకాలు తగ్గిపోతాయని, వాణిజ్యం చౌకగా, వేగంగా, సులభంగా మారుతుందని పేర్కొన్నారు. ఒప్పందం అమల్లోకివస్తే..యూకే ఉత్పత్తులపై భారత్ ప్రస్తుతం విధిస్తున్న సగటు సుంకం 15 నుంచి 3 శాతానికి తగ్గనుందని బ్రిటన్ అధికారులు తెలిపారు. సాఫ్ట్ డ్రింక్స్, చాక్లెట్లు, కాస్మెటిక్స్, కార్లు, వైద్య పరికరాలు వంటివి బ్రిటన్ నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. బ్రిటన్‌లోని విస్కీ తయారీదారులకు భారీగా లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం 150% ఉన్న సుంకం 75శాతానికి తగ్గనుంది. వచ్చే పదేళ్లలో ఇది 40శాతానికి తగ్గనుందని బ్రిటన్ అధికారులు తెలిపారు. ఈ ఒప్పందం వల్ల విస్కీ, కార్లు, ఇతర ఉత్పత్తులను భారత్‌కు ఎగుమతి చేసే బ్రిటన్ తయారీదారులకు ఎంతోమేలు చేకూరనుంది. భారత్, బ్రిటన్‌లు రక్షణ పారిశ్రామిక రోడ్‌మ్యాప్‌కు ఆమోదం తెలిపాయి.

ఒప్పందంలో కీలక అంశాలు..

భారత్‌కు చెందిన అనేక వ్యవసాయ ఉత్పత్తులకు యూకే మార్కెట్లో పన్నులు ఉండవు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పసుపు, మిరియాలు, యాలకులు, శుద్ధిచేసిన ఆహారం, మామిడి గుజ్జు, పచ్చళ్లు, పప్పులు వంటి వాటికి ఎలాంటి పన్నులూ వేయరు. మఖానా, షాహీ లిచి, అరకు కాఫీ, కశ్మీరీ కుంకుమపువ్వు వంటివి యూకే మార్కెట్‌లో మరింత ఎక్కువగా అమ్ముడుపోతాయని, తద్వారా సంబంధిత రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అధికారులు తెలిపారు. పన్నులు లేకపోవడంవల్ల వచ్చే మూడేళ్లలో బ్రిటన్‌కు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు 20శాతం పెరుగుతాయని అంచనా. డెయిరీ ఉత్పత్తులు, వంట నూనెలు, యాపిల్‌లను ఈ ఒప్పందం నుంచి మినహాయించారు. ఓట్స్‌కూ పన్ను రాయితీలు లేవు. ఫార్మా, రసాయనాలు, ప్లాస్టిక్స్, క్రీడా ఉత్పత్తులు, బొమ్మలు, వజ్రాలు, ఆభరణాలు, తోలు ఉత్పత్తులు వంటి వాటికీ భారీగా లబ్ధి చేకూరనుంది.

ధన్‌ఖడ్‌పై ఒక దశలో అభిశంసన యోచన

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బందులు ఉంటాయని గ్రహించిన మోదీ సర్కారు పార్లమెంటు సమావేశాలకు 4 రోజుల ముందు నుంచే ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నారు. పార్టీ అధ్యక్షుడు నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సీనియర్ నేత అర్జున్ రాం మేఘ్వాల్ రాజ్యసభ చైర్మన్‌గా ఉన్న ధన్‌ఖడ్‌ను కలిశారు. జస్టిస్ వర్మ తొలగింపునకు లోక్‌సభలో తాము పిటిషన్ పెడుతున్నామని, రాజ్యసభలో విపక్షాలుపెట్టే పిటిషన్లను ముందుకు తీసుకెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అయితే, సోమవారం కాంగ్రెస్ ఇచ్చిన అభిశంసన నోటీసు విషయంలో ధన్‌ఖడ్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. పైగా సభలో పహల్గామ్ దాడి గురించి విపక్ష నేత మల్లికార్జునఖర్గేకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. ప్రభుత్వం తరపున మాట్లాబోయిన నడ్డాను మాట్లాడనివ్వలేదు. దాంతో నడ్డా తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. జస్టిస్ వర్మపై కాంగ్రెస్ పెట్టిన తీర్మానాన్ని అనుమతిస్తానని ఉపరాష్ట్రపతి అధికారికంగా ప్రకటించడంతో అప్పటికప్పుడు ఆయనను అభిశంసించేందుకు కూడా ఎన్డీఏ పక్షం సన్నద్ధమైందని సమాచారం. ఆయనపై ఒత్తిడి తేవడమే అప్పటికి బీజేపీ లక్ష్యం. మొదట్లో కాంగ్రెస్‌తో ఉప్పునిప్పుగా ఉన్న ధన్‌ఖడ్ వైఖరి గత డిసెంబరు నుంచి మారిందని బీజేపీ భావిస్తోంది. డిసెంబరులో కాంగ్రెస్ ధన్‌ఖడ్ మీద అభిశంసనతీర్మానం పెట్టింది. అయితే, దానిపై చర్చ వరకు తీసుకెళ్లే ఉద్దేశం లేకనే లొసుగులతో తీర్మానాన్ని తయారు చేసింది. దాంతో రాజ్యసభ ఆ తీర్మానాన్ని తిరస్కరించింది. అప్పటి నుంచి ధన్‌ఖడ్ కాంగ్రెస్ పట్ల మెతగ్గా ఉన్నారని పేరొచ్చింది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ యాదవ్‌పై గతంలో కాంగ్రెస్ పెట్టిన అభిశంసన తీర్మానం వ్యవహారాన్ని రచ్చకాకుండా త్వరగా ముగించాలని కేంద్రం అడిగితే ధన్‌ఖడ్ నానుస్తూ వచ్చి సోమవారం నోటీసు చెల్లదని ప్రకటించారు. ఇదీ బీజేపీ ఆగ్రహానికి ఒక కారణం. ఇటీవల రైతుల సమస్యలపై ఒక వేదికపై వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను తప్పుబట్టారు. ఇదంతా ఒక ఎజెండా ప్రకారం జరుగుతోందని బీజేపీలో అనుమానాలున్నాయి. దీంతో ఆయనను బలవంతంగా తప్పించినట్లుగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఉపరాష్ట్రపతి హోదాలో గొంతెమ్మ కోర్కెలు కోరారని మీడియాల్లో కథనాలు వచ్చాయి. ఇటీవల అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భారత్‌కు వచ్చినపుడు ఉపాధ్యక్షుడి హోదాలో ఆయన్ను కలుస్తానని ధన్‌ఖడ్ పట్టుబట్టారట. మంత్రుల కార్యాలయాల్లో రాష్ట్రపతి, ప్రధాని ఫొటోలతోపాటు తన ఫొటో పెట్టాలని డిమాండ్ చేసేవారని, వాహనశ్రేణిలో మెర్సిడెజ్ బెంజ్‌కార్లు కావాలన్నారని కథనాలను ప్రచారం చేశారు. మరోవైపు ఎన్డీఏ కొత్త ఉపరాష్ట్రపతి రేసులో బిహార్ మహా నాయకుడు కర్పూరీ ఠాకూర్ తనయుడు, రాష్ట్ర వ్యవసాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ పేరు గట్టిగా వినవస్తోంది. ఆయన బీజేపీ అధ్యక్షుడు నడ్డాను కలవడం ఈ ఊహాగానాలకు తావిచ్చింది.



మహాసభలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

దశలవారీగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

- త్వరలోనే కొత్త అక్రిడిటేషన్ కార్డులిస్తాం
- ఇళ్ల స్థలాలు కూడా పంపిణీ చేస్తాం: పొంగులేటి, తుమ్మల

వైరా, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తామని సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో గురువారం జరిగిన ఐజేయూ అనుబంధ టీయూడబ్ల్యూజే నాలుగో జిల్లా మహాసభకు వారు హాజరయ్యారు. మంత్రి పొంగులేటి ప్రసంగిస్తూ జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన 3ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా కొద్దిరోజుల్లో పరిష్కరిస్తామన్నారు. వాటిలో ముఖ్యమైన అక్రిడిటేషన్ల సమస్యను మంగళవారం నాటికి ఓ కొలిక్కి తెస్తామన్నారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన వెంటనే హెల్త్‌కార్డులు కూడా అందిస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన అంశం సుప్రీంకోర్టులో ఉన్నందున న్యాయనిపుణులతో చర్చించి భవిష్యత్‌లో ఎవరికీ ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. సీఎం రేవంత్, మంత్రి పొంగులేటిలతో చర్చించి ఇళ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్‌కార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ !

- కార్యాలయంలోనే మద్యపానం, వాంతులు
- విషయం బయటికి రావడంతో అంతర్గత విచారణకు ఆదేశం

హైదరాబాద్ సిటీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనం నడపుతూ పట్టుబడిన వారిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెట్టి బుద్ధి చెప్పాల్సిన ఓ ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ చేస్తున్నారు. అర్థం కాలేదా..? విధి నిర్వహణలో ఉన్నప్పుడే మద్యం తాగేస్తున్నారు. అది కూడా తన అధికారిక కార్యాలయంలోనే పెగ్గు మీద పెగ్గు కొట్టేస్తున్నారు. ఇలా పూటుగా మద్యం తాగి తన కార్యాలయంలోనే వాంతులు చేసుకోవడంతో హైదరాబాద్‌లోని అతి పెద్ద కమిషనరేట్‌లో ఉన్నతాధికారిగా ఉన్న సదరు ట్రాఫిక్ డీసీపీ బాగోతం బయటకు పొక్కింది. ఈ విషయం బయటకు రావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డీసీపీ స్థాయి అధికారి ఇలా ప్రవర్తించడం ఏంటని ? పోలీసు వర్గాలే విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. సదరు డీసీపీ తీరుపై కొందరు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. మరోపక్క, విషయం సోషల్ మీడియాకు ఎక్కడంతో అప్రమత్తమైన అధికారులు సదరు ట్రాఫిక్ డీసీపీపై అంతర్గత విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. కాగా, సదరు డీసీపీ కార్యాలయంలోనే మద్యం సేవిస్తున్నాడని ఉన్నతాధికారులకు గతంలోని కొందరు మౌఖికంగా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.

ఛత్తీస్‌గఢ్‌లో 66 మంది మావోయిస్టుల లొంగుబాటు

చర్ల/చింతూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో గురువారం పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, దంతెవాడ జిల్లాల్లో కలిపి మొత్తం 66 మంది ఆయుధాలు వీడారు. బీజాపూర్ జిల్లా బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది మావోయిస్టులు లొంగిపోగా.. వారందరిపై రూ. కోటి 15 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన తెలిపారు. కాంకేర్‌లో 13మంది మావోయిస్టులు లొంగిపోగా.. వారిపై రూ. 62 లక్షల రివార్డు ఉంది. నారాయణ పూర్ ఎస్పీ ఎదుట లొంగిపోయిన ఎనిమిది మందిపై రూ.33 లక్షల రివార్డు, సుకుమాలో లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టులపై రూ. 6 లక్షల రివార్డు ఉంది. 'లోన్ వర్రాట్'(ఇంటికి రండి) అంటూ పోలీసులు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా.. వీరంతా లొంగిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ నెల 28 నుంచి అమరవీరుల సంస్మరణ వార్షికోత్సవాలను నిర్వహించాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు.

ఈ-పంచాయతీ.. జీతాల పంచాయితీ

వేతనాల కోసం ఈ-పంచాయతీ సిబ్బంది నిరీక్షణ.. 4 నెలలుగా రాకపోవడంతో తీవ్ర ఇక్కట్లు

- ఆర్థిక ఇబ్బందులతో భారమైన కుటుంబ పోషణ
- అసలే కాంట్రాక్టు కొలువు.. ఈఎస్ఐ, పీఎఫ్ నిల్



జగిత్యాలలో జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఈ-పంచాయతీ ఆపరేటర్లు(ఫైల్)

జగిత్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అసలే కాంట్రాక్టు కొలువు. దశాబ్ద కాలంగా పనిచేస్తున్నా అరకొర జీతం. అది కూడా నాలుగు నెలలుగా రావడం లేదు. దీంతో ఈ-పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ పోషణ భారమై, నిత్యావసరాలకు కూడా పైసలు లేక అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీల ఆధునీకరణ, వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-పంచాయతీ వ్యవస్థను తీసుకువచ్చింది. ఇందులో భాగంగా కంప్యూటర్లు ఉన్న గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో సేవలన్నీ ఆన్‌లోన్‌లోనే జరుగుతాయి. ఈ ప్రాజెక్టులో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులు, సిబ్బంది ఆయా కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి ప్రత్యక్షంగా సేవలందిస్తారు. జనన-మరణ ధ్రువీకరణ, ఇతర పత్రాలను అందించడం, పలు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా తదితర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను కంప్యూటరీకరించడం వంటి సేవలను ఈ-పంచాయతీ ఆపరేటర్లు అందిస్తున్నారు. అత్యవసర సమయాల్లో రాత్రి వరకు పని చేస్తున్నారు. ఇందులో జూనియర్లకు రూ.19,500, సీనియర్లకు రూ.22,750 వేతనం ఇస్తారు. కేంద్రం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీల ఖాతాల్లోనే జమకాగానే అందులో నుంచే ఆపరేటర్లకు వేతనాలు చెల్లించేవారు. కొన్నాళ్లుగా అవి నిలిచిపోవడంతో వేతనాలు అందించే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుతం ఈ-పంచాయతీ ఆపరేటర్లకు మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన వేతన బకాయిలున్నాయి.

దశాబ్దకాలంగా సేవలు..

ప్రభుత్వం 2014-15లో ఈ-పంచాయతీ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లను వివిధ దశల్లో నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,282 మంది ఆపరేటర్లు, ప్రాజెక్టు మేనేజర్లు పనిచేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 62 మంది సేవలందిస్తున్నారు. దశాబ్ద కాలంగా పనిచేస్తున్నా.. సర్కారు అరకొర జీతాలే ఇస్తోందని వీరంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ-పంచాయతీ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగుల్లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. హెచ్‌ఆర్ఏ, పీఎఫ్, ఈఎస్ఐ కూడా లేకపోవడంతో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని వాపోతున్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్నారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ఇటీవల జగిత్యాలలో జిల్లా పంచాయతీ అధికారి మదన్‌మోహన్‌కు ఈ-పంచాయతీ ఆపరేటర్లు వినతిపత్రం సమర్పించారు. కాగా, ఈ-పంచాయతీ ఆపరేటర్లకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని ఈ-పంచాయతీ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోశ్ డిమాండ్ చేశారు. ప్రతీ నెలా 5వ తేదీ లోపు జీతాలు చెల్లించి సహకరించాలని కోరారు.

అప్పులు తీర్చలేక ఇద్దరు రైతుల ఆత్మహత్య

- భువనగిరి, భూపాలపల్లి జిల్లాల్లో ఘటనలు



మీనయ్య, పోచం (ఫైల్)

వలిగొండ, కాటారం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఆశలతో అప్పులు తెచ్చి సాగు చేసిన పంటలు సరైన దిగుబడులు రాక నష్టపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కంచనపల్లికి చెందిన వడ్డెబోయిన మీనయ్య (60) తనకున్న రెండు ఎకరాలతో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాడు. సరైన దిగుబడి రాకపోవడం, అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో గురువారం పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే, భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందిన గోల్కొండ పోచం(64) తనకున్న రెండెకరాల భూమితో పాటు మూడెకరాలను కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి పంటలు సాగు చేస్తున్నాడు. గతేడాది సరైన దిగుబడులు రాకపోవడంతో అప్పు ఎలా తీర్చాలన్న బెంగతో బుధవారం సాయంత్రం పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడు.

కల్తీ కల్లు ఘటనలో మరొకరి మృతి

- 13కు పెరిగిన మృతుల సంఖ్య



విజయ్ (ఫైల్)

హైదరాబాద్ సిటీ, కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మరొకరు మరణించారు. ఆడెపు విజయ్(35) నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం.. జూలై 6న రాత్రి ఇందిరానగర్ కల్లు దుకాణంలో కల్లు సేవించిన ఆడెపు విజయ్.. వికారం, వాంతులతో బాధపడుతూ మరుసటి రోజు ప్రతిమ ఆస్పత్రిలో చేరాడు. విజయ్‌ను జూలై 8న గాంధీ ఆస్పత్రికి అక్కడి నుంచి తొమ్మిదో తేదీన నిమ్స్‌కు తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న విజయ్.. బుధవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయాడు. విజయ్ భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఆడెపు విజయ్ మరణంతో కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతుల సంఖ్య 13కు పెరిగింది. అయితే, ఇందులో 10 మంది మరణాలనే పోలీసులు ధ్రువీకరిస్తున్నారు. మిగిలిన మూడింటిపై తమకు ఫిర్యాదులు రాలేదని చెబుతున్నారు.

మురళీధర్‌రావు లాకర్ గోప్యం?

- వివరాలు వెల్లడించని ఏసీబీ అధికారులు
- నీటిపారుదల శాఖ విశ్రాంత ఇంజనీరు కేసు
- ఆదాయానికి మించి ఖర్చుల నిర్ధారణ
- స్థిరాస్తులు ఎలా కొన్నారు? ఏసీబీ ఆరా
- రిటైర్ అయినా.. ఐదు పోస్టుల్లో ఆయనే బాస్
- కుమారుడి కంపెనీ కాంట్రాక్ట్‌లపైనా నజర్

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ చీఫ్ మురళీధర్ రావు అక్రమాస్తుల కేసులో ఏసీబీ అధికారులు గురువారం బ్యాంకు లాకర్లను పరిశీలించారు. ఇప్పటికే ఆదాయానికి మించిన ఆస్తులను గుర్తించిన ఏసీబీ.. బ్యాంకు లాకర్లలో కనుగొన్న సొత్తు వివరాలను మాత్రం గోప్యంగా పెట్టింది. ఐదు రోజుల(ఆదివారం వరకు) ఏసీబీ కస్టడీలో భాగంగా మురళీధర్‌రావును విచారించే క్రమంలో అధికారులు లాకర్లను తనిఖీ చేశారు. మురళీధర్ రావు 1976లో సర్వీసులో చేరగా.. పదవీ విరమణ తర్వాత కూడా (2024వరకు) వివిధ పోస్టుల్లో బాస్‌గా పనిచేశారు. ఆయన సర్వీసులో వచ్చిన జీతభత్యాలను కలిపి రూ.6,50,00,000గా ఏసీబీ లెక్క తేల్చింది. ఈ వివరాలను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. అయితే.. ఖర్చులు ఆదాయం కంటే ఎక్కువగా.. రూ.6,96,52,778గా ఉన్నట్లు స్పష్టం చేసింది. అంటే.. ఆదాయానికి మించి ఆయన రూ.46,51,778 మేర అదనంగా ఖర్చుచేశారు. ఆయన ఆస్తుల డాక్యుమెంట్ల విలువ రూ.9,02,68,017 కాగా, అదనపు ఖర్చులతో కలిపి రూ.9,49,19,795గా ఏసీబీ లెక్క తేల్చినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొనగా.. డాక్యుమెంట్ విలువ కంటే.. మార్కెట్ రేటు వంద రెట్లు ఎక్కువగా ఉంటుందని ఏసీబీ అధికారులు అంతర్గత సంభాషణల్లో స్పష్టం చేస్తున్నారు. కాగా.. మురళీధర్ రావు పదవీ విరమణ తర్వాత కూడా కీలకమైన ఐదు పోస్టుల్లో పనిచేశారు. కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టు డైరక్టర్‌గా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్‌గా, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్‌గా, తెలంగాణ స్టేట్ వాటర్ రిసోర్స్ ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్‌గా, మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరక్టర్‌గా పని చేశారు. అన్నీ కీలక బాధ్యతలు నిర్వర్తించిన నేపథ్యంలో.. ఆయన స్థిరాస్తులను సొంతంగా కొన్నారా? లేక ఎవరి నుంచైనా నజరానాల రూపంలో రాబట్టారా? అనే కోణంపై ఏసీబీ దృష్టిసారించింది. అదే సమయంలో.. మురళీధర్‌రావు కుమారుడు అభిషేక్‌కు సంబంధించిన కంపెనీలు, ఆయనకు లభించిన కాంట్రాక్టులపైనా విచారణ కొనసాగుతుందని ఏసీబీ అధికారులు తెలిపారు.

సెప్టెంబరు 22 నుంచి టాస్ పరీక్షలు

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి, ఇంటర్ దూరవిద్య విధానంలో అందించే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. సెప్టెంబరు 22 నుంచి 29 వరకు పరీక్షలు నిర్వహించనున్నామని టాస్ సంచాలకుడు పీవీ శ్రీహరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కోసం విద్యార్థులు ఈ నెల 28 నుంచి ఆగస్టు 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఆలస్య రుసుముతో ఆగస్టు15లోపు, తత్కాల్‌లో ఆగస్టు 16 నుంచి 18 వరకు ఆన్‌లైన్లో, మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుమల
శ్రీ TT శాఖ, తిరుమల

Roc.No.TTD-14023(31)/17/2024-AEO (VQC)- TTD

పని పేరు: VQC-II, తిరుమల వద్ద పని చేయుటకు 24 నెలల (02 సంవత్సరాలు) కాలానికి కాలానుగుణంగా శాఖ ద్వారా కోట్ చేయబడిన విధంగా తిరుమల, VQC-II కంపార్ట్‌మెంట్ వద్ద Q-లైన్లు నిర్వహించు విధుల కొరకు VQC-II, TTD, తిరుమల వద్ద పనులు నిర్వర్తించుటకు 23 మంది నైపుణ్యం లేని పని సిబ్బంది సరఫరా. NIT డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 24.07.2025న సా.5.00 గం.లకు. NIT డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 05.08.2025న మ.1.00 గం.లకు. నియమనిబంధనలతో కలుపుకుని తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ http://www.tirumala.org మరియు http://tender.apeprocurement.gov.in కు లాగిన్ కాగలరు. విచారణ కొరకు ఫోన్ నం: 0877-22263758/ 2263592, 9849575952లను సంప్రదించగలరు.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.143), Dt: 24.07.2025 సం/- కార్యనిర్వహణాధికారి

తెలంగాణ ప్రభుత్వం
రీజినల్ ఆఫీసర్ కార్యాలయం, పంచాయతీరాజ్, మహబూబ్‌నగర్
టెండరు ప్రకటన

NIT No.TO/Tender/235 to 263/2025-26 తేది: 23.07.2025

మహబూబ్‌నగర్ మరియు నాగర్‌కర్నూలు జిల్లాలలో PMGSY, R&R, MRR, CRR, STSDF, TGSWREIS, XVth FC, SDF, DMFT and MUDA గ్రాంట్ల క్రింద (29) పనులు కోరబడుతున్నవి. **అంచనావ్యయం: రూ. 5587.24 లక్షలు.** టెండరు షెడ్యూళ్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ నుండి అప్‌లోడ్ తేదీ నుండి కనీసం (14) రోజులతో ఒక్కో టెండరు కొరకు 26.07.2025 నుండి 08.08.2025 వరకు పొందవచ్చును. ఇతర వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tenders.telangana.gov.in నుండి పొందవచ్చును. ఇమెయిల్ ఐడి: se_pr_mbnr@yahoo.co.in తదుపరి వివరాలు సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం/ప్రాంతీయ కార్యాలయం పిఆర్ సర్కిల్, మహబూబ్‌నగర్ నుండి పొందవచ్చును.

సం/- రీజినల్ ఆఫీసర్, పిఆర్, మహబూబ్‌నగర్.

DIPR RO No.5478-PP/CL/ADVT/1/2025-26, Dt.24.07.2025

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్
"టూరిజం హౌస్" 3-5-891, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నం.11/SE/TGTDC/2025-26 తేది: 19.07.2025

క్ర.సం.	పనిపేరు	అంచనా వ్యయం	బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది
1	స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (SASCI) పథకం క్రింద తెలంగాణ, నల్లమలలో "సోమశిల వెల్నెస్ & స్పిరిచువల్ రిట్రీట్" (అమరగిరి ఐలాండ్) అభివృద్ధి.	రూ.4744.78 లక్షలు	26.07.2025

అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ పై బిడ్లను కోరుచున్నారు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in పై చూడగలరు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, టీజీటీడీసీ లిమిటెడ్, హైదరాబాద్

DIPR RO NO: 5522-PP/CL/ADVT/1/2025-26, తేది: 24.07.2025

भारत सरकार टकसाल/INDIA GOVERNMENT MINT
(A UNIT OF SPMCIL)
WHOLLY OWNED BY GOVERNMENT OF INDIA
I.D.A. PHASE II, CHERLAPALLY, HYDERABAD - 500 051
ई-मेल / e-mail:- igm.hyderabad@spmcil.com; फ़ोन / PHONE 040-27268364

I-240A/Pers./AMA/2025-26/752 Dated.23.07.2025

WALKIN INTERVIEW FOR THE POST OF AUTHORISED MEDICAL ATTENDANT

Eligible and Qualified candidates are invited to appear for walk-in-interview for engagement as Authorised Medical Attendant(AMA) for a period of One year initially and likely to be extendable for another year as per the exigencies and performance of the individual

Place & Date of Interview – India Government Mint Hyderabad, IDA Phase II, Cherlapally, Medchal-Malkajgiri Dist, Hyderabad on **28.07.2025 from 10.00 am to 12 pm**

Note: For complete details such as Age, Qualification, experience, selection process, Compensation, general information & instructions and other details including application form, please visit our website https://igmhyderabad.spmcil.com.

Any change or Amendment to this vacancy notice will be posted on the IGMH website only.

Sd/- Addl. General Manager (HR)

TUNGABHADRA BOARD : TB DAM

e-Procurement Long Term Tender Notice IFB No : 31/2025-26 Dt:- 09.07.2025 (2nd Call)

Tender for the Work of "Empanelment of Quality Assurance and Management consultancy services for Inspection, Testing, Quality control and Monitoring of Dam spillway gate work, TB Dam for the works of Removing of stoplog elements, removing of 32 old spillway gates and providing 33 new spillway gates of TB Dam" in respect of HW & HLC Division, TB Dam under 'Works Category" is re-invited through 'e-Procurement'.

Bid Document downloading Start Date & Time	25.07.2025 at 11.00 AM.
Bid Document downloading End Date & Time	07.08.2025 at 3.00 PM
Bid submission End Date & Time	07.08.2025 at 5.30 PM
Date of opening of Commercial Stage	07.08.2025 at 06.00 PM

Further details can be seen @ https://tender.apeprocurement. gov.in

Ph : 08394 - 259114
Email: seibtbb@yahoo.com

Superintending Engineer
I.B,TB Board, TB Dam

वित्तीय सेवाएं विभाग
DEPARTMENT OF FINANCIAL SERVICES

3 నెలల ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ పరిపూర్ణ ప్రచారం
(జూలై 1, 2025 - సెప్టెంబర్ 30, 2025)

ప్రతి ఒక్క గ్రామ పంచాయితీలో కనీసం ఒక్క శిబిరం

దేశవ్యాప్తంగా మొత్తం 2.7 లక్షల శిబిరాలు

శిబిరాల్లో అందించే సౌకర్యాలు

- ఎటువంటి ఛార్జీలు లేకుండా జీరో బ్యాలెన్స్ పీఎంజేడీవై ఖాతాను తెరవడం మరియు 2 లక్షల ప్రమాద బీమాతో ఉచిత డెబిట్ కార్డు
- PM Jeevan Jyoti Bima Yojana: సంవత్సరానికి ₹ 436 ప్రీమియంతో ₹ 2 లక్షల జీవిత బీమా కవర్ కోసం పీఎం జీవన్ జ్యోతి బీమా యోజనలో నమోదు (అర్హత: 18-50 సంవత్సరాలు)
- PM Suraksha Bima Yojana: సంవత్సరానికి కేవలము ₹20 ప్రీమియంతో ₹ 2 లక్షల ప్రమాద బీమా కవర్ కోసం పీఎం సురక్ష బీమా యోజనలో నమోదు (అర్హత: 18-70 సంవత్సరాలు)
- Atal Pension Yojana: నెలకు ₹ 1000 నుండి ₹5000 వరకు హామీ ఇవ్వబడిన పెన్షన్ కోసం అటల్ పెన్షన్ యోజనకు సభ్యత్వం (అర్హత: 18-40 సంవత్సరాలు)
- 10 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల క్రితం తెరిచిన సేవింగ్స్ ఖాతాలు మరియు పీఎంజేడీవై ఖాతాలకు మరియు పనిచేయని ఖాతాలకు కూడా మీరు మరలా-కెవైసి పూర్తి చేసుకోండి.
- డిజిటల్ మోసాల నుండి మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలో మరియు క్లెయిమ్ చేయని డిపాజిట్ ఆర్‌బిఐకు బదిలీ చేయబడిన డబ్బును ఎలా క్లెయిమ్ చేయాలనే దానిపై సమాచారాన్ని పొందండి.

మరిన్ని వివరాల కోసం దయచేసి మీ సమీప బ్యాంక్ శాఖ / ఖాతాదారుల సేవా కేంద్రం ని సంప్రదించండి.

రండి చేయి కలపండి బీమా సౌకర్యం పొందండి
జనసురక్ష పథకాల నమోదు, ఖాతా తెరవడం, రీ-కెవైసి & మోసాల నివారణ కోసం ప్రతి పంచాయతీలోని శిబిరాన్ని సందర్శించండి.

మీ ఇంటి గుమ్మం వద్దే బ్యాంక్
ప్రయోజనాలను పొందండి

రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బిసి), తెలంగాణ
కన్వీనర్ : SBI

120 ఏళ్ల నమ్మకం
నమ్మకం, ఐక్యత, వికాసం
మా వారసత్వం

ఇకపై ఖాతాలో కనీస బ్యాలెన్స్ లేకపోయినా ఛార్జీలు లేవు

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ
A Government of India Undertaking
Together We Can

ప్రపంచవ్యాప్త వ్యాపారం ₹25,63,984 కోట్లు 10.98% వృద్ధి
స్థూల అడ్వాన్సులు ₹10,96,329 కోట్లు 12.42% వృద్ధి
గ్లోబల్ డిపాజిట్లు ₹14,67,655 కోట్లు 9.92% వృద్ధి
ఆర్ ఎ ఎం క్రెడిట్ ₹6,30,900 కోట్లు 14.90% వృద్ధి
రిటైల్ క్రెడిట్ ₹2,35,418 కోట్లు 33.92% వృద్ధి
నిర్వహణ లాభం ₹8,554 కోట్లు 12.32% వృద్ధి
నికర లాభం ₹4,752 కోట్లు 21.69% వృద్ధి
ఆస్తులపై రాబడి 1.14% 9 బిపియస్ పైకి
పిసిఆర్ 93.17% 395 బిపియస్ పైకి
సిఇటి-1 12.29% 24 బిపియస్ పైకి
స్థూల ఎన్ పిఎ 2.69% 145 బిపియస్ క్రిందకి
నికర ఎన్ పి ఎ 0.63% 61 బిపియస్ క్రిందకి
ఋణ మూల్యం 0.72% 16 బిపియస్ క్రిందకి
స్లిప్పేజ్ నిష్పత్తి 0.80% 52 బిపియస్ క్రిందకి
Y-o-Y

30 జూన్, 2025 నాడు ముగిసిన త్రైమాసికానికి (స్వతంత్ర / ఏకీకృత) ఆడిట్ చేయబడని (సమీక్షించబడిన) ఆర్థిక ఫలితాలు (₹ కోట్లలో)

క్ర. సం.	వివరాలు	స్వతంత్ర				ఏకీకృత			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		30.06.2025 (ఆడిట్ చేయబడని)	31.03.2025 (ఆడిట్ చేయబడిన)	30.06.2024 (ఆడిట్ చేయబడని)	31.03.2025 (ఆడిట్ చేయబడిన)	30.06.2025 (ఆడిట్ చేయబడని)	31.03.2025 (ఆడిట్ చేయబడిన)	30.06.2024 (ఆడిట్ చేయబడని)	31.03.2025 (ఆడిట్ చేయబడిన)
1	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికర)	38063.31	37352.80	34020.23	142207.87	41441.51	40256.19	36965.75	152657.89
2	నికర లాభం/(నష్టం) (పన్ను, అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల ముందు)	6202.03	6451.96	5333.8	22626.67	6500.12	6548.67	5512.32	23228.65
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	6202.03	6451.96	5333.8	22626.67	4667.09	6548.67	5512.32	23228.65
4	పన్నుకు తరువాత నికర లాభం / (నష్టం)-(అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	4752.03	5002.66	3905.28	17026.67	3194.95	5070.19	4067.51	17539.62
5	ఆ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)]	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి
6	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13
7	రిజర్వ్స్ (రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహా)				91636.14				97152.80
8	సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్	13919.01	13919.01	13919.01	13919.01	13983.85	13983.85	13983.85	13983.85
9	నికర విలువ	92822.53	88241.41	78266.24	88241.41	99627.50	93661.92	83535.13	93661.92
10	పెయిడ్-అప్ డెట్ క్యాపిటల్/అవుట్ స్టాండింగ్ డెట్	52989.10	52989.10	41639.10	52989.10				
11	మిగిలి ఉన్న రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	-	-	-	-				
12	డెట్ ఈక్విటీ రేషియో	0.60	0.59	0.49	0.59				
13	ఒక్కో షేర్‌కి సంపాదన (ఒక్కొక్కటి రూ.2/-) (కొనసాగించబడుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కోసం)								
	1. బేసిక్	5.24	5.52	4.31	18.77	3.52	5.59	4.48	19.34
	2. డైల్యూటెడ్	5.24	5.52	4.31	18.77	3.52	5.59	4.48	19.34
14	క్యాపిటల్ రెడెంప్షన్ రిజర్వ్	-	-	-	-	-	-	-	-
15	డిబెంచర్ రెడెంప్షన్ రిజర్వ్	-	-	-	-	-	-	-	-
16	డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు
17	ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు

గమనిక:
1. 2015, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు కావలసిన వాటిని తెలియజేయుట) నియమావళులలోని నియమావళి 33 మరియు నియమావళి 52 కింద స్టాక్ ఎక్స్ ఛేంజెస్ తో త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క సవివరమైన నమూనా నుంచి పై సమాచారం గ్రహించబడింది. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క సవివరమైన పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ ఛేంజెస్ యొక్క వెబ్ సైట్లలో (BSE: www.bseindia.com మరియు NSE: www.nseindia.com) మరియు బ్యాంక్ వెబ్‌సైట్ లో (www.canarabank.com) లభించును.
2. మొత్తం సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయానికి సంబంధించిన సమాచారం ఇండ్ ఏఎస్ (Ind AS) ఇంకనూ బ్యాంకుకు వర్తించనందున ఇవ్వబడలేదు.

స్థలం: బెంగళూరు
తేదీ : 24.07.2025

ఎస్ కె మజుందార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
భవేంద్ర కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
హర్దీప్ సింగ్ అహ్లువాలియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
కె. సత్యనారాయణ రాజు ఎమ్‌డి & సిఇఓ

వివరణాత్మక ఆర్థిక ఫలితాల కోసం స్కాన్ చేయండి

1 బ్యాంక్ నంబరు 1800 1030 | www.canarabank.com | నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్: https://cybercrime.gov.in | నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: 1930

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

బలపడుతున్న బంధం

మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రెండురోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఆ దేశంలో కాలూనుతున్నారు. మాల్దీవుల్లో మోదీ పర్యటన ఇది మూడవసారి కావచ్చునుగానీ, జూలై 26నాటి ఆరుపదుల స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు భారత ప్రధానిని ఆ దేశాధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఎంచుకోవడం విశేషమైన పరిణామం. రెండేళ్ళక్రితం ముయిజ్జు అధికారంలోకి రావడానికి ఎన్నికల ప్రచారంలో ఆయన ఎత్తుకున్న 'ఇండియా అవుట్' నినాదం ఉపకరించిన విషయం తెలిసిందే. గెలిచిన తరువాత కూడా ఆయన భారత్ విషయంలో దూకుడుగానే వ్యవహరించారు. మాటలతో, చేతలతో స్పష్టమైన భారతవ్యతిరేక వైఖరిని తీసుకున్న ముయిజ్జు, చైనాతో చేయీచేయీకలిపారు. ఇప్పుడు మోదీని ఆహ్వానించినంత మాత్రాన ముయిజ్జు మారిన మనిషని గట్టిగా చెప్పలేం కానీ, అవసరాల్లోనూ ఆదుకుంటున్న భారత్‌ను కాదనగలిగేస్థితిలో తాను లేనన్న వాస్తవం ఆయనకు తెలిసొస్తున్నట్టు ఉంది.

మాల్దీవుల స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా భారత జెండాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని సామాజిక మాధ్యమాల్లో అక్కడి మేధావులు కొందరు ఆక్షేపిస్తున్నారట. భారతప్రధాని మనసుదోచుకోవడానికి ముయిజ్జు ప్రభుత్వం కాస్త ఎక్కువగానే హడావుడి చేస్తున్నదని వారి అభిప్రాయం. భారత్‌ను పక్కనబెట్టి, చైనా, గల్ఫ్ దేశాలమీద ఆధారపడి రాజ్యపాలన చేసుకోగలనని ఆయన ఆదిలో గట్టిగా నమ్మాడు. కానీ, భౌగోళికంగా అత్యంత సన్నిహితంగా ఉన్న ఒక అతిపెద్ద దేశాన్ని, ఓ బలమైన వాణిజ్య అభివృద్ధి భాగస్వామిని కాదని, సంబంధాలు వదులుకొని తన దేశాన్ని నడపడం అసాధ్యమన్న విషయాన్ని ఆయన అనతికాలంలోనే గ్రహించాడు.

ముయిజ్జుతో మొదట్లో ఘర్షణాత్మక వైఖరి అవలంబించిన భారత్ కూడా, దానివల్ల ప్రజలను దూరం చేసుకోవడం వినా మరో ప్రయోజనం లేదని అర్థంచేసుకుంది. సహాయసహకారాలతో, సర్దుబాటుతో ముయిజ్జును దారికి తెచ్చుకుంది. భారత్–మాల్దీవుల మధ్య ఒప్పందాలూ అవగాహనలు చక్కగా సవ్యంగా ఉన్నాయని, వాటిమీద ఏ అభ్యంతరాలు, అనుమానాలూ అక్కరలేదని ఈ మధ్యనే ముయిజ్జు ఓ ప్రకటన చేస్తే, మాజీ మంత్రి ఒకరు గతాన్ని గుర్తుచేస్తూ ఘాటుగా విరుచుకుపడ్డారు. మాల్దీవుల మీద భారత్ పెత్తనం చేస్తున్నదనీ, దేశ సార్వభౌత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ఆ ఒప్పందాలు దెబ్బతీస్తున్నాయంటూ తాను అధికారంలోకి వస్తూనే భారతదేశం తన సైనికులను ఉపసంహరించుకోవాలంటూ ఒత్తిడి చేసిన విషయాన్ని ఈయన గుర్తుచేశారు. మాటమార్చిన ముయిజ్జు ఇరుదేశాల ప్రజలకూ క్షమాపణలు చెప్పాలన్న డిమాండ్ వెనుక రాజకీయం ఉండవచ్చును గానీ, ముయిజ్జు చేసిన కీడు చిన్నదేమీ కాదు. కొత్తగా ఎన్నికైన మాల్దీవుల అధ్యక్షుడు భారత్‌లో తొలిపర్యటన జరిపే సంప్రదాయాన్ని కాదని, టర్కీ, చైనాల్లో పర్యటించి, పెట్టుబడులను కోరడంతో పాటు, భారత వ్యతిరేక వ్యాఖ్యలు కూడా చేశారాయన. ఆయన అండచూసుకొనే మాల్దీవుల మంత్రులు కొందరు భారతప్రధాని లక్షద్వీప్ పర్యటన సందర్భంలో అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. లక్షద్వీప్‌ను అద్భుత పర్యాటక కేంద్రంగా ప్రశంసించి, దానిని ప్రోత్సహించమనే రీతిలో మోదీ పోస్టులు ఉండటంతో, దానిని కేంద్రమంత్రులూ బీజేపీ నాయకులూ అందిపుచ్చుకోవడంతో, మాల్దీవుల మంత్రులు కొందరు కుత్సిత వ్యాఖ్యలు చేశారు. ఇది చినికిచినికి గాలివానగా మారి, మనదేశంలోని ప్రముఖులు మాల్దీవులను బహిష్కరించమంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. పర్యాటకమే ప్రధానవనరుగా ఉన్న ఆ ద్వీపదేశానికి ఈ 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' ప్రచారం తీవ్ర నష్టం కలిగించింది. కష్టకాలంలో ఆదుకుంటాయనుకున్న చైనా, గల్ఫ్‌దేశాలు కూడా గాలికి వదిలేశాయి. ముయిజ్జుకు జ్ఞానోదయం కలిగి, మళ్ళీ భారతదేశంతో సయోధ్య యత్నాలు ఆరంభించడంతో, గత ఏడాది సెప్టెంబర్‌లో భారీ ఆర్థికసాయంతో మాల్దీవులను భారత్ ఆదుకుంది. మౌలికసదుపాయాల భారీ ప్రాజెక్టులతో, అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో మాల్దీవులను మళ్ళీ నిలబెట్టేందుకు ప్రయత్నాలు ఆరంభమైనాయి. ప్రేమలున్నా లేకున్నా ఇరుగూపొరుగూ అన్నాక సయోధ్యతో సాగాల్సిందే. భౌగోళిక, ప్రాంతీయ అవసరాల దృష్ట్యా రెండుదేశాలూ నడుచుకోవాల్సిందే. మోదీ తాజాపర్యటనతో ఇరుదేశాల దౌత్యసంబంధాలు పూర్వస్థితికి చేరుకుంటాయని ఆశించవచ్చు.

అరణ్యావాసంలోనే విప్లవప్రభాతం!

విప్లవం ఏమిటి? విప్లవ సాధనకు హింస తప్పని సరి అని విశ్వసిస్తారు. సాయుధ పోరాటంతో విప్లవాన్ని ముడిపెడతారు. విప్లవానికి తుపాకీ ప్రతీక కాదు. ఒక సమాజంలోని ప్రజలు తమ దుస్తర పరిస్థితులపై తిరుగుబాటు చేసి మౌలిక మార్పులు సాధించుకోవడమే విప్లవం. 1970ల్లో భారతీయ యువత తుపాకీని తిరుగులేని విప్లవ సాధనంగా ఆరాధించేది. కారణమేమిటి? భారతీయ ప్రజాస్వామ్యం ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని సాధించకపోవడమే. పైగా కమ్యూనిస్టులు తెలంగాణ విప్లవ మార్గాన్ని విడనాడి పార్లమెంటరీ ప్రజాస్వామ్య మార్గానికి మళ్లారు.

నా తరం విద్యార్థులు మార్క్సిజాన్ని, లెనిన్ విప్లవాత్మక కార్యాచరణను అభిమానించేవారు. ఈ ప్రభావాల కారణంగా ఆ నాటి విద్యార్థి లోకం దేశ రాజకీయాల పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుండేది. 1975 నాటికి మన దేశంలో విప్లవం విజయవంతమవుతుందని విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పదేపదే ఉద్ఘాటిస్తుండేవారు. అవును, వారి ప్రబోధాలు, ఉద్ఘోషలతో విప్లవం నిజంగానే తుపాకీ గొట్టం ద్వారా వస్తుందని పరిపూర్ణంగా నమ్మేవాళ్లం. మా స్వప్నాలను విప్లవ ఝంఝ ఊపివేస్తుండేది. ఖమ్మంలో విద్యార్థిగా ఉన్నప్పుడు నాకు ఒక తుపాకీని పంపారు. విప్లవోత్సాహంలో ఉన్న నా మిత్రులు కొంతమంది నడిగూడెంలోని ఒక బ్యాంకులో దోపిడీకి పాల్పడి అరెస్టయ్యారు వారి రాజకీయాలు అంతటితో ముగిశాయి. స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఒకరిని హతమార్చేందుకు నా విప్లవ మిత్రులు పథకం రచించారని తెలిసి నేను వారితో విభేదించాను. విప్లవ కార్యకలాపాలకు దూరంగా ఉన్నాను.

మార్క్స్ సిద్ధాంతాన్ని మరింతగా అధ్యయనం చేసేందుకు నేను జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చేరాను. నా సహచర విద్యార్థులలో అత్యధికులు ఉన్నత, విద్యాధిక వర్గాల వారి విద్యాసంస్థగా పేరుపొందిన (ఢిల్లీలోని) సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుంచి వచ్చినవారే. సుదీర్ఘ చర్చలతో భారత దేశ సమస్యలకు నక్సలైట్ ఉద్యమం పరిష్కారం కాదనే నిర్ణయానికి మేము వచ్చాము. వర్గ సంబంధాలు, వర్గ పోరాటాలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నాం.

సామాజిక ఆధిపత్యాలను, సామాన్యుల అస్తిత్వ పోరాటాల తీరుతెన్నులను మరింతగా అర్థం చేసుకునేందుకు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని అవగాహన చేసుకోవడంపై నా దృష్టిని కేంద్రీకరించాను. బెంగాల్‌లోని నక్సల్‌బరీ గ్రామంలో ప్రారంభమైన నక్సలైట్ ఉద్యమం వెనుకబడిన ప్రాంతాలు అయిన ఇల్లందు, శ్రీకాకుళం, కరీంనగర్‌లో కొనసాగింది. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో వలె భూములను పేదలకు పంపిణీ చేశారు. అయితే రైతులు పార్లమెంటరీ ప్రజాస్వామ్య రాజకీయాలలో భాగస్వాములయ్యారు.



నక్సలైట్ ఉద్యమం పరిపూర్ణ ప్రజా ఉద్యమంగా పరిణమించలేదు. పట్టణాలు, నగరాలలోని నక్సల్స్ మద్దతుదారులు మార్క్స్, లెనిన్ గురించి మాట్లాడటం మినహా ఎలాంటి విప్లవ సిద్ధాంతాన్ని అభివృద్ధిపరచలేదు. నక్సలైట్ ఉద్యమాలు ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేయలేకపోయాయి. ఇది ఘనీభవించిన యథార్థం. నక్సలైట్లు తమ ఆయుధాలతో రాజ్యానికి లొంగిపోయి పునరావాసం పొందడానికి ప్రయత్నించాలి.

నాటి ప్రధాని ఇందిర తన మితవాద ప్రత్యర్థులను చిత్తుచేసేందుకు భూ సంస్కరణలను ప్రవేశపెట్టారు. దళితుల సంక్షేమానికి అగ్రప్రాధాన్యమిచ్చారు. అదే సామ్యవాదమని ఉధృతంగా ప్రచారం జరిగింది.

గ్రామాలలో రైతులు వాణిజ్య పంటలు సాగుచేసి ధనవంతులయ్యారు. వారి జీవనశైలి మారింది. విద్యా సదుపాయాల అభివృద్ధితో గ్రామీణ భారతంలో పార్లమెంటరీ రాజకీయాలకు ఇతోధిక ఆదరణ లభించింది. పరిశ్రమల ప్రైవేటీకరణతో కార్మిక వర్గం సైతం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఆదరించింది. కొత్త సాంకేతికతలు, మేనేజ్‌మెంట్ పద్ధతులతో పట్టణీకరణ విస్తరించింది. మొత్తంమీద భారతీయ సమాజం పెట్టుబడిదారీ విధానాన్ని అంగీకరించింది. నగరాలు, పట్టణాలు, గ్రామాలలో ప్రజల ఆలోచనారీతులు మౌలికంగా మారిపోయాయి. ఆస్తుల ఆర్జనకు, బిడ్డల చదువులకు ప్రాధాన్యం పెరిగింది. మార్క్సిస్టులు బూర్జువా విప్లవంగా పేర్కొనే పెట్టుబడిదారీ అభివృద్ధి విధానం సువ్యవస్థితంగా సుస్థిరమయింది.

ఇదిలా వుంటే నక్సలైట్లు తమ పాత విప్లవ విధానాలనే కొనసాగించారు. ఫలితంగా రైతు కూలీల మద్దతును పొందడంలో విఫలమయ్యారు. ఈ కారణంగా వారికి అరణ్యవాసం అనివార్యమయింది. అడవి బిడ్డలు అయిన ఆదివాసీల మద్దతుతో విప్లవ సాధనకు నక్సల్స్ పూనుకున్నారు. ఆదివాసీల చైతన్య శీలత తమ భూములను ఆక్రమించుకున్న మైదాన ప్రాంతాల రైతులు, వడ్డీ వ్యాపారస్తులు, అటవీశాఖ అధికారులకు వ్యతిరేకంగా సంప్రదాయ పద్ధతులలో పోరాడేందుకు పరిమితమయింది. తుపాకులతో నక్సల్స్ చేసే పోరాటాలు గిరిజనుల మన్ననలు పొందలేకపోయాయి. మైదాన ప్రాంతాల నక్సలైట్ నాయకులే అడవులలోనూ ప్రధాన నాయకులుగా కొనసాగారు. అమాయకులు అయిన ఆదివాసీలు తమ ప్రాంతాలలో జరుగుతున్న వినూత్నరీతుల పోరాటాల గురించి తమలో తాము చర్చించుకున్నారు. పోలీసులు నక్సల్స్ ఉద్యమ వివరాలను గురించి ఆదివాసీల నుంచే తెలుసుకున్నారు. నక్సలైట్ ఉద్యమం తమకు అనుకూలమైనదనే వాస్తవం సైతం ఆ అమాయక ఆదివాసీలకు తెలియదు. కొంతమంది ఆదివాసీలను ఇన్ఫార్మర్లు అనే అభియోగంతో నక్సలైట్లు కాల్చివేయడం జరిగింది. అదే సమయంలో నక్సల్స్ సానుభూతిపరులు అనే మిషతో అమాయక అడవి బిడ్డలను పోలీసులు నానా విధాలుగా హింసించడం, వేధించడం జరిగింది.

నక్సలైట్ ఉద్యమం పరిపూర్ణ ప్రజా ఉద్యమంగా పరిణమించలేదు. తుపాకీ పట్టిన యువజనులు, రాజ్య వ్యవస్థ భద్రతా బలగాల మధ్య సాయుధ పోరాటంగా మారిపోయింది. నక్సలైట్ ఉద్యమాన్ని శాంతిభద్రతల సమస్యగా ప్రభుత్వం పరిగణించింది. పట్టణాలు, నగరాలలో నక్సల్ ఉద్యమానికి మద్దతు నిస్తున్నవారు విప్లవ భావనను ప్రచారం చేస్తూ యువజనులను ఆ ఉద్యమంలో చేరేందుకు ప్రోత్సహించారు. ఇటువంటి రాజకీయ వాతావరణం నుంచి ప్రభవించిందే పౌర హక్కుల ఉద్యమం. పలువురు బుద్ధిజీవులు నక్సలైట్ మేధావులుగా పేరు పొందారు. పట్టణాలు, నగరాలలోని నక్సల్స్ మద్దతుదారులు మార్క్స్, లెనిన్ గురించి మాట్లాడటం మినహా ఎలాంటి విప్లవ సిద్ధాంతాన్ని అభివృద్ధిపరచలేదు.

ప్రపంచ చరిత్రలోనే ఒక మహోన్నత స్ఫూర్తిదాయక జాతీయోద్యమం నుంచి స్వతంత్ర భారతదేశం ప్రభవించింది. సార్వత్రిక వయోజన ఓటుహక్కు పునాదిగా ప్రజాస్వామ్య వ్యవస్థను అభివృద్ధిపరచుకున్నది. రైతులు, రైతు కూలీలు, దళితులు, ఆదివాసులు, వెనుకబడిన కులాలవారు క్రమేణా ఈ ప్రజాస్వామ్య స్రవంతిలో సంలీనమయ్యారు. దళితులు, గిరిజనులు, బీసీలకు సామాజిక న్యాయాన్ని సమకూర్చేందుకు రాజ్యాంగబద్ధమైన భరోసాలు కల్పించారు. నక్సలైట్లు సాధన చేస్తున్న విప్లవం రాజ్య వ్యవస్థపై భారీ ఎత్తున ప్రజల తిరుగుబాటుగా రూపుదాల్చలేదు. నక్సలైట్ ఉద్యమాలు యాభై సంవత్సరాలుగా ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని గానీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థను గానీ ప్రభావితం చేయలేకపోయాయి. అయితే తమ సైద్ధాంతిక విశ్వాసాలకుగాను ఎంతో మంది నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలు సామ్యవాద సమాజాల నిర్మాణానికి ఆస్కారం కల్పిస్తాయా? సంశయాస్పదమే. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలు అన్నీ మితవాద విధానాల వైపు మొగ్గుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలను కార్పొరేటీకరణ చేస్తున్నాయి. ఇది ఘనీభవించిన యథార్థం. నక్సలైట్లు తమ ఆయుధాలతో రాజ్యానికి లొంగిపోయి పునరావాసం పొందడానికి ప్రయత్నించాలి. లొంగిపోయిన నక్సల్స్‌కు సౌకర్యవంతమైన పునరావాసం కల్పిస్తామనే హామీతో వారిని పార్లమెంటరీ ప్రజాస్వామిక మార్గం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.



■ ఇనుకొండ తిరుమలి
చరిత్రకారుడు

అధికారం మత్తు పోకనే సీఎంపై దుర్భాషలు!

సూదికి బెజ్జముందని జల్లెడ వెక్కిరించినట్లుంది మాజీ మంత్రి కేటీఆర్ తీరు! బూతులు, రోత మాటలతో ఆయన నోరు నానాటికీ మురుగు కాల్వను మించిపోతోంది. అదేమని ఎవరైనా ప్రశ్నిస్తే 'ముఖ్యమంత్రికి దీటుగా సమాధానం' అంటూ గప్పాలు కొడుతున్నాడు. తెలంగాణ ప్రాంతంలో బూతులకు, రోత మాటలకు ప్రాణం పోసిందే తన తండ్రి కేసీఆర్ అనే విషయం కేటీఆర్ గుర్తుంచుకోవాలి. పత్రికలు, ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రధానమంత్రినీ, కేంద్ర మంత్రులను సైతం నోటికొచ్చినట్లు మాట్లాడిన చరిత్ర కేసీఆర్‌ది.

నిత్యం బొంకులతో, ఊకదంపుడు ఉపన్యాసాలతో పదేళ్ల పాటు మభ్యపెట్టడం వల్లనే విసిగిన ప్రజలు కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను పక్కనపెట్టారు. ప్రతిపక్షంలో పెట్టినా తీరు మారక పోబట్టే లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి గుండు సున్నా ఇచ్చారు. ఇంత చేసినా కేటీఆర్ తీరు మారడం లేదు. పైగా రేవంత్‌రెడ్డి భాష బాగా లేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాడు. తండ్రి హయాంలో అంతులేని అధికారం చెలాయించిన కేటీఆర్‌కు ఇంకా ఆ మత్తు దిగడం లేదు. ఆయన బీఆర్ఎస్ అధ్యక్షుడు కాదు, ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకుడు కాదు. ఒక ఎమ్మెల్యే మాత్రమే. కానీ ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నిత్యం అడ్డగోలు విమర్శలు చేస్తున్నాడు.



కేవలం ఏడాదిన్నరలోనే తెలంగాణ పాలనారంగంపై చెరగని ముద్రవేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న మూడేళ్లలో ఇదే రీతిలో పాలన కొనసాగిస్తే, తమ పార్టీకి నామరూపాలు ఉండవన్న విషయం కేటీఆర్‌కు తెలుసు. అందుకే నీచమైన పదజాలంతో ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తున్నారు.

అధికారం పోవడమే కేటీఆర్‌కు పీడకల అయితే, ఇంటి పోరు ఆయనను మరింత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. తండ్రి తనను ముఖ్యమంత్రిని చేస్తాడని కేటీఆర్ ఆశించాడు. యువరాజు మహారాజుగా పట్టాభిషిక్తుడు అవుతాడంటూ కేటీఆర్ తొత్తులు కొందరు భజన ఆరంభించారు. కానీ కేటీఆర్ సమర్థతపై నమ్మకం లేని కేసీఆర్ ఆయనను దూరం పెట్టారు. పోనీ 2023 ఎన్నికల తర్వాతైనా తనకు పట్టం కడతారని భావిస్తే ప్రజా తీర్పు ఆయన ఆశలపై నీళ్లు చల్లింది. గొర్రెల కుంభకోణం, మద్యం కుంభకోణం, కాళేశ్వరం కమీషన్‌ల బాగోతం, ఫోన్ ట్యాపింగ్‌లతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి వాతలు పెట్టారు. ప్రతిపక్షంలోకి వెళ్లిన తర్వాత కూడా ప్రజలు తమను ఎందుకు తిరస్కరించారో కేటీఆర్‌కు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే కేటీఆర్ విషం కక్కడం ప్రారంభించాడు. 2009లో తనతో పాటు ఎమ్మెల్యే అయిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోయాడు. ఒక సామాన్యుడు, అదీ ఒక రైతుబిడ్డ, వెనుకబడిన పాలమూరు నుంచి వచ్చిన రేవంత్‌రెడ్డిని ప్రజలు తమ నాయకుడిగా ఎన్నుకోవడం కేటీఆర్ అహాన్ని దెబ్బతీసింది. నాటి నుంచే రేవంత్‌రెడ్డిపైన, ప్రజలపైన, వారి తీర్పుపైన నిప్పులు కక్కడం మొదలుపెట్టాడు. నానాటికీ దిగజారుడు విమర్శలతో మూసీని మించిన మురికి వ్యాఖ్యలు చేస్తున్నాడు. మూసీకి ఒకప్పుడు మంచి నీరు అందించిన చరిత్ర ఉంది. కానీ కేటీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏనాడూ మంచి మాటలు మాట్లాడిన గతం లేదు.

కేటీఆర్ విమర్శల్లో నిజాయితీ లేదు, వాటికి ఒక ప్రాతిపదిక లేదు. అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి పదవి దక్కకపోవడం, అధికారం పోయిన తర్వాత పార్టీ అధ్యక్ష బాధ్యతలు దక్కకపోవడం, చివరకు బీఆర్ఎస్ఎల్పీ నాయకత్వాన్ని సైతం కేసీఆర్ తన దగ్గరే ఉంచుకోవడం, ఓ వైపు చెల్లెలి తిరుగుబాటు... ఇవన్నీ కేటీఆర్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు బావ హరీశ్‌రావు పార్టీని హస్తగతం చేసుకుంటారేమోనన్న బెంగ ఆయనను వెంటాడుతోంది. ఈ ఒత్తిడినంతా ముఖ్యమంత్రిపై తిట్ల రూపంలో కేటీఆర్ వెళ్లగక్కుతున్నాడు. ఇంట గెలిచి, రచ్చ గెలవాలనేది సామెత. ముందు ఆయన తన ఇంట్లో సమస్యలు పరిష్కరించుకొని తర్వాత ముఖ్యమంత్రిపై విమర్శలు చేయాలి. పథకాల్లో లోపాలపైన సద్విమర్శలు చేస్తే దానికి విలువ, ప్రయోజనం ఉంటుంది. అలాగాక బూతులతోనే రెచ్చిపోతే రేపు జరగనున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకడం కూడా కష్టమవుతుంది.

ఎకరానికి రూ.12వేలు రైతు భరోసా, ప్రతి కుటుంబం తినేలా సన్న బియ్యం పంపిణీ, అన్నదాతలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ, సన్న వడ్లు క్వింటాకు రూ.500 బోనస్, 77 వేల ఉద్యోగ నియామకాలు, హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో తెలంగాణలో ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేస్తున్నారు. కేవలం ఏడాదిన్నరలోనే తెలంగాణ పాలనా రంగంపై చెరగని ముద్రవేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న మూడేళ్లలో ఇదే రీతిలో పాలన కొనసాగిస్తే తమ పార్టీకి నామరూపాలు ఉండవన్న విషయం కేటీఆర్‌కు తెలుసు. అందుకే పాలనాపరమైన విమర్శలు మాని నీచమైన పదజాలంతో ముఖ్యమంత్రిపై కేటీఆర్ విమర్శలు చేస్తున్నారు. అధికారం, అహంకారంతో పాటు కేటీఆర్ అన్నిరకాల మత్తులూ వదిలించుకొని, సంస్కారయుతమైన భాష మాట్లాడాలి. లేకపోతే ఇప్పటికే చిత్తయిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ గడ్డ మీదనే భూస్థాపితం కావడం ఖాయం.



○ చామల కిరణ్‌కుమార్ రెడ్డి
లోక్‌సభ సభ్యులు, భువనగిరి

'పీఎం కిసాన్' రైతులందరికీ ఇవ్వాలి

భారతదేశంలో వ్యవసాయ రంగం దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా సాయం అందిస్తున్నా, ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు పెట్టుబడి, సాగుకు అయ్యే ఖర్చు, శ్రమను తీసివేస్తే మిగిలేది చాలా తక్కువ. సకాలంలో వర్షాలు లేకపోవడం, ఉంటే అతివృష్టి లేకుంటే అనావృష్టి, నకిలీ విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర లేనప్పుడు చిన్న, సన్నకారు రైతులకు పంటను నిల్వ చేసుకునే వెసులుబాటు లేకపోవడం, దళారీ వ్యవస్థ... మొదలైన కారణాల వల్ల రైతులకు వ్యవసాయం లాభసాటిగా లేదు. వారు అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అంటూ సంక్షేమ పథకాలెన్ని తెచ్చినా క్షేత్ర స్థాయి అమలులో లోపాల వల్ల రైతులకు జరగాల్సిన న్యాయం జరగడం లేదు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2019 నుంచి దేశంలో ఉన్న రైతులందరికీ భూ కమతం, విస్తీర్ణంతో సంబంధం లేకుండా, వ్యవసాయ అవసరాల నిమిత్తం ఏడాదికి ఆరువేల రూపాయల్ని మూడు విడతల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ఇస్తోంది. అయితే 2019 జనవరి 31 వరకు పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులకు మాత్రమే ఈ సాయం అందుతోంది. ఆ తరువాత వ్యవసాయ భూమి అమ్మకాలు, కొనుగోళ్లు జరిగిన వారికి; వారసత్వంగా యాజమాన్య హక్కులు బదిలీ అయ్యి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన వారికీ ఈ సాయం అందట్లేదు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల్ని రైతులు సంప్రదిస్తే, పీఎం కిసాన్ సమ్మాన్ వెబ్‌సైట్‌లో కటాఫ్ తేదీ 2019 ఫిబ్రవరి వరకు మాత్రమే ఉందని చెబుతున్నారు. కటాఫ్ తేదీ తర్వాత భూమి యాజమాన్య హక్కులు బదిలీ అయిన వారికి ఎప్పుడు అవకాశం ఇస్తారో తెలియదు.

తెలంగాణలో దాదాపు పది ఎకరాల లోపు ఉన్న రైతులు దాదాపు 95 శాతమని ఏటా విడుదల చేసే తెలంగాణ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం ద్వారా తెలుస్తోంది. రాష్ట్ర సగటు భూ కమతం 0.89 హెక్టార్లు (దాదాపు రెండు ఎకరాలు). తెలంగాణలో 70 లక్షల మంది రైతులున్నారు, వీరిలో ఐదు ఎకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులు 63 లక్షల మంది. రాష్ట్రంలో పీఎం కిసాన్ సాయం అందే రైతుల సంఖ్య ఏటా తగ్గుతూ వస్తోంది. 2020లో దాదాపు 37 లక్షల మంది రైతులు ఈ పథకంలో లబ్ధిదారులుగా ఉంటే, 2024 నాటికి అది 31 లక్షలకు తగ్గింది. భూమి యాజమాన్య హక్కులు బదిలీ కావడం, కొత్తగా పాసు పుస్తకాలు రావడం ఈ తగ్గుదలకు కారణం. కటాఫ్ తేదీని పెంచుతారని పలుమార్లు వార్తలు వచ్చినా ఆరేళ్లుగా పెంచలేదు.

ఈ మధ్యే రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం పథకాల అమలులో సౌలభ్యం కోసం విశిష్ట గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దీని కోసం రైతులు తమ వివరాల్ని స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో నమోదు చేసుకోవాలి. తెలంగాణలో ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతైనా కటాఫ్ తేదీని పెంచి, కొత్త రైతులకు అవకాశం కల్పించాలి. ఈ ఏడాది జనవరిలో పీఎం కిసాన్ సాయం పెంచుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ బడ్జెట్‌లో దీని కోసం తగినన్ని నిధులు కేటాయించలేదు. ఏడాదికి ఆరువేల రూపాయలు, అదీ మూడు విడతల్లో అంటే రైతుల అవసరాలు ఎలా తీరుతాయి? ఈ సాయాన్ని ఏడాదికి రూ.12,000 వరకు పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలతో పోల్చితే రైతులకు చేసే సాయం చాలా స్వల్పం.

కరోనా మహమ్మారి విలయ తాండవం చేసినప్పుడు, 2020–21 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక, సేవా రంగాల్లో తక్కువ వృద్ధిరేటు నమోదైంది. అప్పుడు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచింది వ్యవసాయ రంగమే. ఇప్పటికీ దేశ జనాభాలో సగభాగం వ్యవసాయంలో ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. వీరి వల్లనే ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశానికి సరిపడా ఆహారధాన్యాలు అందుతున్నాయి. దీంతో పాటు బయటి దేశాలకు ఎగుమతి కూడా చేయగలుగుతున్నాం. అన్నం పెట్టే రైతులు చేసే వ్యవసాయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేస్తేనే దేశానికి శ్రేయోదాయకం.

– మంద అశోక్‌రెడ్డి, జనగామ

గ్రామీణ విద్యార్థుల ఆత్మబంధువు

ఆరు దశాబ్దాల పాటు అటు యూనివర్సిటీల్లోనూ, ఇటు ఇంట్లోనూ నిత్యం విద్యార్థులకు, ఉద్యమకారులకు పాఠాలు బోధించి, జ్ఞానాన్ని ఎరుక చేసి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సైద్ధాంతిక పునాదిని కల్పించిన ప్రజాపక్ష ఆచార్యులు కుంభం మధుసూదన్‌రెడ్డి. 90 ఏండ్ల వయసులో జూలై 22న కన్ను మూసిండు. అందరికీ సదా అందుబాటులో ఉండేవాడు కాబట్టి, ఆయన్ని 'కారిడార్ ప్రొఫెసర్'గా పిలిచేవారు. రాజనీతిశాస్త్ర ఆచార్యులుగా, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎంతోమంది శిష్యులను వైస్‌ఛాన్సలర్లుగా, ఉద్యమకారులుగా, రాజకీయ నాయకులుగా, సివిల్ సర్వెంట్లుగా, అడ్వకేట్లుగా తీర్చిదిద్దిన మేధోసంపన్నుడు.

గ్రామీణ ప్రాంతాల నుంచి ఆర్ట్స్ కళాశాలలో అడుగు పెట్టిన వారికి మొదటి ఆదరువు మధుసూదన్‌రెడ్డి. బలహీన వర్గాలపై ప్రత్యేక ప్రేమతో మెలిగేవాడు. 1990వ దశకంలో తెలంగాణలోని దాదాపు అన్ని ఎయిడెడ్ కళాశాలల్లో ఆయన శిష్యులు ఉద్యోగాలు సంపాదించుకున్నారు. గ్లోబలైజేషన్ ప్రారంభంతో ప్రయివేటు రంగంలో కళాశాలల ఏర్పాటుకు దారి ఏర్పడింది. ఈ దశలో తన శిష్యులను కళాశాలల స్థాపనకు ప్రోత్సహించి తనవంతు సహాయ సహకారాలు అందించాడు.

1988లో మధుసూదన్‌రెడ్డి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులైనప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతా విద్యార్థి రాజకీయాలతో అట్టుడుకుతూ ఉండేది. ఒక వైపు రాడికల్ స్టూడెంట్ యూనియన్ ఉద్యమాలు వైబ్రంట్‌గా ఉండేవి. మరోవైపు పీడీఎస్‌యూ, డీఎస్ఓ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ, క్రాంతి సంగ్రామ పరిషత్, తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ కార్యక్రమాలు విద్యార్థులను చైతన్యపరుస్తున్న కాలమది. ఒకరి మీద ఒకరు దాడులు కూడా చేసుకుంటున్న సందర్భమది. నిత్యం ఉద్రిక్తతల మధ్య క్లాసులు జరిగేవి. హాస్టల్ మెస్ మొదలు, పరీక్షలు, ఫీజులు ఇట్లా రోజూ ఆర్ట్స్ కాలేజి విద్యార్థుల ఉద్యమాలతో రణరంగంగా ఉండేది. అప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ అంటే ఆర్ట్స్ కాలేజి మాత్రమే అనే విధంగా ఉండేది. ఆయన కాలంలోనే కామర్స్, మేనేజ్‌మెంట్ శాఖకు కొత్త భవనాలు ఏర్పాటయ్యాయి.

విద్యార్థుల సమస్యలపై సత్వరమే స్పందించి తన శక్తిమేరకు మధుసూదన్‌రెడ్డి వాటిని పరిష్కరించేవాడు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కళాశాలల్లో ఎన్నికలు రద్దు చేసిండు. దీంతో విద్యార్థి ప్రతినిధులుగా ఎన్నికైన ఒక వర్గం అంటూ ఉండేది కాదు. ఎవరికి వారే నాయకులుగా నలుగురిని కూడగట్టుకొని ధర్నాలు చేసేవారు. పోస్టర్లు వేసేవారు. ఆర్ట్స్ కాలేజి లోపల ఒక బోర్డు మీద విద్యార్థులు ఈ పోస్టర్లను అతికించేవారు. ఇట్లా ఏ రోజు ఏ అతివాద, వామపక్ష వాళ్లు ఎలాంటి బెదిరింపు పోస్టర్లు వేస్తారో అనే భయం ఉండేది. ఈ దశలోనే ఎన్నికైన సంఘం లేకపోయినా ఆర్ట్స్ కాలేజి ఆవరణలో ఒక రూమ్‌ని ఏబీవీపీ ఆక్రమించుకొని రోజూ అక్కడ వారి సానుభూతిపరులు సమావేశమయ్యేవారు. మేము తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ తరఫున ప్రిన్సిపాల్‌ని కలిసి వారిని ఖాళీ చేయిస్తారా? మేము కూడా ఒక రూమ్‌ని ఆక్రమించుకోవాలా? అని హెచ్చరించాం. ఈ తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్‌లో రామానంద తీర్థ విశ్వవిద్యాలయం ప్రస్తుత చైర్మన్ కిశోర్‌రెడ్డి, రిటైర్డ్ రైల్వే పీఆర్వో బొజ్జ అనిల్‌కుమార్, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆచార్యులు వెంకటేశ్వర్లు, నేను, ఇంకొంత మంది చురుగ్గా ఉండేది. సార్ ఏబీవీపీ వారికి ఏమి నచ్చజెప్పిండో ఏమో గానీ తెల్లారే వరకు ఆ రూమ్‌ని ఏబీవీపీ ఖాళీ చేసింది. లైబ్రరీ సైన్స్ స్టాఫ్ రూమ్‌గా దాన్ని మార్చిండ్రు. ఉద్యోగాలు కల్పించే లైబ్రరీ సైన్స్, జర్నలిజం వంటి కోర్సులపై సారుకు ప్రత్యేక ప్రేమ ఉండేది. ఈ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఏమి కోరినా వాటిని వెంటనే సమకూర్చేందుకు చొరవ చూపేవారు.

1990వ దశకంలో ఆయన వద్ద శిష్యరికం చేయని విద్యార్థి నాయకులు లేరంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ అప్పుడు ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నాడు. అట్లాగే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మెదక్ జిల్లాకు చెందిన శశిధర్‌రెడ్డి, నిజామాబాద్‌కు చెందిన మాల్తూమ్ శ్రీనివాస్ అంతా ఎన్ఎస్‌యూఐ నాయకులుగా ఉండేవారు. వీళ్ల కాలం నుంచే యూనివర్సిటీలో ఈ విద్యార్థి సంఘం పాదులూనుకుంది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న దాసోజు శ్రవణ్ అప్పుడు ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా ఉండేవాడు.

మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఆరంభంలో ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యులు మధుసూదన్‌రెడ్డి. మేము స్థాపించిన తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ తరఫున ఆర్ట్స్ కాలేజీ మీద నవంబర్ ఒకటి, 1991 నాడు పెద్ద నల్లజెండాను ఎగరేసి నిరసన వ్యక్తం జేసినం. ఈ జెండాను జూసి పోలీసులు ఆర్ట్స్ కాలేజికి వస్తే మీకు ఇక్కడ అనుమతి లేదు, రావాల్సిన అవసరం లేదు అని మధుసూదన్‌రెడ్డి హెచ్చరించి వాళ్లను వెనక్కి పంపించాడు. మా ఉద్యమాలకు అండగా ఉండేవాడు. అట్లాగే తెలంగాణకు సంబంధించి భావజాల వ్యాప్తిలో భాగంగా 1990ల్లోనే 'తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్'ని స్థాపించిన వారిలో సారు ఒకరు. అంతే కాదు అమెరికా వెళ్లినా అక్కడ సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి చెప్పేవారు. ఉద్యమ సమయంలో కె.చంద్రశేఖరరావుతో కలిసి అనేక సభల్లో ప్రసంగించారు.

తెలంగాణ రాజకీయాలపైనే కాకుండా సామాజిక అంశాలపై, బహుజన కులాలు, బహుజన సంస్కృతిపై మధుసూదన్‌రెడ్డికి సంపూర్ణమైన అవగాహన ఉండింది. ఒకసారి విద్యార్థి నాయకులందరం వెళ్లి సంక్రాంతికి సెలవులు కావాలని డిమాండ్ చేస్తూ చాంబర్‌ని ముట్టడించాం. ఆయన విద్యార్థులందరినీ మాట్లాడనిచ్చి 'తెలంగాణోళ్లకు సంక్రాంతి పండుగెట్లయితదయా, పీడ దినాలు గదా' అని తనదైన శైలిలో ఒక్క దెబ్బతో అందరి నోళ్లు మూయించాడు. ఇట్లా స్పాంటేనియస్‌గా నిర్ణయాలు తీసుకోవడమే గాకుండా వాటిని అమలుచేసిన సాహసి మధుసూదన్‌రెడ్డి.



గ్రామీణ ప్రాంతాల నుంచి ఆర్ట్స్ కళాశాలలో అడుగుపెట్టిన వారికి మొదటి ఆదరువు మధుసూదన్‌రెడ్డి. బలహీన వర్గాలపై ప్రత్యేక ప్రేమతో మెలిగేవాడు. 1990ల్లో తెలంగాణలోని దాదాపు అన్ని ఎయిడెడ్ కళాశాలల్లో ఆయన శిష్యులు ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఆయన వద్ద శిష్యరికం చేయని విద్యార్థి నాయకులు లేరంటే అతిశయోక్తి కాదు.

తెలుగు సాహిత్యాన్ని క్షుణ్ణంగా ఔపోసన పట్టిన సారుకు, సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్రుల సాంఘిక చరిత్ర అంటే అభిమానం. ఆ అభిమానంతోనే నేను సంకలనం చేసిన 'సురవరం కవిత్వం' గ్రంథం ప్రచురణకు తోడ్పడ్డాడు.

ప్రాథమిక స్థాయి నుంచి హైదరాబాద్‌లోనే విద్యాభ్యాసం చేసిన మధుసూదన్‌రెడ్డి స్వగ్రామం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని శివన్న గూడెం. ఈయన తండ్రి చిన్న శివారెడ్డి భూదానోద్యమంలో వినోబా భావేకు కొంత భూమిని దానం చేసిన త్యాగశీలి. ఆ త్యాగశీలతే మధుసూదన్‌రెడ్డికి కూడా అబ్బింది. 1961లో లెక్చరర్‌గా ప్రస్థానం ప్రారంభించిన సారు, 1988–92 మధ్యన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1991–95 మధ్య ఐసీఎస్ఎస్ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్) సంస్థ దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రానికి డైరెక్టర్‌గా పనిచేశాడు. పదవీ విరమణకు ముందూ తర్వాత కూడా పంజాబ్, బెనారస్, లక్నో, గౌహతి, నాగాలాండ్, మైసూరు, బొంబాయి, బెంగళూరు ఇట్లా ముప్పయికి పైగా విశ్వవిద్యాలయాల్లో విజిటింగ్ ప్రొఫెసర్‌గా సేవలందించాడు. తెలంగాణ గర్వించే విధంగా 1983 మేలో రాజనీతి శాస్త్ర జాతీయ స్థాయి సదస్సు నిర్వహించాడు. పాలమూరు పీజీ సెంటర్ ఏర్పాటు చేయించింది కూడా సారే!

మధుసూదన్‌రెడ్డి సారుని శాశ్వతంగా గుర్తుంచుకునేందుకు గాను ఆయన స్మారకార్థం ఒక విశిష్ట పురస్కారాన్ని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం హక్కులు, ఉద్యమ రంగాల్లో పనిచేసే వారికి తెలంగాణ ప్రభుత్వం తరఫున అవార్డు ఇస్తే సముచితంగా ఉంటుంది. అట్లాగే ఆయన డైరెక్టర్‌గా పనిచేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఐసీఎస్ఎస్ఆర్‌కు మధుసూదన్‌రెడ్డి పేరు పెడితే బాగుంటుంది.



● డా. సంగిశెట్టి శ్రీనివాస్



బొగత అదుర్స్..

- మహోగ్రంగా దూకుతున్న జలపాతం
- నయాగరాను తలపిస్తున్న అపూర్వ దృశ్యం
- సందర్శకులను అనుమతించని అధికారులు


6



మల్లూరు ప్రాజెక్టుకు జలకళ

ప్రాజెక్టులకు జల కళ

- పాలెం వాగు గేట్లు ఎత్తిన అధికారులు
- మత్తడి దిశగా మల్లూరు మధ్య తరహా ప్రాజెక్టు
- ఉధృతంగా ప్రవహిస్తున్న జంపన్నవాగు
- పరిసర గ్రామాల ప్రజల కోసం పడవల ఏర్పాటు
- మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం
- కాళేశ్వరం వద్ద 7.30 మీటర్ల మేర ఉరకలెత్తుతున్న గోదావరి



పాలెంవాగు ప్రాజెక్టు గేట్లను ఎత్తిన దృశ్యం



మేడిగడ్డ వద్ద గోదావరి నది ప్రవాహం



కాళేశ్వరం వద్ద మెట్ల వద్దకు చేరిన నీటి మట్టం

ఎడతెగని వాన

- ఉమ్మడి జిల్లా అంతటా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులకు జలకళ
- మారుమూల గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం
- అన్నదాతల్లో హర్షాతిరేకాలు
- అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు
- జిల్లాల వారీగా టోల్ ఫ్రీ నెంబర్ల ఏర్పాటు

6

■ ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. గోదావరి ఉరకలెత్తుతుండగా, లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలెంవాగు ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకుతోడు ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరదనీరు ప్రాజెక్టులోకి చేరుకుంది. సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. భారీ వర్షాలతో పాలెంవాగు ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో ప్రధాన కాల్వకు గురువారం బుంగ పడింది. ప్రధాన కాల్వకు బొల్లారం గ్రామ సమీపంలో బుంగ పడి నీరు పంట పొలాల్లో ప్రవహించడంతో రైతులు తమ సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో ట్రాక్టర్‌లో మొరం తెప్పించి బుంగను పూడ్చుకున్నారు.

మల్లూరు ప్రాజెక్టుకు జలకళ

ములుగు జిల్లా మంగపేట మండల పరిధిలోని మల్లూరు మధ్యతరహ ప్రాజెక్టు జలకళ సంతరించుకున్నది. గురువారం (మిగతా 6లో..)

జిల్లాల వారీగా సగటు వర్షపాతం

హనుమకొండ	39.3 మి.మీ.	ములుగు	9.07 సెం.మీ.
వరంగల్	35.9 మి.మీ.	భూపాలపల్లి	5.01 సెం.మీ.
మహబూబాబాద్	25.4 మి.మీ.	జనగామ	04.0 మి.మీ.

అప్రమత్తంగా ఉండాలి..

వరంగల్ సిటీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పనిచేసుకుంటూ పోవాలని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. దేశరాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ.. గురువారం ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. గ్రేటర్ వరంగల్‌తో పాటు వరంగల్ జిల్లాలో నాలుగు రోజులు వరుసగా వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా, లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.



లక్నవరం సరస్సు దృశ్యం

నిండుతున్న లక్నవరం

- 25 ఫీట్లకు చేరిన నీటిమట్టం
- మరో 8 ఫీట్లు పెరిగితే మత్తడి దూకనున్న సరస్సు
- బోటింగ్ ప్రారంభానికి సన్నాహాలు

6



■ 22.2 ఫీట్లకు చేరిన పాకాల

నర్సంపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వరుస వర్షాలతో వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న పాకాల సరస్సు నీటి మట్టం 22.2 ఫీట్లకు చేరుకుంది. మరో 8 ఫీట్లు చేరుకుంటే మత్తడి దూకే అవకాశాలున్నాయి. 30 అడుగుల సామర్థ్యం ఉన్న సరస్సు నాలుగు రోజుల కిందట 16 ఫీట్ల వరకే ఉంది. వరుస వర్షాలతో ఒక్కసారిగా నీటి మట్టం పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్



నెక్కొండ పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కనాటి నీళ్లుపోస్తున్న సీపీ సన్‌ప్రీత్‌సింగ్

నెక్కొండ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అదేశాలను జారీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సీపీ నెక్కొండ పోలీస్‌స్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీకి పోలీసు అధికారులు పూలమొక్కలు అందించిన స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. సిబ్బంది నిర్వహించిన పరేడ్, కిట్ ఆర్టికల్స్‌ను సీపీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ విభాగాల పనితీరు, రికార్డులు, పెండింగ్ కేసులు, కోర్టులో ఉన్న కేసులు, రౌడీషీటర్ల వివరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతీ పోలీసుఅధికారి అంకితభావంతో నిజాయితీగా విధులను నిర్వహించాలన్నారు. పోలీసుస్టేషన్ ఆవరణలో పోలీసు అధికారులతో కలసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, నెక్కొండ సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నలుగురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

వరంగల్ క్రైం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న నలుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపిని వీఆర్‌కు బదిలీ చేసి అక్కడికి సీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఎన్.కరుణాకర్‌ను బదిలీ చేశారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణను వీఆర్‌కు బదిలీ చేసి అయన స్థానంలో షీటీమ్స్ ఇన్‌స్పెక్టర్ సుజాతను నియమించారు.

విద్యారంగంలో సంస్కరణలకు కృషి

- సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాం..
- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి
- కేయూలో పర్యటన.. అన్ని వర్గాల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ
- విభాగాల వారీగా సమస్యలను ప్రస్తావించిన బాధ్యులు
- సెనేట్ హాల్‌లో ఉత్సాహంగా సాగిన 'ప్రజావాణి'



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

కేయూ క్యాంపస్ జూలై 24, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగంలో సంస్కరణలు, మార్పుల కోసం కృషి చేస్తామని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి స్పష్టం చేశారు. గురువారం కేయూ సెనేట్ హాల్‌లో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, వెంకటేశ్‌లతో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంలతో కలిసి వర్సిటీ పరిధిలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందితోపాటు అన్ని వర్గాలతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. యూనివర్సిటీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందితోపాటు అన్ని వర్గాల సమస్యలను తెలుసుకున్నామని స్పష్టం చేశారు. కేయూలో కోర్సుల ఏర్పాటు అవశ్యకతను గుర్తించామన్నారు. అన్ని విభాగాల డీన్లు, హెచ్‌ఓడీలు, ఇతర అధిపతులతో సలహాలు, సూచనలు స్వీకరించామని పేర్కొన్నారు.

వెల్లువెత్తిన విన్నపాలు

సదస్సులో ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, చారుకొండ వెంకటేశ్, వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంలు 15విభాగాల బాధ్యులతో నేరుగా మాట్లాడారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుగా ఉందని, కోర్సులన్నీ రెగ్యులర్ చేయాలని తెలిపారు. హాస్టల్ వసతితో పాటు ల్యాబ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని విద్యార్థులు కోరారు. ఫీజులను తగ్గించాలని కోరారు. కో ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులకు సరైన రోడ్డు సౌకర్యం లేదని, ల్యాబ్‌లతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు కాలేజీ వద్ద హాస్టల్‌తో పాటు మెస్ సౌకర్యాలను కల్పించాలని విన్నవించారు.

కేయూ అధ్యాపకుల సంఘం (అకూట్) తరుపున అధ్యక్షుడు ప్రొఫెసర్ బైరు వెంకట్రామిరెడ్డి రెగ్యులర్ అధ్యాపకుల సమస్యలను ఏకరువు పెట్టారు. మౌలిక సదుపాయాలకు నిధులు పెంచాలని, రెగ్యులర్ అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని అన్నారు. క్యాష్ ప్రమోషన్లు కల్పించాలని అన్నారు. కేయూ ఇంజనీరింగ్ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. ఎస్ఎఫ్‌సీ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. మహిళా హాస్టళ్లను నిర్మించాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను సక్రమంగా ఇప్పించాలని, ఉద్యోగులకు హెల్త్‌కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే వర్సిటీ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల తరుపున ఫిరోజ్, కరుణాకర్‌రావు, శ్రీధర్‌కుమార్‌లోథ్, సాధు రాజేశ్‌లు మాట్లాడారు. తమను ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల మాదిరిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం టైమ్‌స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.

పార్టుటైమ్ అధ్యాపకుల సంఘం నుంచి తిరుణహరి శేషు, విజయ్‌కుమార్, వడ్డెపల్లి మోహన్‌లు మాట్లాడారు. 20 ఏళ్లుగా వర్సిటీలో పనిచేస్తున్నామని, తమకు రెగ్యులర్/కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డీన్లు ప్రొఫెసర్ జి.హన్మంతు, ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్, ప్రొఫెసర్ ఎస్.రామనాథ్‌కిషన్‌లు పీహెచ్‌డీ ప్రవేశాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. యూనిఫామ్‌గా అడ్మిషన్లు చేపట్టాలని సూచనలు చేశారు. ఫీజులు, ఇతర అంశాలపై దృష్టి సారించాలని విన్నవించారు. ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్, (మిగతా 8లో..)

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



బీఆర్ఎస్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ టౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే టీఆర్ జన్మదిన వేడుకలు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటి సెల్ఫీలు దిగారు. అలాగే భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కూడా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్ ఉడుతల సారంగపాణి, పులి రజినీకాంత్, పోలపెల్లి రాంమూర్తి, నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, జానకిరాములు, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కావలెను


హసన్‌పర్తి మండలంలోని ప్రముఖ రెసిడెన్నియల్ స్కూల్‌లో ఉండి, పని చేయుటకు PET(MALE) కావలెను.

Cell : 7659978550

ప్రతి ఒక్క ఏఈ.. సీఎండీతో సమానం

మేనేజ్‌మెంట్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

టీపీడీఈఏ ఎన్నికల సమావేశంలో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్క ఏఈ సీఎండీతో సమానమని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఇంజనీర్లలో ఉత్సాహం నింపారు. తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ లోని ఐదు సర్కిళ్ల నూతన ఎగ్జిక్యూటివ్ బాడీ ఎంపిక కోసం గురువారం హంటర్‌రోడ్డు విద్యుత్‌నగర్‌లోని టీపీడీఈఏ భవన్‌లో ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎండీ మాట్లాడుతూ.. మేనేజ్‌మెంట్ ఆశయాలకు అనుగుణంగా అన్ని రకాల సమస్యలను నెరవేర్చాల్సిన బాధ్యత ఏఈలపై ఉందన్నారు. క్రమశిక్షణ కలిగిన పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ పని తీరు.. సంస్థ ప్రగతిలో ఎంతో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. జీరో యాక్సిడెంట్స్ నిర్దేశిత లక్ష్యంగా ప్రతీ ఉద్యోగి విధిగా భద్రత ప్రమాణాలు పాటించాలని, లైన్‌క్లియర్ అనేది ఎల్‌సీ యాప్ ద్వారానే తీసుకోవాలని సూచించారు. సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ పని తీరుపైనే సంస్థ ఆధారపడి ఉంటుందన్నారు. అనంతరం 2026, 2027 రెండేళ్లకుగానూ ఉమ్మడి వరంగల్ ఐదు సర్కిళ్ల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. హనుమకొండ సర్కిల్ అధ్యక్షుడిగా రాజు, సెక్రటరీగా వంశీ కృష్ణ, వరంగల్ సర్కిల్ అధ్యక్షుడిగా చంద్రమౌళి, సెక్రటరీగా సాయికృష్ణ, జనగామ సర్కిల్ అధ్యక్షుడిగా కనకయ్య, సెక్రటరీగా లక్ష్మీనారాయణ, మహబూబాబాద్ సర్కిల్ అధ్యక్షుడిగా చలపతిరావు, సెక్రటరీగా సతీష్, భూపాలపల్లి సర్కిల్ అధ్యక్షుడిగా దేవేందర్, సెక్రటరీగా రాజ్‌కుమార్, ములుగు సర్కిల్ అధ్యక్షుడిగా రణధీర్, సెక్రటరీగా వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన శ్రీకర్, రాములు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్స్ మధుసూదన్, తిరుపతిరెడ్డి, ప్రభాకర్, మోహన్‌రావు, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నార్ల సుబ్రమణ్యేశ్వర్‌రావు పాల్గొన్నారు.





రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులతో నిర్వాహకులు

సందడిగా జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలు

వరంగల్ స్పోర్ట్స్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ ఆశోక జంక్షన్ సమీపంలోని డీఎస్ఏ బాక్సింగ్‌హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలు గురువారం సందడిగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి వరంగల్ స్థాయి సబ్ జూనియర్స్ బాలబాలికల విభాగంలో నిర్వహించిన బాక్సింగ్ ఎంపికలో సుమారు 35మంది క్రీడాకారులు పాల్గొన్నారని అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర్ తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 25నుంచి 27వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ బాధ్యులు, బాక్సింగ్ కోచ్ ప్రభుదాస్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు వీరే...

బాలుర విభాగంలో.. : ఎస్.హర్షవర్ధన్, జి.మణిప్రసాద్, బి.భార్గవ్, జి.సుమిత్, పి.రామ్‌చరణ్, ఎస్.ఆర్య, హర్షిత్

బాలికల విభాగంలో.. : జహీద, వైష్ణవి, ఎం.డి.అఫ్రీన్, కె.సాయి ప్రణీత

హజ్ యాత్రకు దరఖాస్తుల ఆహ్వానం

వడ్డెపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ముస్లింల హజ్ యాత్రకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని వరంగల్ జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు సర్వర్ మొహియొద్దీన్ ఘాజీ తెలిపారు. దరఖాస్తుల గడువును ఈ నెల 31 వరకు పెంచినట్లు పేర్కొన్నారు. పాస్‌పోర్టు ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ముస్లింలు హజ్ కమిటీ హజ్ సువిధ మొబైల్ యాప్‌లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. వివరాల కోసం సెల్ నంబర్ : 97044 49236 లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఎడతెగని వాన

- ఉమ్మడి జిల్లా అంతటా తేలికపాటి నుంచి మోస్తరు వర్షం
- నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులకు జలకళ
- మారుమూల గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం
- అన్నదాతల్లో హర్షాతిరేకాలు
- జిల్లాల వారీగా టోల్ ఫ్రీ నెంబర్లు



కోమట్లగూడెం-కాటినాగారం మధ్య కొట్టుకుపోయిన రహదారిపై సిమెంట్ బస్తాలు వేయిస్తున్న పోలీసులు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉమ్మడి జిల్లా తడిసి ముద్దయింది. ఎడతెరపి లేని ముసురుతో పాటు, అప్పుడప్పుడూ దంచి కొడుతుండటంతో కుంటలు, చెరువులు నిండి జలకళను సంతరించుకుంటున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతుండగా, మారుమూల గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పదింది. గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో అత్యధిక వర్షపాతం నమోదైంది. ప్రాజెక్టులు, ఇతర జలవనరులు పూర్తిగా నిండాయి. వాగులు పొంగుతుండటంతో గిరిజన గ్రామాలకు సంబంధాలు కట్ అయ్యాయి. హనుమకొండ, వరంగల్ జిల్లాలో 24 గంటల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. హనుమకొండ జిల్లాలో సరాసరి 39.3 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, వరంగల్ జిల్లాలో 35.9 మి.మీ. వర్షం కురిసింది. ఈ రెండు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో భారీ వర్షం పడింది. హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ మండలంలో అత్యధికంగా 68.5 మి.మీ., పరకాల మండలంలో 62.6 మి.మీ. వర్షపాతం రికార్డయింది. కాగా, వరంగల్ జిల్లాలోని నల్లబెల్లిలో అత్యధికంగా 72.2 మి.మీ., దుగ్గొండి మండలంలో 62.2 మి.మీ. వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల్లో వర్షాలు మోస్తరు నుంచి భారీగా కురిసే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

మానుకోట జిల్లాలో..

మహబూబాబాద్ జిల్లాలో వరుస వర్షాలతో వాగులు, చెరువులు అలుగులు పోసి రహదారులు దెబ్బతినడంతో కొన్నిచోట్ల వాహనరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో 406.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, సగటున 25.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గంగారం మండలం కోమట్లగూడెం చెరువు అలుగు పడడంతో కాటినాగారం, కోమట్లగూడెం మధ్య రోడ్డు కొట్టుకుపోవడంతో కాటి నాగారం-కోమట్లగూడెం, చింతగూడెం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.



భీమునిపాదం జలపాతం వద్ద రహదారిని మూసివేసి హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అధికారులు

బయ్యారం మండలం పందిపంపుల వాగు ఉధృతితో సుద్దరేవు హైలెవల్ బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో కంబాలపల్లి-సుద్దరేవు గ్రామాల మధ్య వాహనరాకపోకలకు రెండ్రోజులుగా అంతరాయం ఏర్పడింది. ఇదే మండలంలోని వంకమడుగు, ఏడుబావుల జలపాతాలకు వరద ఉధృతి పెరగడంతో వాటిని చూసేందుకు పర్యాటకులను అనుమతించడం లేదు. కాగా, కాకతీయుల కాలం నాటి బయ్యారం పెద్దచెరువు, తులారాం ప్రాజెక్టు నీటితో నిండిపోయాయి. మరోపక్క గూడూరు మండలం భీమునిపాదం జలపాతం వద్దకు వెళ్లకుండా పోలీసులు గేట్లు మూసివేసి హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. కొత్తగూడ మండలం బూరుగుగుంప గ్రామానికి చెందిన ఆగబోయిన నరేష్ బూర్కపల్లి వాగులో బుధవారం చేపలు పట్టేందుకు వెళ్లి నీటిలో పడి కొట్టుకుపోయాడు. ఇంత వరకు ఆచూకీ లభ్యం కాలేదు.

జనగామ జిల్లాలో..

జనగామ జిల్లాలో గురువారం పలు చోట్ల మోస్తరు వర్షం కురిసింది. కొడకండ్ల మండల కేంద్రంలో 9.0మి.మీ, జనగామ మండలంలో వడ్లకొండలో 6.5మి.మీ, తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారంలో 6.3 మిమి, జనగామ పట్టణంలో 6.0మి.మీ, దేవరుప్పుల మండల కేంద్రంలో 6.0 మి.మీ, లింగాలఘనపురం మండలం కేంద్రంలో 5.8మి.మీ. స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండలో 5.0మి.మీ, దేవరుప్పుల మండలంలోని కొలుకొండలో 5.0మి.మీ, వర్షపాతం నమోదైంది.

ములుగు జిల్లాలో..

ములుగు జిల్లాలో బుధవారం ఉదయం 8.30 గంట నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 81.64 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సగటు వర్షపాతం 9.07 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యధికంగా వెంకటాపురం మండలంలో 23.52 సెం.మీ వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా వెంకటాపూర్ మండలంలో 3.24 సెం.మీ కురిసింది.

భూపాలపల్లి జిల్లాలో..

భూపాలపల్లి జిల్లాలో మూడు రోజులుగా ముసురు వాన కురుస్తోంది. కాస్త విరామం ఇచ్చిన భారీ వర్షాలు చినుకులుగా కురుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 24 గంటల్లో 56.3 సెం.మీ. వర్షం కురిసింది. జిల్లాలో సగటు వర్షపాతం 5.01 సెం.మీ. నమోదైంది. మహదేవపూర్ మండలంలో 5.01 సెం.మీ., పలిమెల మండలంలో 4.0, మహాముత్తారం మండలంలో 3.6, కాటారంలో 4.3 మల్హర్‌లో 3.3, చిట్యాలలో 6.7, టేకుమట్లలో 5.6, మొగుళ్లపల్లిలో 8.6, రేగొండలో 6.5, గణపురంలో 2.8, భూపాలపల్లిలో 5.3, కొత్తపల్లిగోరి మండలంలో 1.2 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ప్రాజెక్టులకు జలకళ

(5వ పేజీ తరువాయి)

సాయంత్రం వరకు 113.60 మీటర్ల సామర్థ్యంతో నిండి జలకళతో ఉట్టిపడుతోంది. ఇంకా పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 115.25 మీటర్లు కాగా ప్రస్తుతం 113.50 మీటర్ల నీటి సామర్థ్యంతో నిండుగా ఉంది. మరో రెండు మీటర్ల వరకు వరద చేరితే ప్రాజెక్ట మత్తడి పడుతుందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టులోకి తక్కువ కాలంలోనే నీరు చేరి నిండుగా ఉండడంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జంపన్నవాగుపై పడవల ఏర్పాటు

ములుగు ఏజెన్సీలోని జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఏటూరునాగారం మండలం మల్యాల, కొండాయి, ఐలాపురం, గోవిందరాజుల కాలనీలతో పాటు ఎలిశెట్టిపల్లి గ్రామాలకు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆయా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోగా, మంత్రి దనసరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం జంపన్నవాగుపై గురువారం పడవలను ఏర్పాటు చేసింది. తహసీల్దార్ జగదీశ్వర్ ఉన్నతాధికారుల ఆదేశాలతో దొడ్ల వద్ద జంపన్నవాగుపై రెండు పడవలు, ఎలిశెట్టిపల్లి వద్ద గల జంపన్నవాగుపై మరొక పడవను సిద్ధం చేశారు. అంతేకాకుండా దొడ్ల, ఎలిశెట్టిపల్లి వద్ద ఎన్డీఆర్ఎఫ్ బృందంతో పాటు అగ్నిమాపక సిబ్బందిలు విధుల్లో ఉన్నారు.

జంపన్నవాగు ఉధృతిని పరిశీలించిన కలెక్టర్

ఏటూరునాగారం మండలంలోని దొడ్ల గ్రామంలో కలెక్టర్ దివాకర పర్యటించారు. జంపన్నవాగుపై ఏర్పాటు చేసిన పలు గ్రామాల ప్రజల సౌకర్యార్థం పడవను ఏర్పాటు చేయగా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మల్యాల, కొండాయి, గోవిందరాజుల కాలనీ, ఐలాపురం తదితర గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా నిత్యావసర సరుకులు, వైద్యాధికారులను అందుబాటులో ఉంచామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నామని, నాలుగు బోట్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు తోడుగా అగ్నిమాపక అధికారులు, సిబ్బందిని సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజులుగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నదితో పాటు గోదావరి నది నుండి ఇన్‌ఫ్లో పెరుగుతూ వస్తోంది. గురువారం బ్యారేజీకి వచ్చే ఇన్‌ఫ్లో 2.30 లక్షల క్యూసెక్కులుగా నమోదుకాగా గేట్లన్నీ ఓపెన్ చేసి వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి నది 3.60 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది.

పెరిగిన గోదావరి మట్టం

మహదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి నీటి మట్టం పెరిగింది. గురువారం 7.30 మీటర్లకు చేరింది. ప్రాణహిత వరదతో పాటు తెలంగాణలో మూడు రోజుల నుంచి వరుసగా వర్షాలు కురుస్తుండడంతో వరద నీరు పెద్ద ఎత్తున చేరింది. రేపటివరకు ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

పోటాపోటీగా బ్యాడ్మింటన్ క్వాలిఫైయింగ్ రౌండ్స్

నేటి నుంచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ



క్వాలిఫైయింగ్ రౌండ్స్‌లో తలపడుతున్న షట్లర్లు

వరంగల్ స్పోర్ట్స్ జూలై 24(ఆంధ్రజ్యోతి): యోనెక్స్ సన్‌రైజ్ సహకారంతో మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 27వరకు హనుమకొండ సుబేదారిలోని ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించ నున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీలో భాగంగా గురువారం వివిధ జిల్లాలకు చెందిన షటర్లకు క్వాలిఫైయింగ్ రౌండ్స్‌లో మ్యాచ్‌లు నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏసీపీ(ఎస్‌బీ) మూల జితేందర్‌రెడ్డి తెలిపారు. మూడు రోజుల పాటు ఆఫీసర్స్ క్లబ్‌తో పాటు ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాలబాలికల బ్యాడ్మింటన్ చాం పియన్‌షిప్ టోర్నీ ప్రారంభానికి ముందురోజు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు క్వాలిఫైయింగ్ రౌండ్స్‌లో పోటీలు నిర్వహించి వారి ప్రతిభ ఆధారంగా మెయిన్ జట్లలోకి ఎంపిక చేశామన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు క్వాలిఫైయింగ్ రౌండ్స్‌లో బాలికల సింగిల్స్‌లో విభాగంలో 46, డబుల్స్‌లో 13ఎంట్రీలు రాగా, బాలుర సింగిల్స్ విభాగంలో 90, డబుల్స్‌లో 26ఎంట్రీలు వచ్చాయన్నారు. వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు క్వాలిఫైయింగ్ రౌండ్స్‌లో నెగ్గి మెయిన్ జట్టులోకి ఎంపిక కావడానికి అర్హత సాధించారన్నారు.

కాగా, హోరాహోరీగా కొనసాగిన క్వాలిఫైయింగ్ రౌండ్స్‌లో బాలికల సింగిల్స్‌లో ఇద్దరు, డబుల్స్‌లో ఆరు జట్లు, బాలుర సింగిల్స్‌లో 12మంది, డబుల్స్‌లో 4జట్లు ప్రధానజట్టుకు ఎంపియ్యారని జితేందర్‌రెడ్డి తెలిపారు. సింగిల్స్, డబుల్స్ మిక్సిడ్ డబుల్స్ విభాగాల్లో మూడు రోజులు పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో 20 జిల్లాల నుంచి 190మంది షట్లర్లు పాల్గొంటారన్నారు. ఇక్కడ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి న క్రీడాకారులు డిసెంబర్ మొదటి వారంలో ఒడిశారాష్ట్రం భువనేశ్వర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాలబాలికల బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక అవుతారన్నారు. కార్యక్రమంలో వరంగల్, మహబూబాబాద్ జిల్లాల బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు డాక్టర్ పింగిలి రమేష్‌రెడ్డి, కొమ్ము రాజేందర్, కోశాధికారి నాగ కిషన్, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌కుమార్, శ్యాంప్రసాద్, ఏటీబీటీ ప్రసాద్, రెఫరీ కె.హనుమంతరావు, మ్యాచ్ కంట్రోల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

వరంగల్ క్రైం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 80 ఫీటు రోడ్డులో ఉన్న నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో పేకాటడుతున్న 11మందిని గురువారం రాత్రి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని రూ.91,250 నగదును స్వాధీనం చేసుకొని 11 సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. 11 మందిలో ఒకరు హైద్రాబాద్ బోడు ఉప్పల్‌లోని మల్లిఖార్జున్‌నగర్‌కు చెందిన వ్యక్తి కాగా, మిగతా 10 మంది హనుమకొండలోని బాలసముద్రం, వరంగల్‌లోని పోచమ్మమైదాన్, కాశీబుగ్గకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ పవన్‌కుమార్, ఎస్సై వంశీకృష్ణ పాల్గొన్నారు.



WANTED

★ Wanted Car Driver for Balaji Hospital, Opp Ram Laxman Theater, SVN Road, Warangal. Contact : 9849070601, 9700334443, 8522807243 AJW-17777

WANTED

★ హాస్పిటల్‌లో పని చేయుటకు PRO's ఆయాలు, స్వీపర్స్ మరియు Beautician & Body Massage హన్మకొండ, కాకాజీ కాలనీ. సం။ప్రః 9989510003 AJW-243229

WANTED

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు టెలికాలర్స్ కావలెను. అర్హత : Any Degree సం။ప్రః 9052833550, 9504506666 AJW-540

VEHICLE FOR SALE

★ TS-25-F-9416 MARUTI DZIRE VXI Model-2022, TS-08-UF-3946 MARUTI DZIRE VDI Model-2018, వాహనములు 29.07.2025న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్ ✆ 63024 90793, 88863 24747 AJB-481

WANTED

★ ప్రముఖ జిమ్ సెంటర్ (సుబేదారి) లో పని చేయుటకు Receptionist & Trainer (Male) కావలెను. Near by వారికి మొదటి ప్రాధాన్యత Salary 10k. సెల్ :9052175676, 7396125034. AJM-13760

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273 9985411677

వరంగల్ 9985406150 9985408173

జనగామ 9866431354

మహబూబాబాద్ 9985418040

తొర్రూర్ 9985418040

నర్సంపేట 9985418040

భూపాలపల్లి 9985401232

పరకాల 9985401232



పాలనురగవలె ప్రవహిస్తున్న బొగత జలపాతం

బొగత అదుర్స్..

మహోగ్రంగా దూకుతున్న జలపాతం

నయాగరాను తలపిస్తున్న అపూర్వ దృశ్యం

సందర్శకులను అనుమతించని అధికారులు

వాజేడు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాలో తెలంగాణ నయాగరాగా పేరుపొందిన బొగత జలహోరుతో ఆకట్టుకుంటోంది. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలతో ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తోంది. కొండలు, వాగులు, వంకలు దాటుకొని మొదట ఎర్ర నీరు ప్రవహించగా, గురువారం పాలనురగ వలె తెల్లటి జలధారలు ఉవ్వెత్తున ఎగిసిపడుతూ అబ్బురపరుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా పోలీసు, ఫారెస్టు ఉన్నతాధికారులు బొగత జలపాతం సందర్శనను ఈ నెల 26వరకు నిలిపివేశారు.

ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి గ్రామ సమీపంలో బొగత జలపాతం కొలువుదీరి ఉంది. ఈ జలపాతానికి వాజేడు మండలంలోని నల్లందేవి, పెద్దవాగుల నుంచి వరద నీరు వస్తుంది. అటవీ ప్రాంతంలోని కొండలు, వాగులు, వంకలను దాటుకుంటూ 30 అడుగుల ఎత్తు నుంచి చీకుపల్లి సమీపంలో ఉన్న బొగతలో కలుస్తుంది. అనంతరం దిగువకు ప్రవహించి గోదావరిలో కలుస్తాయి. జలపాతం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. జలపాతాన్ని చూసేందుకు దేశ, విదేశాల నుంచి సందర్శకులు వస్తుంటారు.

జలపాతాల వీక్షణకు

అనుమతి లేదు

బయ్యారం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు జలపాతాల వీక్షణకు అనుమతి నిలిపివేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఠాణాలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఏడాది మండలంలోని పాండవుల గుట్ట జలపాతం, వంకమడుగు జలపాతాలతోపాటు బయ్యారం పెద్ద చెరువు అలుగు అందాలను వీక్షించే పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కొద్దిరోజుల పాటు పర్యాటకుల వీక్షణను నిలిపివేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రదేశాల్లో నెలకొన్న ప్రమాదకర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పోలీస్‌శాఖ చేపట్టిన ముందస్తు చర్యలకు సహకరించాలని పర్యాటకులకు సూచించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కాటారం, జూలై 24(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన గోల్కొండ పోచం(64) తనకున్న రెండెకరాల భూమితో పాటు మూడెకరాలను కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి పంటలు సాగుచేస్తున్నాడు. గతేడాది పంటల్లో సరైన దిగుబడులు రాకపోవడంతో పెట్టుబడుల కోసం తెచ్చిన రూ.3 లక్షలు అప్పు అలాగే ఉండిపోయింది. దీంతో మనస్తాపం చెందిన పోచం బుధవారం సాయంత్రం ఇంటి వెనకాల ఎడ్ల కొట్టంలో పురుగుల మందుతాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు భూపాలపల్లి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

నిండుతున్న లక్నవరం


25 ఫీట్లకు చేరిన నీటిమట్టం

మరో 8 ఫీట్లు పెరిగితే మత్తడి దూకనున్న సరస్సు



లక్నవరం సరస్సు

గోవిందరావుపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిలో ఒదిగిన అందాల లక్నవరం జలకళను సంతరించుకుంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సరస్సులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. సరస్సు నీటి సామర్థ్యం 33 అడుగులు(ఫీట్లు) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 25 అడుగులకు చేరింది. మొన్నటి వరకు నీటి మట్టం 15 అడుగులు ఉండగా, నాలుగు రోజుల్లో కురిసిన వర్షాలతో ఏకంగా 10 అడుగులు పెరిగింది. మరో 8 అడుగులు పెరిగితే సరస్సు పూర్తిగా నిండి మత్తడి దూకుతుంది. సరస్సు జలకళను సంతరించుకోవడంతో పర్యాటకుల చూపు సరస్సు వైపు మళ్లింది. మొన్నటి వరకు సరస్సులో నీళ్లు లేకపోవడంతో బోటింగ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు వరద నీరు చేరడంతో బోటింగ్ ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు. గోవిందరావుపేట మండలంలోని బుస్సాపూర్ గ్రామ సమీపంలో ఈ సరస్సు ఉంది. అదేవిధంగా మండలంలోని గుండ్లవాగు ప్రాజెక్టు నీటి మట్టం 24.5 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యతం 25 అడుగులు కాగా, మరో అర అడుగు నీరు చేరితే మత్తడి పడనుంది.



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అప్పయ్యతో పాటు వైద్య సిబ్బంది

పల్లె దవాఖానలో ఆన్‌లైన్ మూల్యాంకనం

- జాతీయ స్థాయి నాణ్యత ప్రమాణాల గుర్తింపు కోసం చర్యలు

భీమదేవరపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి నాణ్యత ప్రమాణాల గుర్తింపు, సర్టిఫికెట్ కోసం మండలంలోని మల్లారం పల్లె దవాఖానలో ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన పరిధిలో అందుతున్న అన్ని రకాల వైద్య సేవలు తెలుసుకున్నారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సంతృప్తికర ఫలితాలు సాధిస్తే జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్ వస్తుందని అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ సాగర్, ముల్కనూర్ మెడికలాఫీసర్ డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, మల్లారం పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ నివేదిక, సూపర్‌వైజర్లు రాజయ్య, రత్నభారతి, రాజు, వైద్య సిబ్బంది మల్లేశ్వరి, అనితకుమారి, గీత, ఆశాకార్యకర్తలు, పలు విభాగాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

కాంబోడియాలో సైబర్ మోసాలు..

105 మంది భారతీయుల అరెస్టు

- 138 ప్రాంతాల్లో కాంబోడియా పోలీసుల దాడులు
- 3,075 మంది అనుమానితుల పట్టివేత

న్యూఢిల్లీ, జూలై 24: కాంబోడియా కేంద్రంగా చైనా సైబర్ నేరగాళ్లు నిర్వహిస్తున్న కాల్ సెంటర్లపై అక్కడి పోలీసులు దాడులు జరిపారు. 15 రోజుల పాటు.. 138 ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో మొత్తం 3,075 మంది అనుమానితులను అరెస్టు చేశారు. వీరిలో 105 మంది భారతీయులున్నారు. నిజానికి భారతీయులను ఉద్యోగాల పేరుతో కాంబోడియా, మయన్మార్ వంటి దేశాలకు తీసుకెళ్తున్న చైనా సైబర్ కేటుగాళ్లు.. వారిని అక్కడ నిర్బంధిస్తున్నారు. బలవంతంగా సైబర్ నేరాల కాల్ సెంటర్లు నిర్వహించేలా చేస్తున్నారు. మాట వినకుంటే.. కరెంటు షాకులివ్వడం, తిండితిప్పలు లేకుండా చేస్తూ.. హింసిస్తున్నారు. దీనిపై భారత ప్రభుత్వం పలు దఫాలుగా కాంబోడియా ప్రభుత్వంతో చర్చించింది. ఈ క్రమంలో కాంబోడియా పోలీసులు ఈ దాడులు జరిపారు. అరెస్టయిన వారిలో భారతీయులతోపాటు.. వివిధ దేశాల పౌరులు ఉన్నారు. కాగా.. ఈ దాడుల్లో అరెస్టయిన 105 మంది భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్ర హోంశాఖ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

అమెరికాలో భారీగా పడిపోయిన జననాల రేటు

న్యూయార్క్, జూలై 24: అమెరికాలో సంతానోత్పత్తి దారుణంగా పడిపోతోంది. గతంలో ఎప్పుడూ లేనంత తక్కువగా గత ఏడాది జననాల రేటు నమోదైంది. 2024కు సంబంధించి వ్యాధి నియంత్రణ, నివారణ సెంటర్లు (సీడీసీ) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో సంతానోత్పత్తి తగ్గిపోయిన విషయం స్పష్టమైంది. జనాభా భర్తీ రేటు ప్రకారం సగటున ప్రతి మహిళకు 2.1 కంటే ఎక్కువగా పిల్లలు ఉండాల్సిన తరుణంలో.. అమెరికాలో జననాల రేటు 1.6 కంటే తక్కువగా నమోదైందని సీడీసీ వెల్లడించింది. 1960ల్లో యూఎస్‌లో జననాల రేటు సుమారు 3.5గా ఉంది. ఆ తర్వాత నుంచి క్రమంగా క్షీణిస్తూ వస్తోంది. జననాల రేటు తగ్గిపోతోందన్న హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం సంతానోత్పత్తిని పెంచడానికి ఇటీవల చర్యలు చేపట్టింది.

గర్భిణి అనుమానాస్పద మృతి

- భార్య మృతదేహంతో 3 రోజులు ఇంట్లోనే భర్త
- స్థానికులు గమనించడంతో పరారీ

బెంగళూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర పరిధిలోని హెణ్ణూరు థణిసంద్రలో ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహంతో భర్త ఇంట్లోనే మూడు రోజులపాటు గడిపాడు. ఆ ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. దీంతో బుధవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం, ఆయన భార్య సుమన్ ఆ ఇంట్లో నివసించేవారు. శివం పెయింటింగ్ పనులు చేసేవాడు. మూడురోజుల కిందట సుమన(22) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆ రోజు శివం పనుల కోసం బయటకు వెళ్లాడు. భార్య మృతిచెందాక పనులకు వెళ్లాడా, ఆయన వెళ్లాక ఆమె మృతిచెందిందా అన్నది స్పష్టత లేదు. కానీ ఆ మరుసటి రోజు భార్య మృతదేహం వద్దే శివం గడిపినట్టు, అక్కడే మద్యం సేవించి, భోజనం చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. మూడో రోజు బుధవారం ఇంటి నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు ఆ రోజు మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లగా.. శివం ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే వారు హెణ్ణూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సుమన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని, శివం కోసం గాలిస్తున్నారు. సుమన మృతికి కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు.

అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు

న్యూఢిల్లీ, జూలై 24: మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు. నగదు అక్రమ చలామణీ నిరోధక చట్టం కింద 25 మందిని ప్రశ్నించారు. ఆయా కార్యాలయాల నుంచి పలు పత్రాలు, కంప్యూటర్ ఉపకరణాలను (ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌ల వంటివి) స్వాధీనం చేసుకున్నారు. 2017-2019 మధ్య 'ఎస్ బ్యాంకు' అధికారులకు రిలయన్స్ గ్రూపు కంపెనీలు లంచాలు ఇచ్చి.. ఆ బ్యాంకు నుంచి రూ.3000 కోట్ల మేర రుణాలు పొంది, ఆ రుణాలను అక్రమంగా దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఆ రుణాల మంజూరుకు ఎస్‌బ్యాంకు వర్గాలు పలు నిబంధనలను ఉల్లంఘించాయని.. పాత తేదీతో రూపొందించిన రుణ మంజూరు గుర్తింపు పత్రాలను ఉపయోగించాయని.. మంజూరైన రుణాలను రిలయన్స్ గ్రూప్‌లోని పలు ఇతర సంస్థలకు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఆరోపణలు రావడంతో.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) 2022 సెప్టెంబరులో రెండు కేసులు నమోదు చేసింది. ఈ రెండు కేసుల్లోనూ ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు, ఆ బ్యాంకు మాజీ ఎండీ రాణా కపూర్ పేరును సీబీఐ ప్రస్తావించింది. సీబీఐ పెట్టిన రెండు కేసులతోపాటు.. ఈ వ్యవహారానికి సంబంధించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. బ్యాంకులను, షేర్‌హోల్డర్స్‌ను, ఇన్వెస్టర్లను, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజాధనాన్ని దారి మళ్లించడానికి పక్కా ప్రణాళికతో ఈ ఫ్రాడ్‌కు రూపకల్పన చేసినట్టు ఆయా సంస్థలు ఇచ్చిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అప్పట్లో రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు రుణం మంజూరు కావడానికి ముందే.. ఎస్ బ్యాంకు ప్రమోటర్లు 'నగదు (లంచం)' అందుకున్నట్టుగా ఈడీ తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిందని విశ్వసనీయవర్గాల సమాచారం. ఎస్‌బ్యాంకు వద్దే కాదు.. కెనరా బ్యాంకు వద్ద సైతం ఆర్‌కామ్ ఇదే తరహాలో లంచాలిచ్చి రూ.1050 కోట్లకు పైగా రుణాలను పొందిన వైనంపైనా ఈడీ దృష్టి పెట్టినట్టు సమాచారం. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థ బ్యాంకులు జారీ చేసే ఏటీ-1 (అడిషనల్ టైర్-1) బాండ్లలో రూ.2850 కోట్ల దాకా పెట్టుబడి పెట్టిందని.. అందుకు బదులుగా ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని ('క్విడ్ ప్రో కో'గా) ఈడీ భావిస్తున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా.. ఈడీ సోదాలతో తమ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావమూ పడలేదని రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీలు వేర్వేరు ప్రకటనలు చేశాయి. ఈడీ సోదాలకు సంబంధించి మీడియా కథనాల్లో పేర్కొంటున్న ఆరోపణలు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) లేదా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) పదేళ్ల క్రితం జరిపిన లావాదేవీలకు సంబంధించినవని వెల్లడించాయి.

ఇదేం తీర్పు?

- నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



బెంగళూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ మంజూరుచేసిన హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహించింది. 'వివేకాన్ని వాడే హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చిందా.?' అని ఘాటుగా ప్రశ్నించింది. న్యాయ విచక్షణాధికారం తీవ్రంగా దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. బెయిల్ ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. 'ఇలాంటి కేసుల్లో బెయిల్ ఇవ్వవచ్చా? హైకోర్టు చేసిన తప్పునే మేం కూడా చేయదలుచుకోలేదు. బెయిల్ తీర్పును ఇచ్చేముందు విచక్షణాధికారాన్ని కోర్టు ఉపయోగించిందో లేదో పరిశీలించాలని అనుకుంటున్నాం. అందువల్ల పిటిషన్‌పై తొందరపడి తీర్పు ఇవ్వడంగానీ, విడుదలకు లేక శిక్షలకు ఆదేశాలు ఇవ్వడంగానీ చేయబోం" అని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా.. దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చిన తీరును బెంచ్ తప్పుబట్టింది. "ప్రతి బెయిల్ తీర్పును హైకోర్టు ఇలాగే రాస్తుందా? ఈ కేసును హైకోర్టు చూసిన దృష్టి ఎక్కువగా మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. సెషన్స్ కోర్టు జడ్జి అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ, హైకోర్టు న్యాయమూర్తి ఇలాంటి పొరపాటు చేయడమేంటి? ఇంతేనా జడ్జి అవగాహన?. ఇది కుట్ర, హత్యలకు సంబంధించిన కేసు కావడంతో మా స్వరం కొంచెం కటువుగానే ఉంటుంది." అని బెంచ్ తెలిపింది. రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రాగౌడ, ఇతర నిందితులకు గత ఏడాది డిసెంబరు 13న కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా ఈ కేసులో పవిత్ర పాత్రపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. "అంతా మీవల్లే జరిగింది. మీరు అక్కడ లేకపోతే ఏ2 పట్టించుకునేవారుకాదు. ఏ2 స్పందించకపోతే మిగతావారూ పట్టించుకునేవారు కాదు. మొత్తం సమస్యకు మీరే కారణం." అంటూ ఆగ్రహించింది. దీనిపై పవిత్ర తరఫు న్యాయవాది స్పందిస్తూ.. "ఆమెకు (రేణుకాస్వామి నుంచి) అభ్యంతరకర మెజేస్‌లు వచ్చేవి. నేరుగా మాట్లాడిన కాల్ రికార్డులు లేవు. అపహరణ, హత్యతో ఆమెకు సంబంధం ఉన్నట్టు ఆధారాలు లేవు" అని వాదించారు. అయితే, తాము వాదనల లోతుల్లోకి వెళ్లదలుచుకోలేదని బెంచ్ స్పష్టం చేసింది. గార్డులు కిరణ్, పునీత్‌ల వాంగ్మూలాలను హైకోర్టు ఎందుకు తిరస్కరించిందని బెంచ్ నిలదీసింది. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కాల్ డేటా రికార్డులు, లొకేషన్ పిన్‌లు, దుస్తులపై, వాహనంలో దొరికిన డీఎన్ఏ, ఇతర ఆధారాలు వారిద్దరి వాంగ్మూలాలను ధ్రువీకరించాయని వాదించారు. సాక్ష్యాధారాల తీరుపై బెంచ్ పలు ప్రశ్నలు సంధించింది. "నిందితుల నుంచి మీరు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దాడి దృశ్యాలను దానిలో ఎలా బంధించారు?." అని ప్రశ్నించింది. దీనికి లూథ్రా బదులిస్తూ.. దాడి ఫొటోలు ఏ2కు ఫార్వర్డ్ అయ్యాయని, తనను కొట్టవద్దు అని హతుడు వేడుకొంటుండగా తీసిన ఫొటో కూడా అందులో ఉన్నదని తెలపగా, బెంచ్ విస్మయానికి గురయింది. "ఒకవైపు కొడుతున్నారు.. మరోవైపు ఫొటోకు పోజు ఇస్తున్నారు.. నిజంగా నమ్మలేకపోతున్నాం." అని వ్యాఖ్యానించింది. వారు తమ అభిమాన నటుడి కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉండే దర్శన్ అభిమాన సంఘానికి చెందినవారని లూథ్రా వివరించారు. "ఇదో కిరాతక హత్య. సోషల్ మీడియాలో పోస్టు చేశారనే కారణంగా రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి కిరాతకంగా హతమార్చారు. నిందితులు దర్శన్, పవిత్రగౌడ సహా అందరి కండిషన్ బెయిల్‌ను రద్దు చేయాలి" అని ఆయన కోరారు. కాగా, దర్శన్ తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ మరో కేసును వాదించేందుకు వెళ్లడంతో లిఖితపూర్వక వాదనల కోసం వారంరోజుల గడువు ఇస్తున్నామని బెంచ్ తెలిపింది. దీంతో బెయిల్ రద్దు కావచ్చునని నిందితులలో భయం పట్టుకుంది. నిందితులకు వ్యతిరేకంగానే తీర్పు ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. 'డెవిల్' సినిమా షూటింగ్ కోసం నటుడు దర్శన్ థాయ్‌లాండ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

- ఓటర్ల తొలగింపు అబద్ధం: సీఈసీ
- బిహార్‌లో ప్రత్యేక సవరణకు సమర్థన

న్యూఢిల్లీ, జూలై 24: బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయితే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

జడ్జిల నియామకంలో జాప్యంపై విచారణ

- రెండు వారాల తర్వాత చేపట్టనున్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జూలై 24: జడ్జిల నియామకంపై కొలీజియం చేస్తున్న సిఫార్సులను ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుండడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపేందుకు గురువారం సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. రెండు వారాల తరువాత విచారణ చేపడుతామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. ఈ పిటిషన్లను 2023లోనే లిస్టు చేశారని, అనంతరం ఆకస్మికంగా వాటిని జాబితా నుంచి తొలగించారని సీనియర్ న్యాయవాది అరవింద్ దాతర్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

నిరాధార వార్తలు రాస్తే సహించేది లేదు



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్‌కుమార్

- తప్పు చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయండి
- తహసీల్దార్ల సంఘం రాష్ట్ర నేత విక్రమ్‌కుమార్

పోచమ్మమైదాన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బందిపై నిరాధారంగా తప్పుడు వార్తలు ప్రచురిస్తే సహించేది లేదని, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడే వారిపై చట్టరీత్యా ఫిర్యాదు చేస్తామని తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్‌కుమార్ హెచ్చరించారు. వరంగల్‌లోని ఐఎంఏ హాల్‌లో గురువారం ఉమ్మడి జిల్లాలోని పలువురు తహసీల్దార్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఓ పీడీఎఫ్ పత్రిక నిర్వాహకులు తనపై తప్పుడు వార్తలు ప్రచురించి మానసిన వేదనకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు వార్తలు రాసి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడినందునే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలో ఎలాంటి అవినీతి జరిగినా అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఎవరైనా దళారులుగా వ్యవహరిస్తూ ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు, తహసీల్దార్లు తప్పు చేస్తే నేరుగా జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. తప్పుడు వార్తలు రాసి అధికారులను బద్నాం చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బండి నాగేశ్వర్‌రావు, రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్, హసన్‌పర్తి తహసీల్దార్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు రంజిత్, నాగేంద్రప్రసాద్, సుమన్, రెవెన్యూ అధికారులు దినకర్, కృష్ణస్వామి, అవినాశ్, కీర్తన్, రమ్య తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డ బ్యారేజీ వద్ద సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణులతో ఇరిగేషన్ అధికారులు

మేడిగడ్డ బ్యారేజీ వద్ద మరోమారు పరీక్షలు

ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం పరిశీలన

మహదేవపూర్ రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీ వద్ద మరోమారు పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. అందుకోసం ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పూణెకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణులు ఈ పరీక్షలను చేపట్టనున్నారు.

టీమ్ లీడర్ శరబ్‌జిత్ సింగ్ ఆధ్వర్యంలోని నలుగురు సభ్యులు గురువారం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) ఇటీవల తుది నివేదికను విడుదల చేసింది. అందులో పేర్కొన్న టెస్టులను నిర్వహించేందుకు ఈ బృందం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

అన్నారం, సుందిళ్లలోనూ టెస్టులు

ఎన్‌డీఎస్ఏ సూచించిన విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-1లో ఉన్న మేడిగడ్డ బ్యారేజీ సహా అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ పరీక్షలు నిర్వహించనున్నారు. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన ఏడో బ్లాక్‌తో పాటు మిగతా వాటిలోనూ సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం పరీక్షలు చేపట్టనుంది. నది గర్భంతో పాటు బ్యారేజీ ఎగువ, దిగువ ప్రవాహాల్లోనూ ఈ బృందం పరీక్షలు చేయనుంది. బ్యారేజీ ప్రాంతంలో సాయిల్ (మట్టి), కాంక్రీట్ టెస్టులతో పాటు వివిధ రకాల పరీక్షలను ఈ నిపుణుల బృందం నిర్వహించనుంది. ప్రస్తుతం మూడు బ్యారేజీల వద్ద వరద ప్రవాహం కొనసాగుతుంది. నీటితో సంబంధం లేకుండా టెస్టులను తొలుత నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

నది గర్భంలో నిర్వహించే టెస్టులను అక్టోబరుకు ముందు, తర్వాత బ్యారేజీ పైభాగంలో నిర్వహించే కాంక్రీటు తదితర టెస్టులతో పాటు నమూనాలను పూణెలోని ల్యాబ్‌లోకి తీసుకెళ్లి పరీక్షించనున్నారు. మంగళవారం సుందిళ్ల, బుధవారం అన్నారం, గురువారం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన బృందం అదేరోజు సాయంత్రం తిరిగి పూణె బయల్దేరి వెళ్లిపోయారు. గురువారం మేడిగడ్డ బ్యారేజీకి వచ్చిన సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందంతో ఈఈ తిరుపతిరావు, డీఈఈలు సురేష్, భీమ్‌రాజు, ఏఈఈలు, సిబ్బంది ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేసిన రైతు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధిత రైతులు



ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేసి ఉన్న దృశ్యం



న్యాయం చేయాలని కోరుతున్న బాధిత రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నెమలిగొండలో ఇతర రైతులకు విద్యుత్ సరఫరా కాకుండా గ్రామానికి చెందిన రైతు పెద్దపూండ్ర రవీందర్‌రెడ్డి తన చేనులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు గురువారం తాళం వేశాడు. దీంతో మిగతా రైతులు తమకు న్యాయం చేయాలంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధిత రైతులు మాట్లాడుతూ 50ఏళ్ల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కాగా, దానికి అనుసంధానంగా మరో ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు జరిగిందన్నారు. తన స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసి వేయాలని పైపులను పగుల గొట్టడం, గడ్డె కింద మట్టిని తొలగించడంతో పాటు, ఇష్టం వచ్చినప్పుడల్లా ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్ చేస్తూ బావులు, బోర్లకు విద్యుత్ సరఫరా రాకుండా చేస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో బాధిత రైతులు ఎల్లా రెడ్డి, సారల్ రెడ్డి, సంపత్‌రెడ్డి, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, వాసు దేవ రెడ్డి, అశోక్ రెడ్డి, రమేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ఉజ్వల భవిష్యత్తు

రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రతీ విద్యార్థి ఇంగ్లిష్‌లో ధారాళంగా మాట్లాడడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు పీఎల్ విశ్వేశ్వర్‌రావు, డాక్టర్ చారగొండ వెంకటేష్ తెలిపారు. గురువారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఛాగల్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, టీచర్ల డైరీ, పాఠ్య ప్రణాళిక, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం సక్రమంగా అందిస్తున్నరా ? పరిశుభ్రత పాటిస్తున్నరా ? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీచర్లు కె. ప్రకాశం, చిదురాల వేణు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న విద్యా కమిషన్ సభ్యులు

తెలంగాణ పార్లమెంటరీ బృందంలో ఎంపీ కావ్య

బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కూడగట్టే యత్నం



ఖర్గే, రాహుల్‌ను కలిసిన తెలంగాణ పార్లమెంటరీ బృందంలో ఎంపీ కావ్య

హనుమకొండ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోసం ఢిల్లీలో ప్రయత్నాలు జరుపుతున్న తెలంగాణ పార్లమెంటరీ బృందంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య ఉన్నారు. బిల్లుకు దేశవ్యాప్తంగా మద్దతును సమీకరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీలో విస్తృతస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఇండియా కూటమి మిత్రపక్షాల ఎంపీల మద్దతును పొందేందుకు ఏర్పాటుచేసిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు ముందు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను పార్లమెంటరీ పక్షనేత రాహుల్ గాంధీని, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో తెలంగాణ ఎంపీల బృందంలో ఒకరుగా కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లుపై పార్లమెంట్‌లో సహకరించాలని వారు నేతలను కోరారు.

నాగర్‌కర్నూల్ కలెక్టర్‌కు మాతృ వియోగం



సంతోష్‌నాయక్‌ను పరామర్శిస్తున్న రిజ్వాన్ బాషా

- అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి
- జనగామ జిల్లా సూరారంలో అంత్యక్రియలు

జఫర్‌గడ్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌నాయక్‌కు మాతృ వియోగం కలిగింది. సంతోష్‌నాయక్ తల్లిదండ్రులు హరిలాల్-శాంతమ్మ జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం సూరారంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం రాత్రి శాంతమ్మ (58)కు ఛాతీలో నొప్పి వచ్చింది. చికిత్స కోసం ఆమెను వెంటనే హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.



శాంతమ్మ (ఫైల్)

చికిత్స పొందుతూ ఆమె గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. హరిలాల్ - శాంతమ్మకు ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడైన సంతోష్‌కుమార్ నాగర్‌కర్నూల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మధ్యాహ్నం సూరారంలో అంత్యక్రియలు నిర్వహించారు.

నివాళులర్పించిన కలెక్టర్, మాజీ ఎమ్మెల్యేలు

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా, ఆర్డీవో వెంకన్ననాయక్ శాంతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించి సంతోష్‌నాయక్‌ను పరామర్శించారు. అలాగే మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, తాటికొండ రాజయ్య, పలువురు అధికారులు, నాయకులు, గ్రామస్థులు శాంతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించారు.

వికసించిన బ్రహ్మ కమలం



జనగామ కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): హిమాలయాల్లో మాత్రమే కనిపించే బ్రహ్మకమలం పుష్పం జనగామలో వికసించింది. జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో రామగిరి శ్రీనివాసులు- రమాదేవి దంపతుల ఇంటిలో గురువారం పుష్పం కనిపించింది. లక్ష్మీదేవి, సరస్వతి దేవికి నివాసంగా భావించే బ్రహ్మకమలం మొక్కను ఇంట్లో పెంచడం అదృష్టంగా భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం ఈ పుష్ప సృష్టికర్త బ్రహ్మదేవుడితో సంబంధం కలిగి ఉంది. రాత్రి సమయంలో మాత్రమే పూసే ఈ పుష్పాన్ని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి మాలగా వేసి పూజలు చేశారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శివకుమార్

హసన్‌పర్తి, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలని 66వ డివిజన్ కార్పొరేటర్ జి. శివకుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మారం తిరుపతి అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల పేర్లు సేకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రేణుకుంట్ల సునిత, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి చల్లగొండ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గుర్రాల చంద్రమౌళి, చకిలం రాజేశ్వర్‌రావు, జీల సురేష్‌యాదవ్, 28వ బూత్ అధ్యక్షులు కందుకూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్నేహ శబరీష్

భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

• కలెక్టర్ స్నేహ శబరీష్ • ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష

హనుమకొండ కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూభారతి దరఖాస్తులకు ఆన్‌లైన్‌లో నోటీసులు అందించాలన్నారు. భూభారతి దరఖాస్తులను 100శాతం డేటా ఎంట్రీ చేయాలన్నారు. గ్రామాల వారీగా దరఖాస్తుదారులకు నోటీసులు జారీచేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్.. పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్ర లబ్ధిదారులకు అందించే సేవలను ప్రణాళికబద్ధంగా అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను తరచూ పరిశీలించాలన్నారు. గర్భిణులు కేంద్రాలకు వస్తున్నారా? లేదా? అని వివరాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి జయంతి, సీడీపీవోలు విశ్వజ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సంస్కరణలకు కృషి

(5వ పేజీ తరువాయి)

ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, మమత మాట్లాడుతూ.. దోస్త్ అడ్మిషన్లను సరళీకృతం చేయాలని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాలకు వందేళ్లు నిండుతున్న దృష్ట్యా నూతన భవనాలకు నిధులు ఇప్పించాలని కోరారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులను సక్రమంగా ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. మహబూబాబాద్, జనగామ పీజీ సెంటర్లను బలోపేతం చేయాలని అన్నారు. విభాగాధిపతులు స్వర్ణలత, మేఘనరావు, సంగాని మల్లేశ్వర్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులకు లైఫ్‌స్కిల్స్‌ను పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణలు ఇప్పించాలని, నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని విన్నవించారు.

వర్సిటీ రెగ్యులర్ పోస్టుల్లో కోత

యూనివర్సిటీలో రెగ్యులర్ నాన్ టీచింగ్ పోస్టుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని కేయూ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు ఎన్.సుజాత ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్లకు మాదిరిగా తమకు ప్రమోషన్లు కల్పించాలని, ఆర్థిక ప్రయోజనాలను ఇప్పించాలని అన్నారు. విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా వర్సిటీలో డీఆర్‌లు, ఏఆర్‌లు, ఇతర బోధనేతర ఉద్యోగులను నియామించాలని డిమాండ్ చేశారు.

ఎన్జీవోస్ సంఘం జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి మాట్లాడుతూ.. వర్సిటీలో ఎన్జీవోస్ పోస్టులలో కోత పెడుతున్నారని, కేయూ ఏర్పడినప్పటి పోస్టులు తప్ప మళ్లీ నూతనంగా పోస్టులను మంజూరు చేయలేదని అన్నారు. బోధనేతర ఉద్యోగులకు ప్రమోషన్లు, ఇతర సదుపాయాలను కల్పించాలని అన్నారు. టెక్నికల్ అసోషియేషన్ అధ్యక్షుడు పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. వర్సిటీల అటానమస్‌ను కాపాడాలని, వీసీ అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం మంచిది కాదని అన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బొక్క మొగిలి మాట్లాడుతూ.. తమకు పీఆర్‌సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు కల్పించాలని అన్నారు. కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగుల సంఘం నుంచి పి.విష్ణువర్ధన్, సురేశ్‌లు మాట్లాడారు. తమను రెగ్యులర్/టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని, తమ జీతాలను పెంచాలని విన్నవించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నుంచి ఈ.శోభన్‌కుమార్ మాట్లాడారు. తాము రెగ్యులర్ నాన్‌టీచింగ్‌కు మాదిరిగా ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ జీతాలు తక్కువగా ఉన్నాయని అన్నారు.

కేయూ హాస్టల్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్‌పీ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్స్ సరిగాలేవన్నారు. నూతనంగా కొత్త హాస్టల్స్‌తో పాటు డైనింగ్ హాల్‌ను నిర్మిస్తామన్నారు. పద్మాక్షి హాస్టల్‌లో విద్యార్థులు సరైన సౌకర్యాలు, మౌలిక వసతుల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమిషన్ దృష్టికి తెచ్చారు. నిధులను సమకూర్చినట్లయితే కొత్త భవనాలను నిర్మింస్తామని కోరారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ మాట్లాడుతూ.. పరీక్షల విభాగం పనితీరును కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులకు విన్నవించారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ పాలక మండలి సభ్యులు ప్రొఫెసర్ బి.సురేశ్ లాల్, ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, చిర్రా రాజుగౌడ్, వర్సిటీ ప్రొఫెసర్లు సవితా జ్యోత్స్న, సౌజన్య, తిరుమలదేవి, పద్మజ, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ నిరంజన్, రాజనీతిశాస్త్ర విభాగాధిపతి సంకినేని వెంకట్, తెలుగు విభాగాధిపతి మామిడి లింగయ్య, ఎన్జీవోఎస్ సంఘం అధ్యక్షుడు బి.నవీన్‌కుమార్, తాటి దామోదర్, సతీశ్‌కుమార్, మంద వీరాస్వామి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగ సర్టిఫికెట్లను పట్టుకుంటున్నారా ?

కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు

పరీక్షల విభాగం పనితీరుపై కేయూ పరీక్షల నియంత్రణాధికారి మాట్లాడుతుండగా విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు ఆసక్తికరమైన ప్రశ్నలను అడిగారు. పరీక్షల విభాగంలో దొంగ సర్టిఫికెట్లను పట్టుకుని గుర్తించారా? అని ప్రశ్నించారు. దీనికి పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ స్పందిస్తూ 'పట్టుకుంటున్నాం..' అని బదులిచ్చారు. పట్టుకుని ఏం చేస్తున్నారని ప్రశ్నించగా పోలీసులకు అప్పగించి కేసులు పెడుతున్నామని అన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

» కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

» పలు సేవా కార్యక్రమాల నిర్వహణ

కాజీపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కాజీపేట చౌరస్తాలో గురువారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హాజరై కేక్ కట్‌చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమిడి బొడ్రాయి వద్ద జరిగిన వేడుకల్లో రైతు సమన్వయ కమిటీ మాజీ సభ్యుడు సుంచు కృష్ణ హాజరై కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫాతిమానగర్‌లోని హౌస్ ఆఫ్ జాయ్‌లో కేక్ కట్ చేశారు. అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● హసన్‌పర్తి: హసన్‌పర్తి బస్టాండులో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి కందుకూరి చంద్రమోహన్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేయూలో స్టడీ మెటీరియల్ అందజేత

● **కేయూ క్యాంపస్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం కేయూలో బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా విద్యార్థులకు స్టడీ మెటీరియళ్లను ఉచితంగా అందజేశారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ అధ్యక్షుడు ప్రశాంత్, మాచర్ల శరత్‌చంద్ర, జెట్టి రాజేందర్‌లు మాట్లాడారు.

● **మడికొండ:** మడికొండ చౌరస్తాలో 64వ డివిజన కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి ఆధ్వర్యంలో గురువారం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ రాధికారెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అంతకు ముందు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుడ్లు, పండ్లు పంపిణీ చేశారు.



మడికొండలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రాధికారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఇస్తున్న బి. ప్రశాంత్ తదితరులు

పోరాటాలతోనే పేదల సమస్యలు పరిష్కారం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. శ్రీనివాస్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

న్యూ శాయంపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎర్రజెండా పోరాటాలతోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం వివిధ పార్టీలకు చెందిన 100 కుటుంబాలు సీపీఐ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం సీపీఐ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. నిరుపేదలైన గుడిసె వాసులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల పట్టాల కోసం సీపీఐ అలుపెరగని పోరాటలు చేస్తుందన్నారు. హనుమకొండ నగరంలో కట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిరుపేదలైన గుడిసె వాసులకు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఐలో చేరిన వారిలో ఎర్ర చంద్రమౌళి, లింగాల ఇమ్మానియల్, డక్క ప్రభాకర్, బుర్రి విజయ్‌కుమార్, కంకణాల దేవేందర్, గాజుల జగన్నాథ్, పెండాల రవికుమార్, గాజుల సంపత్, గాజె కుమారస్వామి, పరశురాం, రజిన్‌కుమార్, ఎర్ర రూప, స్వరూప, సమ్మక్క ఉన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్‌ఏ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దేల ఎల్లేష్, జిల్లా నాయకులు ఏదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, కొట్టేపాక రవి, వేల్పుల సారంగపాణి, గుంటి రాజేందర్, మాలోత్ శంకర్ తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని బాలుడి మృతదేహం లభ్యం

కాజీపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని బాలుడి మృతదేహాన్ని గురువారం రైల్వే పోలీసులు కనుగొన్నారు. స్టేషన్ సమీపంలోని క్లీనింగ్ యార్డు వద్ద హడాప్స్ ఎక్స్‌ప్రెస్ వెనుక జనరల్ బోగీలో సుమారు 12 ఏళ్ల వయస్సు గల బాలుడు మృతి చెంది ఉన్నాడు. బాలుడి మెడలో పంచరంగుల దారానికి తాయెత్తు కలిగి ఉంది. ఎడమ మోకాలుకు పుట్టు మచ్చ ఉంది. అలాగే రెండు కాళ్ల మడమలకు రెండు నల్లదారాలు కట్టి ఉన్నాయి. బాలుడి ఆచూకీ తెలిసిన వారు ఈ 87126 58609, 87125 76424 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయాలని రైల్వే పోలీసులు కోరారు.



గుర్తు తెలియని బాలుడి మృతదేహం

హసన్‌పర్తి విద్యార్థినికి బాసర ఐఐటీలో సీటు

హసన్‌పర్తి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): హసన్‌పర్తి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్.హస్యశ్రీసాయికి బాసర ఐఐటీలో సీటు లభించినట్లు హెచ్ఎం సుమాదేవి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి అత్యధిక మార్కులు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినికి హెచ్ఎం, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుజన్ తేజ

అటల్ టింకరింగ్ ల్యాబ్స్ నిర్వహణపై శిక్షణ

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు 12 పీఎం పాఠశాలలకు ఆమోదం పొందాయని అకడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్‌తేజ తెలిపారు. గురువారం నరేంద్రనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పాఠశాలలకు రూ.10లక్షల విలువైన పరికరాలు ప్రభుత్వం ద్వారా అందాయని, ఈ వీక్షణ ద్వారా పరికరాల ఇన్‌స్టాలేషన్ చేసే విధానాన్ని రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ చేత శిక్షణార్థులకు తెలియజేస్తామని తెలిపారు. రెండు రోజులపాటు శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా మీమీ పాఠశాలలోని ల్యాబ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారి జయంతి

హసన్‌పర్తి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి చౌడేశ్వరి ఆలయంలో గురువారం దేవాంగ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆషాఢ బహుళ అమావాస్య సందర్భంగా గణపతి నందీశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి, చౌడేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని అన్ని రకాల కూరగాయలు, పుష్పాలతో శాకంబరిగా అలంకరించి పూజలు చేశారు.



శాకంబరి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు

90 రోజుల జాతీయ మధ్యవర్తిత్వ డ్రైవ్

» పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి అవకాశం

» సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్‌పాండే

వరంగల్ లీగల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 90రోజుల జాతీయ మధ్యవర్తిత్వ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి కం హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన జారీ చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 22 నుంచి ప్రారంభమైందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని ఆమె అన్నారు. రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. వీటిలో రోడ్డు ప్రమాద క్లెయిమ్ కేసులు, గృహ హింస కేసులు, చెక్ బౌన్స్, వ్యాపార వివిధాల కేసు, సర్వీస్ మ్యాటర్స్, క్రిమినల్ కాంపౌండబల్ కేసులు, భూ సేకరణ కేసులు అలాగే ఇతర సివిల్ కేసులు పరిష్కరిస్తారని న్యాయమూర్తి అన్నారు.

బిల్డ్‌నౌ సాఫ్ట్‌వేర్‌తో అనేక ఇబ్బందులు

» సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

» క్రెడాయ్‌కి లైసెన్స్‌డ్ సర్వేయర్లు నివేదన



సమావేశంలో పాల్గొన్న క్రెడాయ్ ప్రతినిధులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు

హనుమకొండ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బిల్డ్ నౌ సాఫ్ట్‌వేర్‌తో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, మున్సిపల్ సర్వేయర్లు క్రెడాయ్‌కి నివేదించుకున్నారు. గురువారం హనుమకొండ కేయూ జంక్షన్‌లోని క్రెడాయ్ వరంగల్ చాప్టర్ కార్యవర్గ కమిటీతో లైసెన్స్‌డ్ సర్వేయర్లు సమావేశం అయ్యాయి. బిల్డ్‌నౌ సాఫ్ట్‌వేర్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను లైసెన్స్‌డ్ సర్వేయర్లు కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చారు. వీటి పరిష్కారానికి క్రెడాయ్ వరంగల్ శాఖ సహకారాన్ని అభ్యర్థించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిటీ బిల్డ్‌నౌ సాఫ్ట్‌వేర్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందును ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ద్వారా వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా త్వరలోనే వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యుఎంసీ) కమిషనర్‌ను, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అధికారులను కలిసి సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతూ వినతి పత్రాన్ని సమర్పిస్తామని తెలిపారు. బిల్డ్‌నౌ సాఫ్ట్‌వేర్ వల్ల లైసెన్సుడు సర్వేయర్లు పడుతున్న ఇబ్బందులను క్రెడాయ్ రాష్ట్రకార్యవర్గం దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారం, సలహాలు, సూచనలు కూడా తీసుకుంటామని కమిటీ తెలిపింది.

ఈ సమావేశంలో క్రెడాయ్ వరంగల్ శాఖ పక్షాన ఛైర్మన్ ఎ.తిరుపతి రెడ్డి, అధ్యక్షుడు నాయిని అమరేందర్‌రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ కండి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.రవీందర్ రెడ్డి, ఎల్.రజనీకాంత్ రెడ్డి, జి.రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమర్, నిర్వాహక కార్యదర్శి ఎం.రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు ఎ.వెంకట మల్లారెడ్డి, ఎ.కొండా రెడ్డి, ఎ. నాగరాజు, కోశాధికారి వరుణ్‌కుమార్ అగర్వాల్, యూత్ వింగ్ కన్వీనర్ సీహెచ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు. లైసెన్సు సర్వేయర్ల పక్షాన లైసెన్సుడు సర్వేయర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రఘుతో పాటు కార్యవర్గ సభ్యులు గోరంటల జగదీష్, గుర్రం శ్రీను, చింత రంజిత్, సుల్తాన్, షరీఫ్, సుజాత్‌అలీ, పూర్ణానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : హన్మకొండ

Hanamkonda ACO - 9985410935,
Hasanparthy SR - 9059882000,
Hanamkonda - 9704361601
Parkal SR- 7396327489,
Kazipet SR - 8519926489 ACM - 9985411664

వర్సిటీలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

» పేదల వర్సిటీ కేయూను కాపాడండి..

» రాష్ట్ర విద్యా కమిషన్ ఎదుట విద్యార్థి సంఘాల నేతలు

కేయూ క్యాంపస్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పేదల వర్సిటీగా పేరొందిన కాకతీయ యూనివర్సిటీని కాపాడండి అంటూ కేయూ విద్యార్థి సంఘాల నేతలు, అధ్యాపకుల సంఘం బాధ్యులు, ప్రజా సంఘాలు, బోధనేతర ఉద్యోగులు రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, వెంకటేశ్‌లకు స్పష్టం చేశారు. గురువారం కేయూలో పర్యటించిన కమిషన్.. వర్సిటీ పరిపాలన భవనంలోని సెనెట్‌హాల్‌లో సమావేశమయ్యారు. మొదట విద్యార్థి సంఘాల నేతలకు సమావేశంలో మాట్లాడేందుకు అవకాశం కల్పించారు. రాజనీతిశాస్త్ర విభాగం స్కాలర్ కళ్లపల్లి ప్రశాత్ మాట్లాడుతూ.. పీహెచ్‌డీ ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫెలోషిప్‌లు ఇప్పించాలని, వర్సిటీలో పరిశోధనకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. డాక్టర్ సుత్రాపు అనిల్ మాట్లాడుతూ.. వర్సిటీ స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, దూరవిద్య కేంద్రంలో కోర్సులను అందరికీ అందుబాటులోకి తేవాలన్నారు. వర్సిటీలో పార్టుటైమ్ నోటిఫికేషన్‌ను ఇప్పించాలన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కాలర్, ఎన్ఎస్‌యూఐ నేత మహ్మద్ పాషా మాట్లాడుతూ.. కేయూలో ఆక్రమణకు గురైన ఖాళీ స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మించాలని అన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. వర్సిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, నిధులు ఇప్పించాలని అన్నారు. ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రిలు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో వర్సిటీ అవసరాలరీత్యా భూములను కాపాడాలని అన్నారు. యంగ్ ఇండియా స్కూల్‌ను స్వాగతిస్తున్నామని, మరొకచోట నిర్మిస్తే బాగుంటుందని అన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ.. వర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పీజీతో పాటు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఫీజులను తగ్గించాలని అన్నారు. ఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి మాట్లాడుతూ.. ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, టెక్నాలజీని అందించాలని అన్నారు. అకూట్ అధ్యక్షుడు ప్రొఫెసర్ బైరు వెంకట్రామిరెడ్డి, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, ఇతర ఉద్యోగుల సంఘాల నేతలు వినతిపత్రాలను అందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, స్వేరోస్ రాష్ట్ర నేత ఎల్తూరి సాయికుమార్, కమ్మరపల్లి శివ, పోలబోయిన రాజు, ఉప్పుల శివ తదితరులు పాల్గొన్నారు.



విద్యా కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ ఆకునూరి మురళికి వినతిపత్రం ఇస్తున్న ఎన్జీవోస్ నేతలు నవీన్‌కుమార్, తిరుపతి తదితరులు

గీతాసారం

పత్రం, పుష్పం, ఫలం, తోయం

'మరింత అభివృద్ధి చెందాలి, రక్షణతో, భద్రతతో ఉండాలి' అనే కోరికను మనం వదిలేస్తే... మనల్ని, మన కుటుంబాలను, మన సంస్థలను ఎవరు చూసుకుంటారు?... కోరికలను వదులుకోవాలని ఎవరైనా బోధించినప్పుడు మనలో



సాధారణంగా కలిగే భయం ఇది. ఇది సహజంగా, తార్కికంగా కనిపిస్తుంది. తన భక్తులు ఇలాంటి భయాన్ని అధిగమించడం కోసం నిశ్చల చిత్తంతో తనను ధ్యానించేవారి యోగక్షేమాలను తనే వహిస్తానని (యోగ క్షేమమ్ వహామ్యహమ్) శ్రీ కృష్ణుడు హామీ ఇచ్చాడు.

ఇక్కడ 'యోగం' అంటే కలయిక. ఎవరైతే నిశ్చలమైన బుద్ధితో భగవంతుడితో ఐక్యత సాధిస్తారో... వారి ఎదుగుదలకు, సంక్షేమానికి హామీ, అన్నిటికన్నా శక్తివంతుడైన భగవంతుడి కృప లభిస్తుంది.

"గ్రహ దేవతలను పూజించేవారు... వారిని చేరుకుంటారు. పితృదేవతలను ఆరాధించేవారు వారి దగ్గరకు వెళ్తారు, భూతప్రేతాల్ని అర్చించేవారు అలాంటి వాటిలోనే పుడతారు" అని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు. అంటే కోరికలు తీర్చుకోవడానికి చాలామంది వివిధ దేవతలను ఆశ్రయిస్తారు. కానీ కోరికలు వదులుకున్నవారు ఆయనను చేరుకుంటారు. వారి శ్రేయస్సును ఆయన నిర్ధారిస్తాడు.

కాగా 'శ్రద్ధ' అనేది భగవద్గీత సారాంశం. భగవదారాధనలో శ్రద్ధ ప్రధానమని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. ఆకులు, పువ్వులు, ఫలాలు, ఆఖరికి నీరైనా సరే (పత్రం, పుష్పం, ఫలం తోయం) ... పూర్తి భక్తి భావంతో, శ్రద్ధతో సమర్పిస్తే... వాటిని తాను ఆనందంగా స్వీకరిస్తానని చెప్పాడు. కాబట్టి భగవంతుడి ప్రసన్నతను పొందడానికి వేరే దేనికోసం వెతకాల్సిన అవసరం లేదు. మన చుట్టూ సులువుగా లభించే మామూలు వస్తువులను భక్తిగా సమర్పిస్తే చాలు.



కె.శివప్రసాద్

హరి-హరుడు ఒకరేనా?

హరుడు ఎవరు? హరి ఎవరు? వీరిద్దరూ ఒకప్పుడు ఒకటేనా? ఈ ప్రశ్న చాలా మందికి ఆశ్చర్యం కలిగించవచ్చు. కానీ సుమారు 1200 ఏళ్ల క్రితం మన దేశాన్ని రాష్ట్రకూటులు పాలిస్తున్న సమయంలో - 'హరహరి మతం' అనేది ఒకటి దక్షిణ భారత దేశంలో పరిఢవిల్లింది. ఈ మతానికి చెందిన వారు ఆ ఇద్దరినీ సమానంగా కొలిచేవారు. వీరి దృష్టిలో హరి మన జీవితానికి ఆనందాన్ని ఇచ్చేవాడు. ఈ ప్రపంచంలో మనం ఆనందంగా ఎలా జీవించాలో చెప్పేవాడు. హరికి జీవిత భాగస్వామి ఉంది. కానీ కొన్ని కోణాలలో అతను సాధువు. హరుడు దీనికి పూర్తి వ్యతిరేకం. జీవితంలో మనకు ఎదురయ్యే కష్టాలన్నింటినీ తీర్చేవాడు శివుడు. ఏదైనా పెద్ద కష్టం వచ్చినా దానిని తనలోనే దాచుకోగలిగిన సమర్థుడు. కానీ అతను ప్రపంచమంతా తిరిగే జంగమ సాధువు. మనుషులకు దూరంగా సంచరిస్తూ ఉంటాడు. హరుడికి కూడా జీవిత భాగస్వామి ఉంది. అంటే అతను జంగమ సాధువైన సంసారి.



ఈ రెండు వైరుధ్యాలు ఒక చోటకు చేరినప్పుడే ఒక సంపూర్ణ దైవం ఏర్పడుతుంది. వీరిద్దరూ ఒకే నాణానికి ఉన్న రెండు పార్శ్వాల వంటివారు. రాష్ట్రకూటుల కాలంలో.... దక్షిణ భారత దేశంలో ఈ సిద్ధాంతాన్ని అనుసరించేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వియత్నాం, కంబోడియా మొదలైన దేశాలలో విస్తృత ప్రచారంలోకి వచ్చింది. ఆ తరువాతి కాలంలో - హరి, హరుల కోసం ప్రత్యేకమైన శాఖలు ఏర్పడ్డాయి. ఈ మతానికి చెందిన వారు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేకమైన పూజలేవీ నిర్వహించేవారు కారు. కాలక్రమేణా ఈ మతానికి ప్రాముఖ్యత తగ్గిపోయింది. అయితే ఈ రోజుకూ హరహరులను సమానంగా పూజించేవారు కొందరు మనకు అక్కడక్కడా కనిపిస్తూ ఉంటారు.

విశేషం



ఏ మహిళ దోసిట శనగల మూటను పలకరించినా, పాదాలకు రాసుకున్న పసుపును పరామర్శించినా, శిరసు మీద అక్షతలను చూసి విశేషమేమిటని అడిగినా, ముంజేతి చేమంతి పూలతోరాన్ని ముచ్చటగా మాట్లాడించినా, అన్నిటికన్నా ముందుగా కొత్త పట్టుచీరల పెళపెళలను విన్నా, కొత్త బంగారు నగల తళతళలను కన్నా, తల పైకెత్తినప్పుడు... 'ఎప్పుడు కురుస్తానో నాకే తెలియదం'టూ నల్లని రూపంతో, ఫెళఫెళ గర్జన ధ్వనులతో కనిపిస్తున్న మేఘాలను చూసినా... 'ఇంకేముంది? ఇది శ్రావణం సుమా!' అని అర్థమైపోతుంది. ఇదంతా అత్యంత మనోహరం కదూ!

సర్వ శుభప్రదం...శ్రావణం

నేటినుంచి శ్రావణమాసం

మంగళగౌరీ వ్రతం ఎందుకంటే...

శ్రావణ మాసం వ్రతాల మాసం. విశేషమేమిటంటే... శ్రీమహాలక్ష్మికి ప్రీతికరమైన శ్రావణ మాసంలో మంగళగౌరికి కూడా సముచిత స్థానం ఉంటుంది. ఈ మాసంలో వచ్చే ప్రతి మంగళవారం ఆరాధించేది గౌరీ దేవినే. హిమవంతుని పుత్రిక అయిన శైలజ... వర్షంలో తడుస్తూ, ఎండలో ఎండుతూ, చలికి గడ్డకట్టుకుపోతూ ఉన్నా చలించకుండా తపస్సు చేసింది. దానితో ఆమె శరీరం గౌర వర్ణానికి (ఎండిపోయిన లేత పసుపుపచ్చ దర్భ గడ్డి రంగులోకి) మారింది. అందుకే ఆమె 'గౌరి' అయింది. శంకరుణ్ణి తన భర్తగా (పినాక పాణిం పతిమాప్తు మిచ్ఛతి) భావించి, చివరకు ఆ మంగళకరమైన లక్ష్యాన్ని సాధించింది కాబట్టి ఆమెను "మంగళ గౌరి' అని పిలుస్తాం. ఆ గౌరి తన కోరికను నెరవేర్చుకొని, కాబోయే భర్తను తన వద్దకు రప్పించుకొని, తన మాట వినేలా ఏ విధంగా చేసుకుందో... అటువంటి శక్తిని తనకు ఇవ్వాలని ప్రార్థించడానికి, ఆ శక్తిని పొందడానికి వివాహంలో ప్రతి వధువుతో గౌరీ పూజ చేయిస్తారు. అంటే మంగళగౌరీ వ్రతం అనేది భార్యాభర్తల మధ్య అన్యోన్యత సిద్ధించడం కోసం చేసేది. ఆ గౌరీదేవి శంకరుణ్ణి వివాహం చేసుకున్నాక పార్వతిగా లోక ప్రసిద్ధురాలయింది. విఘ్నాలను నివారించగల శక్తి ఉన్న గణపతి, సంతానాన్ని ప్రసాదించి, సర్ప దోషాన్ని పోగొట్టగలిగే శక్తి ఉన్న కుమార స్వామి ఆమె సంతానం. కాబట్టి... మంగళ గౌరీ వ్రతం ఆచరించడం అన్యోన్య దాంపత్యం కోసం, విఘ్ననాశనం కోసం, సంతాన ప్రాప్తికోసం,



కోరిన వరాలిచ్చే పూజ...

శ్రావణమాసంలో మహిళలు అత్యంత శ్రద్ధాభక్తులతో చేసుకొనేది వరలక్ష్మీ వ్రతం. చిత్తడి చిత్తడిగా ఉండే వర్షాకాలంలో ఈ వ్రతాన్ని నిర్దేశించడానికి కారణం... వర్షానికి తడిసి భూమినుంచి వచ్చే పంటే గొప్ప ధనం అని చెప్పడానికే. అలాగే... మహా ధనవంతురాలికి, సంతానం లేక తపన పడుతున్న వారికి, అత్తమామలతో సఖ్యత లేని వారికి, అనారోగ్యంతో, ఇతర సమస్యలతో తల్లడిల్లుతున్నవారికి ధనం ఇస్తే ప్రయోజనం ఉంటుందా? అది చెరువుకు జలదానం చేసినట్టే కదా! కాబట్టి తాను సంపదకు సంకేతం అయినప్పటికీ... ఎవరైతే తనను పూజించి, తనకు ఏ లోపం ఉందో ఆ లోపం తీరడం కోసం దేన్ని వరంగా (వృణుతే ఇతి) కోరుతారో దాన్ని ఇస్తానంది శ్రీమహాలక్ష్మి. ఆ విధంగా తనను వరలక్ష్మిగా, తన పూజను వరలక్ష్మీ పూజగా స్థిరపరుచు కుంది. ఆమెతో పాటు మంగళగౌరిని కూడా ఈ నెలరోజులూ ఆరాధించాలనే నిర్దేశానికి కారణం... శివుని పత్ని అయిన గౌరికి, విష్ణు పత్ని అయిన తనకు, అలాగే శివకేశవులకు ఎలాంటి భేదం లేదని దృఢంగా ప్రకటించడానికే.

ఆరోగ్య సూత్రాలు ఎన్నెన్నో...

మంగళ గౌరీ వ్రతం చేసినప్పుడు... బియ్యపు పిండి, బెల్లం కలిపిన కుందెను చేసి, దాని నిండా ఆవు నెయ్యి పోసి, పత్తితో చేసిన వత్తిని వేసి వెలిగించి... వ్రత కథ చదువుతారు. కథ పూర్తయ్యేసరికి ఆ ఆవు నెయ్యి ఆ వత్తి మంట ద్వారా నిదానంగా ఉడుకుతుంది. గర్భధారణలో ఏవైనా దోషాలుంటే తొలగించగలిగే శక్తి ఉన్న దివ్యౌషధంగా మారుతుంది. పూర్వం పసుపు కొమ్ముల్ని దంచి పసుపుగాను, దాంట్లో చిన్నాళమనే చిన్న రాతిని వేసి, దంచి, కలిపి కుంకుమగానూ ఆ తల్లి సమక్షంలో చేసుకొని... ముత్తయిదువులకు పంచుకొనే వారు. మహిళలందరూ కలిసి, అమ్మవారి పాటలు పాడుకుంటూ... అమ్మవారి సమక్షంలోనే కాటుక తయారు చేసుకొనేవారు. అంగళ్ళలో దొరికే వాటితో పోలిస్తే ఇవి ఎంతో ఆరోగ్యకరం. కాగా... మహిళలు చెవిలో పువ్వు పెట్టుకోవడం, కంఠానికి గంధం రాసుకోవడం సరికాదని, ఏ పుష్పాన్నయినా తలలో, అంటే కొప్పులోనే ధరించాలని, గంధాన్ని రెండు దవడలకు మాత్రమే సన్నని చారలుగా ధరించాలని శాస్త్రం చెబుతోంది. దీనికి కారణం ఏమిటి? దుర్వాసనను మాత్రమే ఇష్టపడే పేలు, ఈపెలు (చిన్న పేను గుడ్లు) లాంటివి పూల సుగంధం వల్ల తలలో చేరవు. అలాగే మాట ఉత్పత్తి అయ్యే అవయవాల్లో దవడలు అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కాబట్టి "ఆ గంధం ఎలా పరిమళం వెదజల్లుతూ ఆకర్షిస్తుందో... మీ మాటలు కూడా అలాగే ఉండాలి "అని ఇది సూచిస్తోంది.

● డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు,
9866700425

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

ఏపీలో కింగ్‌డమ్ టికెట్ల ధర పెంపు



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం 'కింగ్‌డమ్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ ఆకట్టుకున్నాయి. ఈ నెల 31న సినిమా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలోనే టికెట్ ధరల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇటీవలె మేకర్స్ విజ్ఞప్తి చేసుకున్నారు. గురువారం టికెట్ల ధరను పెంచుకోవడానికి చిత్ర బృందానికి ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సినిమా విడుదలైన రోజు నుంచి పదిరోజుల పాటు సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్సుల్లో రూ.75 పెంచుకునే వెసులుబాటును కల్పించింది. సినిమా విడుదలకు ముందురోజు రాత్రి ప్రీమియర్ షోలను ప్రదర్శించడానికి చిత్రబృందం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

బాయ్‌కాట్ చేస్తారా.. అంత భయమెందుకు?

- పవన్ కల్యాణ్



'కొంత మంది మన చిత్రాన్ని బాయ్‌కాట్ చేస్తామంటున్నారు. వారికి అంత భయమెందుకు? అలాంటి వారికి నేను ఇచ్చే సమాధానం ఒకటే. బాయ్‌కాట్ చేసుకుంటే చేసుకోండి. ఇదేమన్నా క్విట్ ఇండియా ఉద్యమమా? ఇలాంటి తాటాకుల చప్పుళ్లకు నేను బెదరను. నేను ఈ రోజు ఇంత బలంగా ఉన్నానంటే అందుకు నా అభిమానులే కారణం. మన సినిమా గురించి నెగెటివ్‌గా మాట్లాడుతున్నారంటే మనం బలంగా ఉన్నామని అర్థం. ప్రతి సోషల్ మీడియా కామెంట్‌నూ మనం తిప్పికొట్టాలి' అని అన్నారు పవన్ కల్యాణ్. ఆయన కథానాయకుడిగా నటించిన 'హరిహర వీరమల్లు' చిత్రం గురువారం విడుదలైన సందర్భంగా చిత్రబృందం హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'సినిమా జయాపజయాలను నేను పట్టించుకోను. ఏ రంగంలోనైనా మన సామర్థ్యాన్ని మెరుగుపర్చుకునే అవకాశం ఉంటుంది. ఈ కథను మొదట క్రిష్, ఏ.ఎం. రత్నం నా వద్దకు తీసుకొచ్చినప్పుడు ఎలా చేయగలం అనే సందేహం కలిగింది. ఈ సినిమా చేస్తున్నప్పుడు నేను చిన్నప్పుడు చదువుకొన్న జిజియా పన్ను గుర్తుకొచ్చింది. మనం ఎప్పుడైనా అక్బర్ ద గ్రేట్ అని వింటాం. కానీ, కృష్ణరాయ ద గ్రేట్ అని, రాణి రుద్రమదేవి ద గ్రేట్ అని వినం. మొఘలులు కేవలం 200 ఏళ్ల మాత్రమే పాలించారు. చాళుక్యులు, పల్లవులు, కాకతీయులు, విజయనగర రాజులు వందల ఏళ్ల పరిపాలించారు. ఎందుకో కానీ మన చరిత్రకారులు మన రాజులపై చిన్న చూపు చూశారనిపిస్తోంది. అక్బర్, ఔరంగజేబ్ గొప్పదనం గురించి వివరించినప్పుడు... జిజియా పన్ను గురించి ఎందుకు మాట్లాడకూడదు? ఔరంగజేబ్ మరణించి శతాబ్దాలవుతున్నా ఆయన గురించి మాట్లాడాలంటే ఇప్పటికీ సెన్సిటివ్‌గా ఫీలవుతున్నాం. అందుకే ఔరంగజేబ్ దారుణాల గురించి ఈ తరం వాళ్లకు తెలియజేయాలనే ఈ సినిమా తీశాం. ఔరంగజేబ్ దారుణాలను ప్రేక్షకుల మదిలోకి తీసుకెళ్లడం అన్నిటికంటే నాకు దక్కిన పెద్ద విజయం. ఒక ప్రాంతీయ సినిమాని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన నిర్మాతకు అండగా ఉండాలనుకున్నాను. అందుకే ఈ సినిమాను నా భుజాలపై వేసుకున్నాను. నేను నవలలు బాగా చదువుతాను. కానీ ఎప్పుడు కూడా నన్ను నేను హీరోగా ఊహించుకోలేదు. కాలమే నన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ రవి శంకర్, నవీన్ అలాగే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమా విడుదలకు సహకరించారు. 'హరిహర వీరమల్లు' రెండో భాగం 25 నుంచి 30 శాతం వరకు చిత్రీకరించాం' అని అన్నారు. నిర్మాత వై. రవిశంకర్ మాట్లాడుతూ 'పవర్ స్టార్ పవర్ ఏంటో ఫస్ట్ షోలోనే చూశాం. అన్ని చోట్లా మంచి టాక్ వస్తోంది. ఇదే కంటిన్యూ అవుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాం' అని అన్నారు. మరో నిర్మాత యెర్నేని నవీన్ మాట్లాడుతూ 'సినిమా బ్లాక్ బస్టర్ అని రాష్ట్ర మంతా ఒకే మాట వినపడుతోంది' అని అన్నారు. చిత్ర దర్శకుడు జ్యోతి కృష్ణ మాట్లాడుతూ 'ఈ సినిమాకు ఇద్దరు హీరోలు ఒకరు పవన్, మరొకరు కీరవాణి. పవన్ సార్ కంపోజ్ చేసిన ఫైట్‌కు మంచి స్పందన వస్తోంది. మా నాన్నగారు ఇంతవరకు చాలా హిట్ చిత్రాలు నిర్మించారు. ఆయన తొలి సినిమా హిట్ అయిన రోజున ముఖంలో చూసిన ఆనందం మళ్లీ ఈ చిత్రం ప్రీమియర్ షో సందర్భంగా చూశాను' అని అన్నారు. చిత్ర నిర్మాత ఏ.ఎం. రత్నం మాట్లాడుతూ 'ఇది సినిమా కాదు. ఒక చరిత్ర. సనాతన ధర్మ పరిరక్షణకు ఔరంగజేబుని ఎదుర్కొనే ఓ వీరుడి కథే 'హరిహర వీరమల్లు'. ఈ సినిమాను కుటుంబ సభ్యులందరూ కలసి చూస్తున్నారు. ఈ సినిమా కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం నాకుంది' అని పేర్కొన్నారు. హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ చిత్రం విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

అదొక అద్భుత దృశ్య కావ్యం

- పృథ్వీరాజ్ సుకుమారన్





మహేశ్‌బాబు - రాజమౌళి కాంబినేషన్‌లో 'ఎస్ఎస్ఎంబీ 29(వర్కింగ్ టైటిల్)' సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించి రెగ్యులర్‌గా అప్డేట్స్ ఇస్తూ సినిమాపై అంచనాలను పెంచుతున్నారు. తాజాగా ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా 'ఎస్ఎస్ఎంబీ 29' సినిమా ఉండబోతుందని అంటూ ఆయన మరింత హైప్‌ను క్రియేట్ చేశారు. సుకుమార్ నటించిన తాజా చిత్రం 'సర్జమీన్'. దీని ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఎస్ఎస్ఎంబీ 29' గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకొన్నారు. 'ఇప్పటి వరకూ ఎవరూ ఊహించని రీతిలో ఈ కథను రాజమౌళి తీర్చిదిద్దుతున్నారు. అదొక అద్భుత దృశ్య కావ్యం. రాజమౌళి సర్ ఎంచుకొనే కథలన్నీ భారీగా ఉంటాయి. ఇది కూడా అలాంటిదే. ప్రతి ఒక్కరినీ అలరించేలా రాజమౌళి కథను చెబుతారు' అని పృథ్వీరాజ్ సుకుమారన్ తెలిపారు. కాగా, ప్రపంచాన్ని చుట్టేసే సాహసికుడి కథగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు.

రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టేలా



విజయ్ ఆంటోని కథానాయకుడిగా నటించిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'భద్రకాళి'. అరుణ్ ప్రభు దర్శకత్వంలో రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా సెప్టెంబర్ 5న విడుదలవుతోంది. చిత్రబృందం బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా విజయ్ ఆంటోని మాట్లాడుతూ 'ఇది నాకు 25వ చిత్రం. న్యూ పొలిటికల్ జానర్‌లో వస్తోంది. సామాజిక బాధ్యతతో కూడిన కథతో దర్శకుడు తెరకెక్కించారు. నేటి సమాజంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టేలా ఉంటుంది. గతంలో రాజకీయ నేపథ్యంలో వచ్చిన చిత్రాలకు భిన్నమైన శైలిలో సాగుతుంది' అని చెప్పారు. అరుణ్ ప్రభు మాట్లాడుతూ 'ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించే ఓ విభిన్న కథా చిత్రమిది. సినిమా నేపథ్యానికి తగ్గట్టు అణగారిన వర్గాల తరపున పోరాడే యోధుడి పాత్రలో విజయ్ ఆంటోని ఆకట్టుకుంటారు. ప్రేక్షకులు ఆశించే అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి' అని అన్నారు.

కమల్‌హాసన్ మెచ్చుకున్నారు

యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన గ్రామీణ ప్రేమకథా చిత్రం 'ఉసురే'. టీజయ్ అరుణాచలం, జననీ కునశీలన్ జంటగా నటించారు. నవీన్ డి. గోపాల్ దర్శకత్వంలో మౌళి ఎం. రాధాకృష్ణ నిర్మించారు. ఆగస్టు 1న విడుదలవుతోంది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా సీనియర్ హీరోయిన్ రాశి మాట్లాడుతూ 'ప్రేయసి రావే' చిత్రంలో హీరో శ్రీకాంత్‌ని కొట్టాను. ఆ సినిమా సూపర్‌హిట్టయింది. ఇప్పుడు 'ఉసురే' చిత్రంలోనూ హీరోను కొట్టాను. ఈ సినిమా కూడా మంచి విజయం అందుకుంటుందేమో చూడాలి. ఇందులో హీరోయిన్ తల్లి పాత్ర పోషించాను. దర్శకుడు మంచి విజన్‌తో 'ఉసురే'ను తెరకెక్కించారు. నిర్మాత గ్రాండియర్‌గా నిర్మించారు. సినిమాలో మంచి ట్విస్ట్ ఉంది. నా పాత్ర చూసి అందరూ ఆశ్చర్యపోతారు' అన్నారు. నవీన్ డి. గోపాల్ మాట్లాడుతూ 'ఈ సినిమా ట్రైలర్‌ను కమల్‌హాసన్ గారికి చూపించాం. ఆయనకు బాగా నచ్చింది. ప్రేక్షకులకు అచ్చతెలుగు సినిమా చూసిన అనుభూతినిస్తుంది అని ప్రశంసించారు' అని తెలిపారు. మౌళి ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ 'సమాజంలో చర్చనీయాంశంగా మారిన ఓ పాయింట్‌ను చర్చిస్తూ సందేశాత్మకంగా ఈ చిత్రం తెరకెక్కించాం. రాశి పాత్ర శక్తిమంతంగా ఉంటుంది' అని చెప్పారు.





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
జోగులాంబ గద్వాల జిల్లా

తేది : 10.06.2025

లేఖ సంఖ్య: A2/269/2019, A2/250/2019, A2/253/2019, A2/259/2019, A2/49/2020, A2/261/2019, A2/58/2020, A2/57/2020, A2/260/2020, A2/263/2020

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం. 6
ప్రాథమిక ప్రకటన

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఉప్పేరు, చింతరేవుల గ్రామాల పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఏ. 51.92.5 సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా 1) D2/1L Minor Canal 2) D2/1L Minor Canal 3) D4/1L Minor Canal 4) 2R/D4 of RMC Minor 5) 1R of 4L of D4 & 1L of 2R Canal 6) D4/36L of RMC Minor 7)1L of 2R of D4 Canal 8) 1R of 4L of D4 Canal 9) D4/4L Minor Canal & 10)SD4/5L Minor Canal నిమిత్తం జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగంగా సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల జిల్లా గారు భావిస్తున్నారు. తెలంగాణ భూసేకరణ సవరణ చట్టము 2016 (యాక్ట్ నెం. 21/2017) సెక్షన్ 10 ఎ క్రింద మినహాయింపు ఇవ్వడమైనది. కావున నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావము అధ్యయన వేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

షెడ్యూల్

1) A2/269/2019
గ్రామము: ఉప్పేరు   మండలం: ధరూర్   జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) D2/1L Minor Canal

క్రమసం	సర్వే నం. / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఈత.	భూవర్గము మెట్ట/తరి	ప్రతిపాదిత విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	7	8	9	10	11	12	13	14
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	626	పట్టా	మెట్ట	0.11	1 బోయ వెంకటన్న తండ్రి హన్మన్న 2. పిట్టల చిన్న మన్యం తండ్రి జమ్మన్న 3. బోయ ఆంజనేయులు తండ్రి దుబ్బన్న 4. పిట్టల లక్ష్మన్న తండ్రి మల్లికార్జున ఉరఫ్ చిన్న చిన్నయ్య 5. టి. వెంకట లక్ష్మి భర్త ఆంజనేయులు 6. పిట్టల రంగమ్మ భర్త పి. గోపాల్ 7. పి. మన్నయ్య తండ్రి [illegible] 8. పి. కృష్ణ తండ్రి పెద్ద నవారన్న 9. పి. రంగన్న తండ్రి పెద్ద నవారన్న 10. పి. జమ్మన్న తండ్రి పెద్ద నవారన్న 11. ఒల్లి ఆంజనేయులు తండ్రి బోడెన్న 12. పిట్టల గోవిందు తండ్రి బోయ చిన్నయ్య 13. పెద్ద మన్యం తండ్రి బోయ నాగన్న 14. పి. నల్లరాజు తండ్రి బోయ నాగన్న 15. వానపల్లి రంగస్వామి తండ్రి బోయ రంగన్న 16. బి.రవి తండ్రి ఆంజనేయులు 17. తిరుమలమ్మ భర్త రంగన్న 18. పిట్టల రాజు తండ్రి పిట్టల లక్ష్మన్న 19. పి. నరేందర్ తండ్రి పి. రామన్న	-	-	-	-	-	-	-	-
2	634	పట్టా	మెట్ట	2.16	1. చెరువుల లక్ష్మమ్మ భర్త రంగన్న 2. యాన్ శారద భర్త ప్రహ్లాద్ 3. పిట్టల మాణిక్యమ్మ భర్త పిట్టల రంగన్న 4. బోయ హనుమంతుతండ్రి ఆశన్న 5. పిట్టల వెంకటేశ్వరి భర్త చిన్న మన్యం 6. రాధమ్మ భర్త ఆంజనేయులు 7. గోవిందమ్మ భర్త పెద్ద మన్యం 8. జయమ్మ భర్త క్రిష్ణయ్య 9. ఎర్రమ్మ భర్త హనుమంతు 10. సూరమ్మ భర్త లక్ష్మన్న 11. మానెమ్మ భర్త గోవిందు 12. జె. క్రిష్ణమ్మ భర్త జె. రాములు 13. మాదవి భర్త సురేందర్ 14. సుశీల భర్త రవి 15. శోభారాణి భర్త రామిరెడ్డి 16. వెంకటమ్మ భర్త భీమన్న	-	-	-	-	-	-	-	-
3	636	పట్టా	మెట్ట	2.14	1. బోయ క్రిష్ణయ్య తండ్రి హనుంతు 2. ఊరబాయి రంగన్న తండ్రి చిన్న హన్మంతు 3. బోయ గోవిందు తండ్రి చిన్న హన్మన్న 4. బోయ ప్రవీణ్ తండ్రి రామన్న 5. సీక్రబాయి బాగ్యమ్మ భర్త రాములు 6. జె. క్రిష్ణమ్మ భర్త జె. రాములు 7. సీక్రబాయి అంజనమ్మ భర్త సీక్రబాయి క్రిష్ణయ్య 8. రాజశేఖర్ తండ్రి ఆంజనేయులు 9. నర్సింహులు తండ్రి చిన్న నవారన్న 10. సీక్రబాయి అంజనప్ప తండ్రి హనుమన్న 11. సీక్రబాయి వరకే తండ్రి సీక్రబాయి ప్రహ్లాద్ 12. కోలబాయి రంగన్న తండ్రి కోలబాయి హనుమన్న	-	-	-	-	-	-	-	-
4	637	ప్రభుత్వ భూమి	మెట్ట	0.24	1. చెరువుల లక్ష్మమ్మ భర్త రంగన్న 2. బోయ హనుమంతు తండ్రి ఆశన్న 3. హన్మన్న తండ్రి ఈడన్న 4. రంగమ్మ భర్త చిన్న నవారన్న 5. గోవిందమ్మ భర్త పెద్ద నవారన్న 6. సాగర్ వైనరీ గార్డియన్ గడిపే గోవిందు తండ్రి గడిపే గోవిందు 7. బోయ లింగన్న తండ్రి పెద్ద నవారన్న	-	-	-	-	-	-	-	-
			విస్తీర్ణము	4.65									

2) A2/250/2019
గ్రామము: చింతరేవుల   మండలం: ధరూర్   జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) D2/1L Minor Canal

క్రమసం	సర్వే నం. / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఈత.	భూవర్గము మెట్ట/తరి	ప్రతిపాదిత విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	7	8	9	10	11	12	13	14
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	658	పట్టా	మెట్ట	1.225	1. జయరాజ్ ఇస్పాట్ లిమిటెడ్	-	-	-	-	-	-	-	-
			విస్తీర్ణము	1.225									

3) A2/253/2019
గ్రామము: చింతరేవుల   మండలం: ధరూర్   జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) D2/1L Minor Canal

క్రమసం	సర్వే నం. / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఈత.	భూవర్గము మెట్ట/తరి	ప్రతిపాదిత విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	7	8	9	10	11	12	13	14
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	551	పట్టా	మెట్ట	0.20	1. రాములమ్మ భర్త చిన్న నవారన్న 2. కావలి హన్మంతు తండ్రి రామన్న 3. కెంట్లన్న తండ్రి కోతమల్ల బుడ్డన్న 4. టీలారి ఆంజనేయులు తండ్రి మల్లన్న	-	-	-	-	-	-	-	-
2	564	పట్టా	మెట్ట	2.15	1. తాయన్న తండ్రి తాయప్ప 2. రామపురం సుమిత్ర భర్త రామపురం రాజు 3. నర్సింహులు తండ్రి పెద్ద తాయప్ప 4. చిన్న నర్సింహులు తండ్రి పెద్ద తాయప్ప 5. కే. పద్మమ్మ భర్త కె. నర్సింహులు 6. సూరి తండ్రి కుర్వ నవారన్న 7. మారెప్ప తండ్రి తాయప్ప 8. ఎల్లప్ప తండ్రి తాయప్ప	-	-	-	-	-	-	-	-
3	568	పట్టా	మెట్ట	0.80	1. కాంతమ్మ భర్త నాగేష్ 2. హరిజన్ భీమన్న తండ్రి బొడ్డన్న 3. ఉలిగెన్న తండ్రి చూడ నవారన్న 4. ఆంజనేయులు తండ్రి బొడ్డన్న 5. కుర్వ ఆంజనేయులు తండ్రి నవారన్న 6. కుర్వ మునెప్ప తండ్రి పెద్ద నవారన్న 7. ఎల్లుక నడిపి హన్మంతు తండ్రి ఆశన్న 8. రంగన్న తండ్రి పెద్ద నవారన్న 9. వై. ఆంజనేయులు తండ్రి వై. హనుమంతు 10. మల్లికార్జున్ తండ్రి కుర్వ నవారన్న	-	-	-	-	-	-	-	-
4	569	పట్టా	మెట్ట	0.075	1. కాంతమ్మ భర్త నాగేష్ 2. మునెప్ప తండ్రి రంగన్న 3. ఎలుక నడిపి హనుమంతు తండ్రి ఆశన్న 4. సూరి తండ్రి కుర్వ నవారప్ప 5. మల్లికార్జున్ తండ్రి కుర్వ నవారప్ప 6. వై. ఆంజనేయులు తండ్రి వై. హనుమంతు 7. సువర్ణ భర్త ఆంజనేయులు	-	-	-	-	-	-	-	-
5	574	పట్టా	మెట్ట	0.20	1. నవారన్న తండ్రి ఎన్. అమ్మాపురం 2. రంగమ్మ భర్త లేట్ మునెప్ప 3. నవారన్న తండ్రి నే అమ్మాపురం 4. హరిజన్ వీరభద్ర తండ్రి ఉరుకుందు 5. అనంతమ్మ భర్త బరెప్ప 6. కావలి గోవిందు తండ్రి హన్మంతు 7. గోపాల్ తండ్రి మహేందర్ 8. భీమన్న తండ్రి లేట్ వెంకట్రాముడు 9. సీలమ్మ భర్త పి. నవారన్న 10. పింటిగేరి గోవిందమ్మ భర్త మల్లయ్య 11. పింటిగేరి మల్లయ్య తండ్రి బుడ్డన్న 12. పింటిగేరి గోవింద తండ్రి అమ్మాపురం	-	-	-	-	-	-	-	-
6	575	పట్టా	మెట్ట	0.85	1. రంగమ్మ భర్త లేట్ మునెప్ప 2. నవారన్న తండ్రి ఎన్. అమ్మాపురం 3. కావలి గోవిందు తండ్రి హన్మంతు 4. భీమన్న తండ్రి హన్మన్న 5. గోపాల్ తండ్రి మహేంద్ర 6. భీమన్న తండ్రి లేట్ వాకిటి రాములు 7. సీలమ్మ భర్త పి.నవారన్న 8. భీమన్న తండ్రి హన్మన్న 9. పింటిగేరి మల్లయ్య తండ్రి బుడ్డన్న 10. పింటిగేరి గోవిందమ్మ భర్త మల్లయ్య 11. హరిజన్ వీరభద్ర తండ్రి ఉరుకుందు 12. భీమన్న తండ్రి హన్మన్న	-	-	-	-	-	-	-	-
7	576	పట్టా	మెట్ట	0.175	1. కుర్వ మునెప్ప తండ్రి పెద్ద నవారన్న 2. మానేమన్న తండ్రి భీమన్న 3. రంగమ్మ భర్త భీమన్న 4. రంగన్న తండ్రి పెద్ద నవారన్న 5. గోవిందు తండ్రి భీమన్న 6. హరిజన్ ఆంజనేయులు తండ్రి భీమన్న 7. కుర్వ నర్సింహులు తండ్రి కుర్వ భీమన్న	-	-	-	-	-	-	-	-
8	577	పట్టా	మెట్ట	1.075	1. ఆర్. తిరుపతయ్య తండ్రి ఆర్. రామన్న 2. కుర్వ సుజాత భర్త రంగన్న 3. తిరుపలమ్మ భర్త కుర్వ చిట్టి మల్లయ్య 4. బోయ కొండన్న తండ్రి నవారన్న 5. కుర్వ మునెప్ప తండ్రి ఎర్రన్న 6. ఆర్. తిరుపతయ్య తండ్రి ఆర్. రామన్న 7. బోయ కొండన్న తండ్రి నవారన్న 8. రాయచూర్ శాంతమ్మ భర్త లింగారెడ్డి	-	-	-	-	-	-	-	-
9	578	పట్టా	మెట్ట	0.85	1. నవారన్న తండ్రి ఈడప్ప 2. రంగమ్మ భర్త కుర్వ మల్లన్న 3. అరుణ భర్త నరేష్ 4. సరోజమ్మ భర్త మునెప్ప 5. కొత్తబావి ఊశన్న తండ్రి చిన్న కొండన్న 6. వెంకటమ్మ భర్త ఊశన్న	-	-	-	-	-	-	-	-
10	583	పట్టా	మెట్ట	0.225	1. హరిజన్ క్రిష్ణయ్య తండ్రి సత్తి మల్లయ్య 2. గొర్రెన్న తండ్రి భీమన్న 3. బుగ్గన్న తండ్రి తంగలి భీమన్న 4. సుజాత భర్త ఆంజనేయులు 5. ఆంజనేయులు తండ్రి మల్లయ్య 6. నరేష్ తండ్రి మల్లయ్య 7. వెంకటమ్మ భర్త లక్ష్మన్న 8. మల్లయ్య తండ్రి ఈడన్న 9. అరుణ భర్త నరేష్ 10. మాదిగ రోజమణి భర్త జాన్ 11. హరిజన్ తాయన్న తండ్రి భీమన్న 12. సైదమ్మ భర్త హన్మంతు 13. శ్రీరాములు తండ్రి సత్తి మల్లయ్య 14. కుర్వ నర్సింహులు తండ్రి కుర్వ భీమన్న 15. గోవిందు తండ్రి భీమన్న 16. హరిజన్ ఆంజనేయులు తండ్రి భీమన్న 17. మహానుభన్న తండ్రి భీమన్న	-	-	-	-	-	-	-	-
11	584	పట్టా	మెట్ట	0.15	1. మాదిగ రోజమణి భర్త జాన్ 2. హరిజన్ తాయన్న తండ్రి భీమన్న 3. శ్రీరాములు తండ్రి సత్తి మల్లయ్య 4. బి. మమత భర్త బి.శ్రీరాములు 5. వెంకటమ్మ భర్త లక్ష్మన్న 6. గొర్రెన్న తండ్రి భీమన్న 7. బుగ్గన్న తండ్రి తంగలి భీమన్న 8. హరిజన్ క్రిష్ణయ్య తండ్రి సత్తి మల్లయ్య 9. సైదమ్మ భర్త హన్మంతు	-	-	-	-	-	-	-	-
			విస్తీర్ణము	6.75									

4) A2/259/2019
గ్రామము: చింతరేవుల   మండలం: ధరూర్   జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) 2R/D4 of RMC Minor

క్రమసం	సర్వే నం. / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఈత.	భూవర్గము మెట్ట/తరి	ప్రతిపాదిత విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	7	8	9	10	11	12	13	14
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	299	పట్టా	మెట్ట	0.525	1. ఎల్. శ్రీనివాస్ రెడ్డి తండ్రి సర్వారెడ్డి 2. బి. రమేష్ చంద్ర తండ్రి తిమ్మయ్య గుప్త	-	-	-	-	-	-	-	-
2	305	పట్టా	మెట్ట	0.875	[illegible]	-	-	-	-	-	-	-	-
3	307	పట్టా	మెట్ట	1.025	[illegible]	-	-	-	-	-	-	-	-
4	308	పట్టా	మెట్ట	1.475	[illegible]	-	-	-	-	-	-	-	-
5	310	పట్టా	మెట్ట	0.625	[illegible]	-	-	-	-	-	-	-	-
6	312	పట్టా	మెట్ట	1.225	[illegible]	-	-	-	-	-	-	-	-
7	331	పట్టా	మెట్ట	0.175	[illegible]	-	-	-	-	-	-	-	-
8	332	పట్టా	మెట్ట	1.175	[illegible]	-	-	-	-	-	-	-	-
9	577	పట్టా	మెట్ట	0.55	[illegible]	-	-	-	-	-	-	-	-
			విస్తీర్ణము	7.65									

5) A2/49/2020
గ్రామము: చింతరేవుల   మండలం: ధరూర్   జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) 1R of 4L of D4&1L of 2R Canal

క్రమసం	సర్వే నం. / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఈత.	భూవర్గము మెట్ట/తరి	ప్రతిపాదిత విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	7	8	9	10	11	12	13	14
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	309	పట్టా	మెట్ట	0.375	[illegible]	-	-	-	-	-	-	-	-
2	310	పట్టా	మెట్ట	0.95	[illegible]	-	-	-	-	-	-	-	-
3	311	పట్టా	మెట్ట	0.225	[illegible]	-	-	-	-	-	-	-	-
4	314	పట్టా	మెట్ట	0.80	[illegible]	-	-	-	-	-	-	-	-
5	315	పట్టా	మెట్ట	1.075	[illegible]	-	-	-	-	-	-	-	-
6	317	పట్టా	మెట్ట	0.175	[illegible]	-	-	-	-	-	-	-	-
			విస్తీర్ణము	3.90									

6) A2/261/2019
గ్రామము: చింతరేవుల   మండలం: ధరూర్   జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) D4/3L Minor Canal of RMC

క్రమసం	సర్వే నం. / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఈత.	భూవర్గము మెట్ట/తరి	ప్రతిపాదిత విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	7	8	9	10	11	12	13	14
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	326	పట్టా	మెట్ట	1.275	[illegible]	-	-	-	-	-	-	-	-
2	327	పట్టా	మెట్ట	0.375	[illegible]	-	-	-	-	-	-	-	-
3	333	పట్టా	మెట్ట	0.50	[illegible]	-	-	-	-	-	-	-	-
4	335	పట్టా	మెట్ట	1.75	[illegible]	-	-	-	-	-	-	-	-
5	336	పట్టా	మెట్ట	0.575	[illegible]	-	-	-	-	-	-	-	-
6	504	పట్టా	మెట్ట	0.125	[illegible]	-	-	-	-	-	-	-	-
7	506	పట్టా	మెట్ట	0.775	[illegible]	-	-	-	-	-	-	-	-
8	507	పట్టా	మెట్ట	1.30	[illegible]	-	-	-	-	-	-	-	-
9	539	పట్టా	మెట్ట	1.35	[illegible]	-	-	-	-	-	-	-	-
10	546	పట్టా	మెట్ట	0.65	[illegible]	-	-	-	-	-	-	-	-
11	547	పట్టా	మెట్ట	1.55	[illegible]	-	-	-	-	-	-	-	-
12	548	పట్టా	మెట్ట	1.20	[illegible]	-	-	-	-	-	-	-	-
13	549	పట్టా	మెట్ట	1.225	[illegible]	-	-	-	-	-	-	-	-
14	550	పట్టా	మెట్ట	1.225	[illegible]	-	-	-	-	-	-	-	-
			విస్తీర్ణము	13.875									

(మిగతా 11వ పేజీలో)

విజయ్ దేవరకొండ, రానాలకు ఈడీ పిలుపు

» వచ్చేనెల 11న విచారణకు రావాలని నోటీసు

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : బెట్టింగ్ యాప్స్ కేసుకు సంబంధించి ప్రకటనల్లో నటించిన సినీనటులు విజయ్ దేవరకొండ, దగ్గుబాటి రానాలను ఆగస్టు 11న విచారణకు హాజరుకావాలని ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. విజయ్ దేవరకొండకు తొలుత జారీ చేసిన నోటీసులో ఆగస్టు 6న హాజరు కావాలని ఈడీ అధికారులు కోరగా, ఆ రోజున తనకు వీలుకాదని, మరో తేదీ కావాలని విజయ్ ఈడీని అభ్యర్థించడంతో 11న విచారణకు రావాలని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

మేడారం రైల్వే లైన్‌ను పరిశీలించండి..

» కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎంపీ ఈటల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మేడారం సమ్మక్క-సారక్క జాతరకు సదుపాయాల కల్పనలో భాగంగా రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం పార్లమెంటులోని కార్యాలయంలో కేంద్ర మంత్రితో భేటీ అయి ఆయన వినతిపత్రం అందించారు. అలాగే విధి నిర్వహణలో ఉండగా మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అయోధ్య ఎక్స్ రోడ్డు వద్ద ఆర్వోబీ నిర్మాణం త్వరగా చేపట్టాలని ఈటల కోరారు.

ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరైన సీతక్క!

బర్కత్‌పుర, జూలై 24(ఆంధ్రజ్యోతి): కరోనా సమయంలో ఆరోగ్య శ్రీ జాబితాలో చేర్చాలని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేసిన కేసులో గురువారం నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టు ముందు విచారణకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల మంత్రి సీతక్క హాజరయ్యారు. కాగా, కేసును ప్రజా ప్రతినిధుల కోర్టు జడ్జి ఆగస్టు 16కి వాయిదా వేశారు.



పతకాలు గెల్చుకున్న పోలీసులను అభినందిస్తున్న డీజీపీ జితేందర్

ప్రపంచ పోలీసు క్రీడల్లో తెలంగాణకు పతకాలు

» విజేతలకు డీజీపీ అభినందన

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : అమెరికాలో ఇటీవల జరిగిన ప్రపంచ పోలీసు క్రీడా పోటీల్లో పలు పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను డీజీపీ జితేందర్ అభినందించారు. తెలంగాణ పోలీసులు వివిధ ఈవెంట్లకు సంబంధించి మొత్తం పది పతకాలు సాధించారు. ఇందులో మూడు బంగారు పతకాలు, ఒక రజితం, ఆరు కాంస్య పతకాలు ఉన్నాయని స్పోర్ట్స్ ఐజీ ఎం.రమేశ్ తెలిపారు.

ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి.. యుగాంతర్‌తో ఒప్పందం

» మహిళా భద్రతా విభాగం అదనపు డీజీ చారుసిన్హా వెల్లడి

హైదరాబాద్, జూలై 24(ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి, నైపుణ్య శిక్షణ కోసం బెంగళూరుకు చెందిన స్వచ్ఛంద సంస్థ యుగాంతర్‌తో తెలంగాణ మహిళా భద్రతా విభాగం అవగాహన ఒప్పందం చేసుకుంది. దీని వల్ల ట్రాన్స్‌జెండర్లకు న్యాయ, మానసిక ఆరోగ్య సహాయంతో పాటు నైపుణ్య శిక్షణ అందించగలుగుతామని మహిళా భద్రతా విభాగం అదనపు డీజీ చారుసిన్హా ఒక ప్రకటనలో తెలిపారు.

జువెనైల్ హోం నుంచి ఐదుగురు బాలుర పరారీ

సైదాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సైదాబాద్‌లోని ప్రభుత్వ బాలుర సంరక్షణ గృహం (జువెనైల్ హోం) నుంచి ఐదుగురు బాలురు పారిపోయారు. మంగళవారం రాత్రి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో పథకం ప్రకారం ఈ ఐదుగురు బాలురు గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు వెళ్లారు. వీరి కదలికలను సిబ్బంది గమనించకుండా మరో ఇద్దరు అడ్డుగా నిల్చుని వారిని ఏమార్చారు. ఇదే అదనుగా మొదటి అంతస్తులోని గేటు తాళం విరగ్గొట్టి గోడ దూకి పారిపోయారు. వీరిలో ఇద్దరు ఏపీ, ముగ్గురు తెలంగాణ ప్రాంతం వారు. హోం సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పదవీ విరమణ చేసిన అర్చక, సిబ్బందికి గ్రాట్యూటీ

» అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి ఆర్థిక సహాయం

హైదరాబాద్, జూలై 24(ఆంధ్రజ్యోతి): దేవాదాయశాఖ చరిత్రలో రిటైరైన అర్చక, సిబ్బందికి తొలిసారి ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా గ్రాట్యూటీ అందిస్తున్నామని దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్రావు తెలిపారు. దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా పలువురు అర్చక, ఉద్యోగులకు ఆర్థిక సాయమందించారు. పదవీ విరమణ చేసిన అర్చకుడు వలివేటి వీరభద్ర శర్మకు వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి రూ. 8 లక్షల గ్రాట్యూటీ పత్రాలు అందించారు. రిటైరైన స్వీపర్ పాపమ్మకు రూ.8 లక్షలు, ఆరోగ్య బీమా కింద అర్చకుడు బాలకృష్ణకు రూ.3 లక్షలు, ఇతర అర్చక, ఉద్యోగులకు వైద్యం, పిల్లల వివాహాలకు వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి ఆర్థిక సాయమందించారు. దేవాదాయ శాఖతోపాటు ధూపదీప నైవేద్య అర్చకులు, వారి కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించేందుకు ఆయా సంస్థలతో చర్చిస్తున్నామని వెంకట్రావు తెలిపారు.

కాలేయ వైఫల్యానికి రీజనరేటివ్ మెడిసిన్!

» తులసి థెరప్యూటిక్స్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు

హైదరాబాద్ సిటీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కాలేయ వైఫల్యానికి రీజనరేటివ్ మెడిసిన్ కనుగొన్న స్టార్టప్‌గా తులసి థెరప్యూటిక్స్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందని సంస్థ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ రవి కుమార్ తెలిపారు. హెచ్‌సీయూలోని యాస్పైర్-బయోనెస్ట్ ఇంక్యుబేటర్ సెంటర్‌లో పరిశోధన చేసి, తయారు చేసిన ఈ తులసి-28ఎక్స్ మందును ఆ సంస్థ తొలుత ఎలుకలపై ప్రయోగించినట్లు చెప్పారు. కాలేయం దెబ్బతిన్న 14 ఎలుకలపై ప్రయోగించగా.. రెండింటిలో కాలేయం పునరుత్పత్తి కాగా, 12 ఎలుకలు వ్యాధి లక్షణాల నుంచి కోలుకున్నాయన్నారు. స్టెమ్ సెల్స్, నానో పార్టికల్స్ కాంబినేషన్‌తో రూపొందించిన ఈ మందు కాలేయ కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. త్వరలోనే నిమ్స్‌తో కలిసి క్లినికల్ ట్రయల్స్‌కెళ్లాక ఈ మందును బాధితులకు అందిస్తామన్నారు.

మావోయిస్టు నాయకురాలు శ్రీవిద్య అపహరణ?

» ఆమె నిఘా వర్గాల అదుపులో ఉన్నారన్న పోలీసులు

హైదరాబాద్ సిటీ/శేరిలింగంపల్లి జూలై 24 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ నాయకురాలు నర్ల శ్రీవిద్య(52) అలియాస్ రూపి అపహరణకు గురయ్యారని కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2008 నుంచి సాయుధ విప్లవోద్యమంలో పని చేసిన శ్రీవిద్య.. ఆరోగ్య సమస్యల వల్ల ఉద్యమం నుంచి బయటికొచ్చారు. హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో ఓ గది అద్దెకు తీసుకుని ఒంటరిగా జీవిస్తున్నారు. గుర్తు తెలియని కొందరు సాయుధులు శ్రీవిద్యను గురువారం మధ్యాహ్నం బంధించి తీసుకెళ్లినట్లు సమాచారం. ఆమె గదికి తాళం వేసి వెంట తీసుకెళ్లడమే కాక, తాము వచ్చే దాకా ఆ గది తలుపులు తెరవద్దని ఇంటి యజమానికి హుకుం జారీ చేసినట్లు తెలిసింది. అయితే, శ్రీవిద్యను పోలీసులే కిడ్నాప్ చేశారని ఆమె తండ్రి నర్ల సుధాకర్ శర్మ ఆరోపిస్తున్నారు.

(10వ పేజీ తరువాయి)

7) A2/56/2020
గ్రామము: చింతరేవుల మండలం: ధరూర్ జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) 1L of 2R of D4 Canal

క్రమ సం.	సర్వే నం / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఇతర	భూమి వర్గీకరణ మెట్ట/తరి	సేకరించవలసిన విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పశ్చిమం	చెట్లు		నిర్మాణం	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	481	పట్టా	మెట్ట	0.25	1. ముత్త భగవంతు తండ్రి సవారన్న 2. ముత్త జగన్నాథం తండ్రి ఆంజనేయులు 3.ముత్త మాణిక్యమ్మ భర్త లేట్ ముత్త ఆంజనేయులు 4. ఐమ్మంపాడు గోవర్ధన్ తండ్రి బోయ బుడ్డన్న 5. ముత్త అమరేష్ తండ్రి సవారన్న 6. ముత్త రంగన్న తండ్రి ముత్త సవారన్న 7. జక్కుల రేణుకాదేవి భర్త జక్కుల రాములు 8. ముత్త లక్ష్మన్న తండ్రి ముత్త సవారన్న 9.ఐమ్మంపాడు మహేశ్వరి భర్త ఐమ్మంపాడు గోవిందు 10.ముత్త ఐమ్మంపాడు గోవర్ధన్ తండ్రి బోయ బుడ్డన్న 11. ఐమ్మంపాడు మహానంది భర్త బుడ్డన్న 12. ఐమ్మంపాడు గోవిందు తండ్రి బుడ్డన్న 13. ఐమ్మంపాడు చిన్నయ్య తండ్రి ఐమ్మంపాడు బుడ్డన్న 14.ఎస్.విజయ భాస్కర్ తండ్రి ఎస్. క్రిష్ణమూర్తి	-	-	-	-	-	-	-	-
2	497	పట్టా	మెట్ట	0.525	1.ఉమాదేవి అలియాస్ దాసరి భర్త డి. శ్రీనివాసులు 2. దాసరి ప్రకాష్ తండ్రి దాసరి లక్ష్మన్న 3. జటిక శివాజి తండ్రి లేట్ జటిక రాముడు 4. లక్ష్మన్న తండ్రి సవారన్న 5.ఆంజనేయులు తండ్రి హన్మంతు 6.జి. కిషోర్ తండ్రి జి. సవారన్న 7. లక్ష్మన్న తండ్రి సవారన్న 8. దండు వీరన్న తండ్రి కుర్మన్న 9. దాసరి లక్ష్మన్న తండ్రి తిమ్మన్న 10. గోపాల్ తండ్రి బుడ్డన్న 11. దండు వీరన్న తండ్రి కుర్మన్న 12.దండు గోపాల్ తండ్రి కుర్మన్న 13. దాసరి లక్ష్మీదేవి భర్త వెంకట్రాములు 14. దండు వెంకట్రాములు తండ్రి దండు దుబ్బన్న 15. దండు బజ్జి తండ్రి దండు దుబ్బన్న 16. దాసరి ఈరమ్మ భర్త దాసరి పెంటన్న 17. రామన్న తండ్రి శీలన్న 18. బోయ రామాంజనేయులు తండ్రి శీలన్న 19.దాసరి సుజాత భర్త దాసరి ప్రకాష్	-	-	-	-	-	-	-	-
3	498	పట్టా	మెట్ట	1.125	1. దండు పద్మమ్మ భర్త లేట్ దండు లక్ష్మన్న 2. దండు రాముడు తండ్రి తిప్పన్న 3. దండు లక్ష్మన్న తండ్రి తిప్పన్న 4. వెంకటన్న తండ్రి తిప్పన్న 5. దండు కుర్మన్న తండ్రి దండు తిప్పన్న 6. దండు ఆంజనేయులు తండ్రి లక్ష్మన్న 7. వెంకటన్న తండ్రి తిప్పన్న 8. వెంకటేశ్వరమ్మ భర్త కుర్మన్న 9. ఎస్. మనోజ్ తండ్రి చిన్న మాదయ్య 10. లక్ష్మన్న తండ్రి సవారన్న 11. డి. ఆంజనేయులు తండ్రి కుర్మన్న 12. దండు గోపాల్ తండ్రి కుర్మన్న 13. కురమన్న తండ్రి లక్ష్మన్న 14. దండు వెంకట్రాములు తండ్రి దండు దుబ్బన్న 15. దండు పెద్ద వెంకట్రాములు తండ్రి దండు పెద్ద సవారన్న 16. దండు రాములు తండ్రి లక్ష్మన్న 17.తిమ్మన్న తండ్రి లక్ష్మన్న 18. దాసరి ఈరమ్మ భర్త దాసరి పెంటన్న 19. బోయ మునెమ్మ భర్త హనుమంతు	-	-	-	-	-	-	-	-
4	499	పట్టా	మెట్ట	0.675	1.బోయ హనుమంతు తండ్రి గోవిందు 2. చిన్న సవారన్న తండ్రి కుర్మన్న 3. దండు సవారన్న తండ్రి దండు కుర్మన్న 4. సావిత్రి భర్త జి. ఆంజనేయులు 5. మహేశ్వరమ్మ భర్త లేట్ లక్ష్మన్న 6. భువని ముద్దమ్మ భర్త లక్ష్మన్న 7. బోయ హన్మంతు తండ్రి గోవిందు 8. లక్ష్మన్న తండ్రి గోవిందు 9. సావిత్రి భర్త ఆంజనేయులు	-	-	-	-	-	-	-	-
5	500	పట్టా	మెట్ట	0.575	1. గోవిందమ్మ భర్త కావలి ఆయ్యప్ప 2. ఆదిమెమ్మ భర్త చిన్న బజారి 3. గాళ్ళ అశోక్ తండ్రి ముద్దిరెడ్డి 4. ముత్త జగనాథం తండ్రి ఆంజనేయులు 5. పార్వతమ్మ భర్త జనార్ధన్ 6. గాళ్ళ శేఖర్ తండ్రి ముద్దిరెడ్డి 7. గాయత్రి భర్త రాము 8. గౌని శివంది భర్త భీమన్న 9. ముత్త అమరేష్ తండ్రి సవారన్న 10. గాళ్ళ లక్ష్మమ్మ భర్త ముద్దిరెడ్డి 11. ముత్త భగవంతు తండ్రి సవారన్న 12. గాళ్ళ గాలిరెడ్డి తండ్రి రామన్న 13. జి.హరీష్ తండ్రి వెంకట్ రెడ్డి 14. సరస్వతి భర్త వెంకటయ్య	-	-	-	-	-	-	-	-
6	547	పట్టా	మెట్ట	0.825	1.దాసరి ఆంజనేయులు తండ్రి దాసరి తిమ్మన్న 2. నగన్న జై లక్ష్మన్న తండ్రి తిప్పన్న 3. దాసరి ఆంజనేయులు తండ్రి దాసరి తిమ్మన్న 4. చెవిటమ్మోల మునెప్ప తండ్రి సి. చిన్న హన్మంతు 5. దాసరి లక్ష్మన్న తండ్రిదాసరి తిమ్మన్న 6. ఎ. వేణు తండ్రి ఎ. నరేష్	-	-	-	-	-	-	-	-
		విస్తీర్ణము 3.975											

8) A2/57/2020
గ్రామము: చింతరేవుల మండలం: ధరూర్ జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) 1R of 4L of D4 Canal

క్రమ సం.	సర్వే నం / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఇతర	భూమి వర్గీకరణ మెట్ట/తరి	సేకరించవలసిన విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పశ్చిమం	చెట్లు		నిర్మాణం	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	355	పట్టా	మెట్ట	0.175	1. గాళ్ళ శివారెడ్డి తండ్రి రాయన్న 2. శంకరమ్మ భర్త శంకరన్న 3. గాళ్ళ అంజనమ్మ భర్త రామన్న 4. గుడిసె సుగుణమ్మ భర్త సవారన్న 5. శంకరమ్మ భర్త శంకరన్న 6. గాళ్ళ ఆంజనేయులు తండ్రి రాయన్న 7. గుడిసె చిన్న ఈశ్వరయ్య తండ్రి సవారన్న	-	-	-	-	-	-	-	-
2	356	పట్టా	మెట్ట	0.20	1. అంజనమ్మ భర్త సవారన్న 2. మోహన్ తండ్రి మేకల భీమ్ రెడ్డి అలియాస్ భీమ్ 3. లక్ష్మి రెడ్డి తండ్రి మేకల భీమ్ రెడ్డి అలియాస్ భీమ్ 4. జి. వెంకట్ రాజు తండ్రి జి.బాల్ రాజ్ 5. సంతిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి ఎస్. రవిందర్ రెడ్డి 6. ఎస్. వెంకట్ రాములు తండ్రి యస్. భీమన్న 7. దేరెడ్డి మల్లా రెడ్డి తండ్రి రామకృష్ణా రెడ్డి 8. ఆంజనేయులు తండ్రి క్రిష్టా రెడ్డి 9. గాళ్ళ సల్పన్న తండ్రి సవారెడ్డి 10. ఉరేష్ తండ్రి కిష్టా రెడ్డి 11. శ్రీనివాసులు తండ్రి కిష్టారెడ్డి 12. అనంతమ్మ భర్త భీంరెడ్డి 13. యమా రెడ్డి తండ్రి మేకల భీంరెడ్డి అలియాస్ భీమ్ 14. గునుకుల కృష్ణా రెడ్డి తండ్రి గునుకుల రామా రెడ్డి 15. నాయకి రమేష్ తండ్రి బొజ్జన్న 16. యస్. వెంకట్రాములు తండ్రి యస్. భీమన్న 17. బారతి చీమలల భర్త జంగి రెడ్డి చీమలల	-	-	-	-	-	-	-	-
3	357	పట్టా	మెట్ట	1.50	1. వి. నాగరాణి భర్త లేట్ వి. వెంకట్రాములు 2. జి.సురేందర్ తండ్రి జి.భరత్ రెడ్డి 3. గాళ్ళ శివారెడ్డి తండ్రి రాయన్న 4. గాళ్ళ సల్పన్న తండ్రి సవారెడ్డి 5. కరపాటి నరేష్ కుమార్ తండ్రి కరపాటి నర్సన్న	-	-	-	-	-	-	-	-
4	380	పట్టా	మెట్ట	0.775	1. జోష్ని లక్ష్మీదేవమ్మ భర్త శేషవచారి	-	-	-	-	-	-	-	-
5	362	పట్టా	మెట్ట	0.05	1. యస్.రాధ భర్త యస్.చిన్న మాదయ్య	-	-	-	-	-	-	-	-
6	363	పట్టా	మెట్ట	0.325	1.అనంతమ్మ భర్త ఆంజనేయులు 2.సత్యమ్మ భర్త రాములు 3.శాంతమ్మ భర్త బొగ్గం బవియన్న 4.బి.గోవిందమ్మ భర్త బి.హనుమంతు 5.భీమన్న తండ్రి యల్లప్ప 6.బి.ఎల్లప్ప తండ్రి భీమన్న 7.హరిజన్ శారద భర్త బాబు 8.శ్రీనివాసులు తండ్రి పెద్ద వెంకటేష్ 9.గోవిందమ్మ భర్త రాముడు 10.ఉలిగమ్మ భర్త బొగ్గోనిబాయి ఎల్లప్ప 11.మ్యాకల జయన్న తండ్రి హనుమన్న 12.బి.మీనాక్షి భర్త సురేష్ 13.బాగోనిబాయి రామన్న తండ్రి భీమన్న 14.రాముడు తండ్రి బుడ్డ హన్మన్న 15.హ.ఆంజనేయులు తండ్రి భీమన్న 16.హన్మంతు తండ్రి భీమన్న 17.వెంకటయ్య తండ్రి నర్సన్న 18.బాగోనిబావి ఆయ్యన్న తండ్రి భీమన్న 19.కుమారి జయలక్ష్మి భర్త సిద్దన్న 20.ఆంజనేయులు తండ్రి నర్సన్న 21.పద్మ భర్త వెంకటయ్య 22.గోవిందమ్మ భర్త తిరుపతన్న 23.గోవిందమ్మ భర్త రాముడు 24.హనుమక్క భర్త గోకారప్ప	-	-	-	-	-	-	-	-
		విస్తీర్ణము 3.025											

9) A2/260/2020
గ్రామము: చింతరేవుల మండలం: ధరూర్ జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) D4/4L Minor Canal

క్రమ సం.	సర్వే నం / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఇతర	భూమి వర్గీకరణ మెట్ట/తరి	సేకరించవలసిన విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పశ్చిమం	చెట్లు		నిర్మాణం	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	226	పట్టా	మెట్ట	0.075	1.ముష్టి సవారన్న తండ్రి ముత్యాలు 2.బి.సుజాత భర్త బి.రాములు 3.మఠం వెంకటన్న తండ్రి పెద్ద ఎర్రన్న 4.యస్.శివకుమార్ తండ్రి నాగరప్ప 5.బోయ రాములు తండ్రి ఎర్ర సవారన్న 6.సత్యమ్మ భర్త రాములు 7.ఆంజనేయులు తండ్రి పెద్ద ఎర్రన్న 8.బి.పరశురాముడు తండ్రి బి.చిన్నయ్య 9.వెంకటమ్మ భర్త ముష్టి పెద్ద సవారన్న 10.బి.పరశురాముడు తండ్రి బి.చిన్నయ్య 11.జి.జగన్ మోహన్ రెడ్డి తండ్రి జి.తిమ్మారెడ్డి 12.బోయ రంగన్న తండ్రి సవారన్న 13.నాగరాజు తండ్రి సవారన్న 14.బోయ కొండన్న తండ్రి సవారన్న 15.బి.రాములు తండ్రి సవారన్న	-	-	-	-	-	-	-	-
2	353	పట్టా	మెట్ట	0.375	1.ఎమ్.నాగరాజు తండ్రి పరమేష్ 2.ఎ.రవి తండ్రి ఎ.బజారన్న 3.నాయకి రమేష్ తండ్రి బొజ్జన్న 4.సంతిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి ఎస్.రవిందర్ రెడ్డి 5.ఎస్.వెంకట్రాములు తండ్రి ఎస్.భీమన్న 6.జె.వరలక్ష్మి అలియాస్ సునీత భర్త ఎ.రవి 7.ఎమ్.భీమేష్ తండ్రి ఎమ్.గోవిందు 8.నాక లక్ష్మమ్మ భర్త రామన్న 9.దేరెడ్డి మల్లారెడ్డి తండ్రి రామక్రిష్ణా రెడ్డి 10.గునుకుల కృష్ణా రెడ్డి తండ్రి గునుకుల రామా రెడ్డి 11.మంగలి శ్రీపన్న తండ్రి అమ్మన్న	-	-	-	-	-	-	-	-
3	354	పట్టా	మెట్ట	0.675	1.తాయన్న 2.బీచుక్క భర్త దాసన్న 3.దేరెడ్డి మల్లా రెడ్డి తండ్రి రామకృష్ణా రెడ్డి 4.నాయకి రమేష్ తండ్రి బొజ్జన్న 5.ఎస్.వెంకట్రాములు తండ్రి యస్.భీమన్న 6.గునుకుల కృష్ణా రెడ్డి తండ్రి గునుకుల రామా రెడ్డి 7.సంతి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి ఎస్.రవిందర్ రెడ్డి	-	-	-	-	-	-	-	-
4	355	పట్టా	మెట్ట	1.15	1.గాళ్ళ శివారెడ్డి తండ్రి రాయన్న 2.శంకరమ్మ భర్త శంకరన్న 3.గాళ్ళ అంజనమ్మ భర్త రామన్న 4.గుడిసె సుగుణమ్మ భర్త సవారన్న 5.శంకరమ్మ భర్త శంకరన్న 6.గాళ్ళ ఆంజనేయులు తండ్రి రాయన్న 7.గుడిసె చిన్న ఈశ్వరయ్య తండ్రి సవారన్న	-	-	-	-	-	-	-	-
5	356	పట్టా	మెట్ట	1.45	1.అంజనమ్మ భర్త సవారన్న 2.మోహన్ తండ్రి మేకల భీమ్ రెడ్డి అలియాస్ భీమ్ 3.లక్ష్మి రెడ్డి తండ్రి మేకల భీమ్ రెడ్డి అలియాస్ భీమ్ 4.జి.వెంకట్ రాజు తండ్రి జి.బాల్ రాజ్ 5.సంతిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి ఎస్.రవిందర్ రెడ్డి 6.ఎస్.వెంకట్ రాములు తండ్రి యస్.భీమన్న 7.దేరెడ్డి మల్లా రెడ్డి తండ్రి రామకృష్ణా రెడ్డి 8.ఆంజనేయులు తండ్రి క్రిష్టా రెడ్డి 9.గాళ్ళ సల్పన్న తండ్రి సవారెడ్డి 10.ఉరేష్ తండ్రి కిష్టా రెడ్డి 11.శ్రీనివాసులు తండ్రి కిష్టా రెడ్డి 12.అనంతమ్మ భర్త భీంరెడ్డి 13.యమా రెడ్డి తండ్రి మేకల భీంరెడ్డి అలియాస్ భీమ్ 14.గునుకుల కృష్ణా రెడ్డి తండ్రి గునుకుల రామా రెడ్డి 15.నాయకి రమేష్ తండ్రి బొజ్జన్న 16.యస్.వెంకట్రాములు తండ్రి యస్.భీమన్న 17.బారతి చీమల భర్త జంగి రెడ్డి చీమల	-	-	-	-	-	-	-	-
		విస్తీర్ణము 3.725											

10) A2/263/2020
గ్రామము: చింతరేవుల మండలం: ధరూర్ జిల్లా:జోగులాంబ గద్వాల
Package No. 99 (B) D4/5L Minor Canal

క్రమ సం.	సర్వే నం / సబ్ డివిజన్	పట్టా/ఇనాం ఇతర	భూమి వర్గీకరణ మెట్ట/తరి	సేకరించవలసిన విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పశ్చిమం	చెట్లు		నిర్మాణం	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	165	పట్టా	మెట్ట	0.175	1.గోవిందు తండ్రి పెద్దన్న 2.బి.నాంచారి భర్త దాసన్న 3.హరిజన్ హన్మంతు తండ్రి పెద్దన్న 4.గండం రంగన్న తండ్రి పెద్ద ఎల్లప్ప 5.వర్కన్న తండ్రి గడ్డలన్న 6.వర్కుల లక్ష్మన్న తండ్రి భీమన్న 7.హరిజన్ వెంకటన్న తండ్రి గడ్డలన్న 8.హరిజన్ చిన్న యల్లప్ప తండ్రి మునిలయ్య 9.ఎమ్.రవన్న తండ్రి హనుమన్న 10.వెంకటన్న తండ్రి హనుమన్న 11.వర్కుల శ్రీరాములు తండ్రి భీమన్న 12.హరిజన్ ఆంజనేయులు తండ్రి గడ్డలన్న 13.భీమన్న తండ్రి పెద్ద ఎల్లప్ప 14.రామాంజనేయులు తండ్రి భీమన్న 15.పెద్ద ఆంజనేయులు తండ్రి హన్మన్న	-	-	-	-	-	-	-	-
2	179	పట్టా	మెట్ట	0.45	1.కుంటే రాఘవేంద్ర తండ్రి హన్మంతు 2.తెలుగు శంకరమ్మ భర్త తెలుగు హన్మంతు 3.తెలుగు ఆంజనేయులు తండ్రి ఎల్లన్న 4.బి.రామక్రిష్ణ తండ్రి టి.వెంకటేష్ 5.ఐన్నూర్ సరళ భర్త మదుమోహన్ 6.కె.పద్మ భర్త కె.వెంకటేష్ 7.ఐన్నూర్ మదుమోహన్ తండ్రి వెంకటస్వామి 8.తెలుగు హన్మన్న తండ్రి వాసన్న 9.గుండె హన్మన్న భర్త చిన్నయ్య 10.టి.పద్మ భర్త టి.ఆంజనేయులు	-	-	-	-	-	-	-	-
3	180	పట్టా	మెట్ట	0.825	1.పోలు భీంరెడ్డి తండ్రి హన్మన్న 2.పోలు సాయన్న తండ్రి హన్మన్న 3.గౌని మహేశ్వరమ్మ భర్త గౌని గోవర్ధన్ 4.పి.పార్వతమ్మ భర్త లక్ష్మీ రెడ్డి	-	-	-	-	-	-	-	-
4	181	పట్టా	మెట్ట	1.50	1.పోలు భీంరెడ్డి తండ్రి హన్మన్న 2.కె.పావని భర్త కిష్టా రెడ్డి 3.పద్మమ్మ భర్త బుర్రు కృష్ణయ్య 4.పి.పార్వతమ్మ భర్త లక్ష్మీ రెడ్డి 5.ఐన్నూర్ సరళ భర్త మదుమోహన్ 6.లింగంపల్లి గోవర్ధన్ రెడ్డి తండ్రి శివరామ్ రెడ్డి 7.కె.క్రిష్ణా రెడ్డి తండ్రి సోమిరెడ్డి 8.వెంకటమ్మ భర్త సవా రెడ్డి 9.అయ్యన్న తండ్రి సవారన్న 10.పోలు సాయన్న తండ్రి హన్మన్న	-	-	-	-	-	-	-	-
5	185	పట్టా	మెట్ట	0.50	1.బి.దేవ వరం తండ్రి హన్మన్న 2.పి.వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి 3.వి.సుమిత్ర భర్త విప్రభాకర్ 4.దుర్వ పురుషోత్తముడు తండ్రి శంకరన్న 5.కె.క్రిష్ణా రెడ్డి తండ్రి సోమి రెడ్డి 6.టి.ఏసన్న తండ్రి హన్మన్న 7.కె.పావని భర్త క్రిష్ణారెడ్డి 8.దుర్వ సవారన్న తండ్రి శంకరన్న 9.కె.రఘు రాములు తండ్రి కె.బోజన్న 10.వి.సుమిత్ర భర్త వీప్రభాకర్	-	-	-	-	-	-	-	-
		విస్తీర్ణము 3.45											
మొత్తం విస్తీర్ణము 51.925													

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా, ప్రత్యేక ఉపకలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గద్వాల	సం/- అదనపు కలెక్టర్, జోగులాంబ గద్వాల జిల్లా	సం/- కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా

DIPR RO.NO:413/LA-PP/ADVT/PUBLICATION/2025-26

గొడవలను మాకు వదిలేయండి

- రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయండి
- రాంచందర్‌రావుకు అమిత్ షా దిశానిర్దేశం



న్యూఢిల్లీ/హైదరాబాద్/కరీంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీ నేతల మధ్య ఉన్న సమస్యలను తాము చూసుకుంటామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. నేతల గొడవలను తమకు వదిలేసి రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంచందర్‌రావు గురువారం అమిత్ షాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర పార్టీలో ఇటీవలి పరిణామాలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని జాతీయ నాయకత్వానికి వదిలేయాల ని అమిత్ షా చెప్పినట్లు బీజేపీ వర్గాల కథనం. బీజేపీకి సానుకూల వాతావరణం ఉందని తమ సర్వేల్లోనూ ఆ విషయం వెల్లడైందని అన్నట్లు సమాచా రం. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కుమ్మక్కు: డీకే అరుణ

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు మరోసారి బహిర్గతమయ్యాయని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ ఫోన్ ట్యాపింగ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారని, ఇప్పుడేమో.. ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా.. అని అంటున్నారన్నారు. గతంలో రేవంత్ చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్‌ఎస్‌తో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని ఒక ప్రకటనలో విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీని విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్‌కు లేదని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రతిపాదికన క్యాబినెట్‌లో చోటిచ్చి రిజర్వేషన్ల బిల్లుపై ప్రధాని మోదీని ప్రశ్నించాలన్నారు.

28న సిట్ విచారణకు బండి సంజయ్

ట్యాపింగ్ కేసులో విచారణకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈ నెల 28న సిట్ ముందు హాజరుకానున్నారు.ఈ కేసులో విచారణకు హాజరు కావాలని సంజయ్‌కి 17న సిట్ నోటీసులిచ్చింది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున 28న ఆయన సిట్ ముందు హాజరై, వాంగ్మూలం ఇవ్వనున్నారు.

బనకచర్లకు అనుమతులు ఇవ్వొద్దు

ఆ ప్రక్రియను చేపట్టొద్దు.. ఏపీ నివేదికను పక్కనపెట్టండి.. ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన



- పోలవరం నిర్వహణలో మార్పులకు చాన్స్
- బ్యాక్ వాటర్‌తో తెలంగాణకు ముంపు
- ఇప్పటికే కృష్ణా బేసిన్‌లో తీవ్ర నీటి కొరత
- కేంద్ర జలశక్తి శాఖకు తెలంగాణలేఖ

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు జారీ చేసే ప్రక్రియను చేపట్టరాదని కేంద్ర జలశక్తి శాఖను తెలంగాణ కోరింది. ఈ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎఫ్‌ఆర్)ను అందించగా.. దానిపై అభిప్రాయాలు వ్యక్తం చేయాలని మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. దాంతో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా.. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014, గోదావరి ట్రిబ్యునల్ తీర్పు, పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన పర్యావరణ అనుమతికి వ్యతిరేకమని లేఖలో పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు తెలంగాణ సమ్మతి తెలిపినట్టు భావించాలని పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్ 90(3)లోని నిబంధన 'గోదావరి-బనకచర్ల'కు వర్తించదని తెలిపారు. 'పోలవరం' విస్తరణలో భాగంగా చేపట్టిన 'బనకచర్ల'కు తెలంగాణ సమ్మతి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. బనకచర్లతో పోలవరం ప్రాజెక్టు ఆపరేషన్ ప్రొటోకాల్‌లో తీవ్ర మార్పులు చోటుచేసుకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'అన్ని మిగులు జలాలూ ఉమ్మడి ఏపీకి చెందుతాయని గోదావరి ట్రిబ్యునల్ తీర్పులో ఉంది. ఆ జలాల ఆధారంగా ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు ఉమ్మడి ఏపీ నుంచి వేరుపడిన తెలంగాణ సమ్మతి తప్పనిసరి. ఈ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. బేసిన్‌లో చివరి రాష్ట్రం కావడంతో బనకచర్లను చేపట్టే హక్కు తమకు ఉందని ఏపీ పేర్కొనడం గోదావరి ట్రిబ్యునల్ తీర్పును వక్రీకరించడమే అవుతుంద'ని పేర్కొన్నారు. కేంద్రం బనకచర్ల పీఎఫ్‌ఆర్‌ను వెంటనే పక్కనపెట్టాలని కోరారు.ఈ ప్రాజెక్టుతో గోదావరిలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వరద జలాల పంపిణీపై ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి ప్రస్తావన లేదని లేఖలో పేర్కొన్నారు.

రేపు ఉద్యోగుల జేఏసీ ప్రత్యక్ష సమావేశం

హైదరాబాద్/సంగారెడ్డి అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 17 నెలలుగా వేచి చూసినా ఫలితం లేదని, ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అని పేర్కొంది. 'పెండింగ్‌లో ఉన్న రూ.9 వేల కోట్ల బిల్లులు వెంటనే చెల్లించాలి. ఐదు కరువు భత్యాలు తక్షణమే విడుదల చేయాలి. ఆరోగ్య రక్షణ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి. సీపీఎస్‌ను రద్దు చేయాలి. 51% ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలి. వివిధ కారణాలతో సస్పెండ్ అయిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. గచ్చిబౌలిలోని స్థలాలను భాగ్యనగర్ టీఎన్జీవోలకు కేటాయించాలి' తదితర డిమాండ్లు ప్రధానంగా జేఏసీ తెలిపింది. జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ శాఖల్లో పదోన్నతుల కమిటీలను ఏర్పాటు చేసి జాప్యం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం నుంచి హామీలే తప్ప ఇచ్చిన మాట నెరవేరడం లేదని, అందుకే శనివారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

సుపారీ ఇచ్చి భర్తను చంపించిన భార్య!

మల్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో గంజాయి కేసులో ముగ్గురు పట్టుబడటం.. స్థానికంగా రెండేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసు మిస్టరీని తేటతెల్లం చేసింది. జూదానికి, తాగుడుకు బానిసై.. ఇంట్లోని వస్తువులను తెగనమ్ముతూ తనను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్న భర్త తీరు పట్ల విసిగిపోయిన భార్య.. సుపారీ ఇచ్చి అతడిని చంపించింది. నిందితులు శవాన్ని తగులబెట్టడంతో అది ఎవరిదనేది గుర్తించడం పోలీసులకు కష్టమైంది. తాజాగా గంజాయి కేసులో పట్టుబడిన ముగ్గురిని నాటి హత్య ఘటనలో నిందితులుగా పోలీసులు గుర్తించారు. వీరితో పాటు హతుడి భార్య, మరొకరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మల్యాల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ రఘుచందర్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలోని సాయిరాంనగర్ కాలనీకి చెందిన సిం గం నడిపి గంగాధర్(45)కు భార్య సంధ్య, ఇద్దరు కూతుళ్లున్నారు. గంగాధర్ మద్యానికి బానిసయ్యాడు. రోజూ తాగి భార్య సంధ్యను వేధిస్తుండేవాడు. పెద్ద కుమార్తె పెళ్లికి భర్తే అడ్డుపడటంతో రూ.10వేలు ఇస్తానని ఆశపెట్టి.. అతడిని శాంతింపజేసి వివాహం జరిపించిందామె. తర్వాత.. గంగాధర్, తరచూ కూతురు అత్తగారింటికి వెళ్లి అల్లుడితో గొడవ పడుతుండటంతో సంధ్య విసిగిపోయింది. భర్తను చంపితే తప్ప ప్రశాంతంగా బతకలేమని భావించింది. తన నిర్ణయాన్ని భర్త అన్న కుమారుడైన సింగం గ్రాహిత్, అతడి తల్లి మమతకు తెలిపింది. రూ.40 వేలు ఇస్తే.. గంగాధర్ హత్య కోసం ముగ్గురిని తీసుకొస్తానని గ్రాహిత్ చెప్పాడు. ఆ మొత్తాన్ని ఆమె ఇవ్వడంతో అతడు మెట్‌పల్లికే చెందిన అబ్దుల్ అఫ్సర్, చెన్న నిఖిల్, పవన్‌తో మాట్లాడుకున్నాడు. 2023 మార్చి 12న అద్దె కారులో సంధ్య, గ్రాహిత్, అఫ్సర్, నిఖిల్ పవన్, మమత కలిసి గంగాధర్‌ను ఎక్కించుకొని కొండగట్టుకు వెళ్లారు. అక్కడ ఓ టేకు తోట సమీపంలోకి తీసుకెళ్లి మద్యం తాగించారు. అనంతరం గంగాధర్ మెడ చుట్టూ వైరు బిగించి ఊపిరాడకుండా చేసి చంపారు. అనంతరం.. మృతదేహంపై అక్కడి చెత్తనంతా పోగేసి తగులబెట్టి వెళ్లిపోయారు. తర్వాత ఊర్లో.. గంగాధర్ గురించి ఎవరు అడిగినా తమను వదిలేసి వెళ్లిపోయాడని సంధ్య చెబుతుండేది. అప్పట్లోనే పోలీసులు సగం కాలిన మృతదేహాన్ని కనుగొని కేసు నమోదు చేశారు. కాగా ఈనెల 17న పోలీసులు గంజాయి కేసులో గ్రాహిత్, అఫ్సర్, నిఖిల్‌ను అరెస్టు చేశారు. విచారణలో భాగంగా నిందితుల ఫోన్లలో గంగాధర్ హత్య తాలూకు దృశ్యాలను గమనించారు. నిందితులను ప్రశ్నించడంతో తామే చంపామని వారు అంగీకరించారు. గ్రాహిత్, అఫ్సర్, నిఖిల్, పవన్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. గురువారం హతుడు గంగాధర్ భార్య సంధ్యను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో ఆరో నిందితురాలు, గ్రాహిత్ తల్లి మమత గతంలోనే చనిపోయింది.

హైదరాబాద్ - విజయవాడ బస్సుల్లో చార్జీలపై రాయితీ !

హైదరాబాద్ సిటీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ నుంచి విజయవాడ మార్గంలో నడిచే టీజీఎస్ ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలపై ఆర్టీసీ రాయితీ ప్రకటించింది. టికెట్ చార్జీలపై 16 నుంచి 30 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నామని బీహెచ్‌ఈఎల్ డిపో మేనేజర్ సుధా గురువారం ప్రకటించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ రూట్‌లో నడిచే అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో శుక్రవారం నుంచి ఈ రాయితీ అమలవుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెలంగాణ ఫీనిక్స్ పక్షిలా ఎగిరింది

- 18 నెలల్లో 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- పారిశ్రామికాభివృద్ధికి అపార అవకాశాలు
- 'ఇన్వెస్టోపియా గ్లోబల్'లో మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్, జూలై 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను కోరారు. గురువారం హెచ్‌ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 'ఇన్వెస్టోపియా గ్లోబల్' పేరిట నిర్వహించిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎగిరి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింద'ని అన్నారు. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైందని, ఇది జాతీయ సగటు (7.6%) కంటే ఎక్కువని చెప్పారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉందన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్స్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్), మెట్రో ఫేజ్-2 తదితరాలు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ.. ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోందన్నారు. గత 18 నెలల్లో తెలంగాణ కొత్తగా రూ.3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించిందని చెప్పారు. 2024-25లో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయన్నారు. ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి యూఏఐ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. యూఏఈలాగే, తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, టీజీఐఐసీ ఎండీ కే శశాంక, యుఏఈ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

నల్లబాలు ఇంటికి కేటీఆర్

- ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారు బెదిరింపులకు భయపడవద్దు
- శశిధర్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు జరుపుకొన్న కేటీఆర్
- కేటీఆర్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు



కేసీఆర్ ఆశీర్వాదం తీసుకుంటున్న మాజీ మంత్రి కేటీఆర్

రామచంద్రాపురం టౌన్/మర్కుక్/హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతు నొక్కుతోందని, బెదిరింపులకు భయపడవద్దని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధి పోచారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సోషల్‌మీడియా కార్యకర్త శశిధర్‌గౌడ్ (నల్లబాలు) ఇంటికి కేటీఆర్ వచ్చా రు. సామాజిక మాధ్యమంలో సర్కారుకు వ్యతిరేకం గా పోస్టులు పెట్టారంటూ ఇటీవల శశిధర్‌గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా శశిధర్‌గౌడ్ ఇంటికి వచ్చిన కేటీఆర్.. ఆయనతో పాటు భార్య స్ఫూర్తి, తల్లి విజయలక్ష్మిలతో మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకొన్నారు. ఇక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజాసమస్యలపై స్పం దించిన వారిపై కేసులు పెట్టి, బీఆర్‌ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కేసులు పెట్టినా భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించాలని, అందరికీ అండగా ఉంటామని భరోసానిచ్చారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే వివేకానందగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులున్నారు.

తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్

పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తండ్రి, బీఆర్‌ఎస్ అధినేత, కేసీఆర్, తల్లి శోభమ్మ ఆశీస్సులు అందుకున్నారు. భార్య శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి సిద్దిపేట జిల్లాలోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న కేటీఆర్.. తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్.. కేటీఆర్‌ను ఆలింగనంచేసుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని తాజా పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించారు. ప్రజల క్షేమం కోసం రాత్రింబవళ్లు పనిచేయాల్సిన అవసరముందని కేసీఆర్ కేటీఆర్‌కు సూచించారని సమాచారం. కాగా, తెలంగాణభవన్‌లో కార్యకర్తల మధ్య కేటీఆర్ భారీ కేక్‌ను కట్‌చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కేటీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని.. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు.

అన్నయ్యకు జన్మదిన శుభాకాంక్షలు..

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నయ్య.. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.



ఫైనల్లో హంపి

● టైటిల్‌పోరులో దివ్యతో అమీతుమీ
● చెస్ వరల్డ్‌కప్ భారత కొప్పులోకే
● సెమీస్‌లో టింగ్జీపై కోనేరు విజయం


దివ్య

బటూమి (జార్జియా): ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న మహిళల చెస్ వరల్డ్‌కప్ భారత్‌కు దక్కడం ఖాయమైంది. తెలుగు క్రీడాకారిణి కోనేరు హంపి అద్భుత విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన హోరాహోరీగా సాగిన సెమీస్‌లో హంపి 5-3తో చైనా జీఎం లీ టింగ్జీని ఓడించింది. అంతకుముందు జరిగిన రెండు క్లాసిక్ గేమ్‌లు 1-1తో డ్రా అయ్యాయి. ఇక టైబ్రేక్‌లో 15 నిమిషాల తొలి రెండు ర్యాపిడ్ గేమ్‌లు టై అయ్యాయి. ఆ తర్వాత జరిగిన 10 నిమిషాల ర్యాపిడ్ గేముల్లోని తొలి పోరులో టింగ్జీ గెలిచింది. మిడిల్ గేమ్‌లో పాన్‌ను చేజార్చుకొన్న కోనేరు.. ఎండ్ గేమ్‌లో ఇబ్బందుల్లో పడింది. దీంతో రెండో గేమ్‌ను డ్రా చేసుకుంటే చాలు..లీ ఫైనల్‌కు చేరుతుంది. అందుకు తగ్గట్టుగానే టింగ్జీ బోర్డుపై పట్టుబిగించింది. గేమ్ దాదాపుగా డ్రాకు చేరువైంది. కానీ, పట్టు వదలకుండా పోరాడిన హంపి.. ఆ గేమ్‌ను గెలిచి 3-3తో సమం చేసింది. ఆ తర్వాత జరిగిన మూడో సెట్‌లోని రెండు బ్లిట్జ్ గేముల్లో భారత జీఎం పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. తొలి గేమ్‌లో తెల్లపావులతో ఆడిన హంపి.. లీని చిత్తు చేసింది. ఇక రెండో గేమ్‌ను డ్రా చేసుకొంటే హంపి ఫైనల్ చేరినట్టే. కానీ, సాంకేతికంగా మెరుగైన స్థితిలో ఉన్న కోనేరు.. టింగ్జీ ఆటకట్టించింది. దీంతో ఫైనల్ బెర్త్ దక్కించుకున్న హంపి..టీనేజ్ ఐఎం దివ్య దేశ్‌ముఖ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. బుధవారం నాటి పోరులో నెగ్గిన దివ్య ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఫైనల్ శనివారం నుంచి జరుగుతుంది.

వచ్చే ఏడాదీ ఇంగ్లండ్‌లో పర్యటన

భారత క్రికెట్ జట్ల షెడ్యూలు

మాంచెస్టర్: ప్రస్తుతం ఐదు టెస్టుల సిరీస్‌లో బిజీగా ఉన్న టీమిండియా వచ్చే ఏడాది కూడా ఇంగ్లండ్‌కు రానుంది. 2026, జూలై 1 నుంచి 19 వరకు ఇరు జట్ల మధ్య ఐదు టీ20, మూడు వన్డేల సిరీస్‌లు జరుగుతాయని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) వెల్లడించింది. అలాగే భారత మహిళల జట్టు కూడా మూడు టీ20ల సిరీస్, ఏకైక టెస్టు కోసం మరోసారి పర్యటించనుంది. మే 28 నుంచి జూన్ 1 వరకు ఇంగ్లండ్ మహిళల జట్టుతో పొట్టి ఫార్మాట్‌లో తలపడనుండగా, జూలై 10 నుంచి లార్డ్స్‌లో తొలిసారిగా మహిళల టెస్టు జరగనుంది.

ఆర్‌సీబీ, కేఎస్‌సీఏలపై చర్యలకు సిద్ధం

తొక్కిసలాట ఘటనపై కర్ణాటక కేబినెట్ నిర్ణయం

బెంగళూరు (ఆంధ్రజ్యోతి): బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మైకేల్ కున్హా కమిషన్ ఇచ్చిన నివేదికకు కర్ణాటక మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కమిషన్ సూచించిన విధంగా ఆర్‌సీబీ అనుబంధ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం, ఆ సంఘం అధ్యక్షుడు రఘురాంభట్, మాజీ అధ్యక్షుడు ఎ.శంకర్, మాజీ కోశాధికారి జయరాం, ఉపాధ్యక్షుడు ఈఎస్ రాజేష్ మెనన్, డాక్టర్ వెంకట వర్ధన్‌లపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

నటుడితో వీనస్ ఎంగేజ్‌మెంట్ !



వాషింగ్టన్: ఇటలీకి చెందిన నటుడు, రచయిత, దర్శకుడు ఆండ్రియా ప్రెటీ (37)తో తనకు నిశ్చితార్థం జరిగినట్టు వెటరన్ టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ వెల్లడించింది. 16 నెలలుగా ఒక్క టోర్నమెంట్ కూడా ఆడని 45 ఏళ్ల వీనస్ వాషింగ్టన్ డీసీ టోర్నీ బరిలో దిగింది. తొలి రౌండ్‌లో విజయం సాధించిన ఆమె..డబ్ల్యూటీఏ టూర్ మ్యాచ్ నెగ్గిన రెండో అతిపెద్ద వయస్సు క్రీడాకారిణిగా నిలిచింది.

బజ్‌బాల్ షో

● ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 225/2 ● చెలరేగిన ఓపెనర్లు డకెట్, క్రాలే
● భారత్ తొలి ఇన్నింగ్స్ 358 ● స్టోక్స్‌కు ఐదు వికెట్లు ● నాలుగో టెస్టు

మాంచెస్టర్: ఐదు టెస్టుల సిరీస్‌లో తొలిసారిగా ఇంగ్లండ్ తమ బజ్‌బాల్ ఆటను రుచి చూపించింది. బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్‌పై ఓపెనర్లు డకెట్ (100 బంతుల్లో 13 ఫోర్లతో 94), క్రాలే (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) వన్డే తరహాలో చెలరేగారు. దీంతో దాదాపు ఐదు పరుగుల రన్‌రేట్‌తో ఆతిథ్య జట్టు స్కోరు దూసుకెళ్లింది. ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగిన ఇంగ్లండ్.. గురువారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 46 ఓవర్లలో 225/2 స్కోరు సాధించింది. జడేజా, అన్షుల్‌కు ఒక్కో వికెట్ దక్కింది. ప్రస్తుతం 133 పరుగులు వెనుకబడి ఉండగా క్రీజులో పోప్ (20 బ్యాటింగ్), రూట్ (11 బ్యాటింగ్) ఉన్నారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులు చేసింది. పంత్ (54), శార్దూల్ (41), సుందర్ (27) రాణించారు. స్టోక్స్‌కు ఐదు, ఆర్చర్‌కు మూడు వికెట్లు దక్కాయి.

1 — భారత్ తరఫున టెస్టుల్లో ఎక్కువ సిక్సర్లు (90) బాదిన బ్యాటర్‌గా సెహ్వాగ్‌తో సమంగా నిలిచిన పంత్. అలాగే ఒకే సిరీస్‌లో ఎక్కువ (5) 50+ స్కోర్లు సాధించిన భారత కీపర్‌గా పంత్.

చెలరేగిన స్టోక్స్, ఆర్చర్: రెండో రోజు ఆటలో ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ ఐదు వికెట్లకు తోడు ఆర్చర్ చెలరేగి భారత్‌ను ఎక్కువ సేపు క్రీజులో నిలువనీయలేదు. దీంతో 264/4 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ మరో 94 పరుగులకు మిగిలిన ఆరు వికెట్లను కోల్పోయింది. తొలి సెషన్ రెండో ఓవర్‌లోనే జడేజా (20)ను ఆర్చర్ వెనక్కి పంపినా.. శార్దూల్‌కు సుందర్ సహకరించాడు. అయితే ఓ ఊరించే బంతికి శార్దూల్‌ను స్టోక్స్ అవుట్ చేయడంతో ఆరో వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే వర్షం కారణంగా ముందుగానే లంచ్ బ్రేక్‌కు వెళ్లారు. విరామం తర్వాత సుందర్, అన్షుల్ వికెట్లను ఒకే ఓవర్‌లో పడగొట్టిన స్టోక్స్ ఎనిమిదేళ్ల తర్వాత ఐదు వికెట్ల ఫీట్‌ను సాధించాడు. అటు పంత్.. ఆర్చర్ అద్భుత బంతికి బౌల్డయి తన పోరాటాన్ని ముగించాడు. కాసేపటికే బుమ్రా (4)ను సైతం ఆర్చర్ అవుట్ చేసి భారత్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. 21 పరుగుల వ్యవధిలోనే గిల్ సేన చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది.


డకెట్ (94)

ఓపెనర్ల జోరు: రెండో సెషన్ మధ్యలో తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ దూకుడే లక్ష్యంగా ముందుకు సాగింది. ఓపెనర్లు డకెట్, క్రాలే ధాటికి భారత పేస్ త్రయం బుమ్రా, అన్షుల్, సిరాజ్ ప్రభావం చూపలేదు. దీంతో టీ బ్రేక్ సమయానికి 14 ఓవర్లలోనే 77 పరుగులు సాధించింది. డకెట్‌కు తోడు..అటు ఆరంభంలో తడబడిన క్రాలే కూడా లయ అందుకోవడంతో వికెట్ కోల్పోకుండానే ఆతిథ్య జట్టు ఈ సెషన్‌ను ముగించింది. ఇక ఆఖరి సెషన్‌లో ఏకంగా 148 పరుగులు చేరాయి. జడేజా తొలి ఓవర్‌లోనే క్రాలే 6,4తో 15 రన్స్ రాబట్టాడు. ఇలా ఇద్దరూ అలవోకగా బౌండరీలు బాదేయడంతో 29వ ఓవర్‌లోనే స్కోరు 150 దాటింది. అయితే భారత్ ఎదురుచూపులకు జడేజా తెరదించుతూ 32వ ఓవర్‌లో క్రాలేను అవుట్ చేశాడు. అప్పటికే తొలి వికెట్‌కు 166 పరుగులు జత చేరడం విశేషం. ఆ తర్వాత శతకానికి అతి చేరువలో ఉన్న డకెట్‌ను అరంగేట్ర పేసర్ అన్షుల్ అవుట్ చేశాడు. అయితే పోప్, రూట్ జాగ్రత్తగా ఆడుతూ వికెట్‌ను కోల్పోకుండా ఆటను ముగించారు.

స్కోరు బోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) బ్రూక్ (బి) డాసన్ 58; రాహుల్ (సి) క్రాలే (బి) వోక్స్ 46; సాయి సుదర్శన్ (సి) కార్స్ (బి) స్టోక్స్ 61; గిల్ (ఎల్బీ) స్టోక్స్ 12; పంత్ (బి) ఆర్చర్ 54; జడేజా (సి) బ్రూక్ (బి) ఆర్చర్ 20; శార్దూల్ (సి) డకెట్ (బి) స్టోక్స్ 41; సుందర్ (సి) వోక్స్ (బి) స్టోక్స్ 27; అన్షుల్ (సి) స్మిత్ (బి) స్టోక్స్ 0; బుమ్రా (సి) స్మిత్ (బి) ఆర్చర్ 4; సిరాజ్ (నాటౌట్) 5; **ఎక్స్‌ట్రాలు: 30; మొత్తం: 114.1 ఓవర్లలో 358 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-94, 2-120, 3-140, 4-235, 5-266, 6-314, 7-337, 8-337, 9-349, 10-358. **బౌలింగ్:** వోక్స్ 23-5-66-1; ఆర్చర్ 26.1-3-73-3; కార్స్ 21-1-71-0; స్టోక్స్ 24-3-72-5; డాసన్ 15-1-45-1; రూట్ 5-0-19-0.

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలే (సి) రాహుల్ (బి) జడేజా 84; డకెట్ (సి) జురెల్ (బి) అన్షుల్ 94; పోప్ (బ్యాటింగ్) 20; రూట్ (బ్యాటింగ్) 11; **ఎక్స్‌ట్రాలు: 16; మొత్తం: 46 ఓవర్లలో 225/2. వికెట్ల పతనం:** 1-166, 2-197. **బౌలింగ్:** బుమ్రా 13-4-37-0; అన్షుల్ 10-1-48-1; సిరాజ్ 10-0-58-0; శార్దూల్ 5-0-35-0; జడేజా 8-0-37-1.

పంత్.. ఓ యోధుడిలా!



రెండో రోజు తొలి సెషన్‌లో శార్దూల్ వికెట్ పడగానే క్రీజులోకి వస్తున్నదెవరో చూసి ప్రేక్షకులు ఒకింత షాక్‌కు గురయ్యారు. బుధవారం వోక్స్ ఓవర్‌లో కుడి పాదానికి గాయమై నడువలేని స్థితిలో పంత్ మైదానం వీడిన సంగతి తెలిసిందే. కాలికి ఫ్రాక్చరైన తను తిరిగి బ్యాటింగ్ చేస్తాడని బహుశా ఎవరూ ఊహించలేదేమో. కానీ శార్దూల్ అవుటయ్యాక మరే స్పెషలిస్ట్ బ్యాటర్ లేకపోవడంతో పంత్.. కుంటుతూనే బ్యాట్ చేతపట్టి క్రీజులోకి అడుగుపెట్టాడు. అయితే స్టోక్స్‌తో పాటు ఆర్చర్ అతడి పాదాన్ని లక్ష్యంగా చేస్తూ బంతులు విసిరి ఇబ్బందిపెట్టారు. అయినా కాలి నొప్పితోనే తను సింగిల్స్ తీయగా, చెత్త బంతులను బౌండరీలుగా మలుస్తూ హాఫ్ సెంచరీ సాధించడం విశేషం. మరోవైపు పంత్ చివరి టెస్టు ఆడేది సందేహమే కాబట్టి తమిళనాడు కీపర్ ఎన్.జగదీషన్‌ను ఇంగ్లండ్‌కు రప్పించనున్నారు.

సింధుకు ఉన్నతి షాక్

● క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశం
● సాత్విక్ జోడీ సైతం

చైనా ఓపెన్ బ్యాడ్మింటన్


ఉన్నతి

చాంగ్జౌ: యువ షట్లర్ ఉన్నతి హుడా పెను సంచలనం సృష్టించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధును చిత్తు చేయడం ద్వారా తన కెరీర్‌లో అతి పెద్ద విజయం సాధించింది. చైనా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఇందుకు వేదికైంది. ఇక..సాత్విక్ జోడీ కూడా క్వార్టర్‌ఫైనల్ చేరగా, హెచ్‌ఎస్ ప్రణయ్ ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. గురువారం జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్లో 17 ఏళ్ల ఉన్నతి ఒక గేమ్ కోల్పోయినా వదలకుండా పోరాడి 21-16, 19-21, 21-13తో సింధును ఇంటిదారి పట్టించింది. ఓ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో సహచర భారత క్రీడాకారిణి చేతిలో ఓడిపోవడం ఏడేళ్లలో సింధుకిదే తొలిసారి. హుడా క్వార్టర్‌ఫైనల్లో జపాన్‌కు చెందిన మూడో సీడ్ అకానె యమగూచిని ఢీకొంటుంది. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి 21-19, 21-19తో ఎనిమిదో సీడ్ ఇండోనేసియా జంట లియో రోలీ/బగాస్ మౌలానాపై గెలుపొంది రౌండ్ -8కి చేరింది. సింగిల్స్ రెండో రౌండ్‌లో ప్రణయ్ 21-18, 15-21, 8-21 ఆరో సీడ్ చౌ టీన్ చెన్ (తైపీ) చేతిలో పోరాడి ఓడాడు.

యూఏఈలో ఆసియా కప్?

న్యూఢిల్లీ: ఇండో-పాక్ హైవోల్టేజ్ మ్యాచ్‌కు మరోసారి రంగం సిద్ధమైంది. బీసీసీఐ ఆధ్వర్యంలో యూఏఈ వేదికగా ఆసియా కప్ టీ20 టోర్నీని నిర్వహించేందుకు ఉన్న అడ్డంకులు తొలగినట్టు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వర్గాలు తెలిపాయి. సెప్టెంబరులో టోర్నీని షెడ్యూల్ చేసే అవకాశాలున్నా.. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఢాకాలో గురువారం జరిగిన ఏసీసీ ఏజీఎంకు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వర్చువల్‌గా హాజరయ్యాడు. 'యూఏఈలో నిర్వహించే ఆసియా కప్‌నకు బీసీసీఐ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడే అవకాశాలున్నాయి. షెడ్యూల్ విషయంలో చర్చలు జరుగుతున్నాయ'ని ఏసీసీ వర్గాలు తెలిపాయి.

పాకిస్థాన్‌కు ఓదార్పు విజయం

మిర్పూర్: బంగ్లాదేశ్‌తో మూడు టీ20ల సిరీస్‌ను ఇప్పటికే కోల్పోయిన పాకిస్థాన్ జట్టు ఆఖరి మ్యాచ్‌లో గెలిచి ఓదార్పు దక్కించుకుంది. గురువారం జరిగిన చివరి టీ20లో తొలుత పాకిస్థాన్ 20 ఓవర్లలో 178/7 స్కోరు చేసింది.. ఛేదనలో ఆతిథ్య జట్టు 16.4 ఓవర్లలో 104 పరుగులకే కుప్పకూలింది.

భారత్-యూకే వాణిజ్య ఒప్పందం

ఉభయ తారకం

ఫార్మా, ఐటీ రంగాలకు మరింత మేలు.. జీరో డ్యూటీతో ఫార్మా ఎగుమతులు

న్యూఢిల్లీ: భారత-బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఒప్పందం భారత ఐటీ, ఫార్మా కంపెనీలకూ మేలు చేయనుంది. ప్రస్తుతం బ్రిటన్ వివిధ దేశాల నుంచి ఏటా 3,000 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.59 లక్షల కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోంది. అందులో మన వాటా 100 కోట్ల డాలర్ల లోపే. తాజా ఒప్పందం ద్వారా బ్రిటన్ మన ఫార్మా ఎగుమతులను ఇక జీరో డ్యూటీతో అనుమతించనుంది. దీంతో ఆ దేశానికి మన ఫార్మా ఎగుమతులు భారీగా పుంజుకుంటాయని భావిస్తున్నారు. జెనరిక్ ఔషధాలు, ఎక్స్‌రే సిస్టమ్స్, ఈసీజీ మెషిన్స్, డయాగ్నోస్టిక్ పరికరాలు, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ వంటి మెడికల్ డివైసెస్ ఉత్పత్తులను భారత్ పెద్దఎత్తున బ్రిటన్‌కు ఎగుమతి చేస్తోంది. 'బ్రిటన్‌తో కుదిరిన ఎఫ్‌టీఏ రెండు దేశాల ఆర్థిక సహకారంలో.. ముఖ్యంగా ఫార్మా రంగంలో ఒక ప్రధాన మైలురాయి. గత ఏడాది మనం ఆ దేశానికి 91.4 కోట్ల డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి చేశాం. ఈ ఒప్పందంతో మన ఎగుమతులు మరింతగా పెరుగుతాయి. దీనివల్ల అక్కడి ప్రజలకీ మన ఔషధాలు చౌకగా లభిస్తాయి. అక్కడి నుంచి మన ఫార్మా రంగంలోకి మరింత ఎఫ్‌డీఐ వచ్చే అవకాశం ఉంది' అని ఫార్మాగ్జిల్ చైర్మన్ నమిత్ జోషి చెప్పారు.

ఐటీ కంపెనీలకు ఊరట

బ్రిటన్‌తో కుదిరిన ఎఫ్‌టీఏ ఐటీ రంగానికీ పెద్ద ఊరట కల్పించింది. దీంతో భారత కంపెనీల తరఫున బ్రిటన్ వెళ్లి, అక్కడి ప్రాజెక్టులు పూర్తి చేసే ఉద్యోగులకు మూడేళ్ల పాటు అక్కడి సామాజిక భద్రతా పథకాల కోసం చేసే చెల్లింపుల నుంచి మినహాయింపు లభించింది. దీనివల్ల బ్రిటన్‌లోని టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి ఐటీ కంపెనీల్లో పనిచేస్తున్న దాదాపు 75,000 మంది భారతీయులకు మేలు జరగనుంది. 'భారత ఐటీ కంపెనీలు, ఉద్యోగులకు ఇది పెద్ద ఊరట' అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. భారత్‌లోని బ్రిటిష్ కంపెనీల్లో పని చేసే బ్రిటిష్ పౌరులకు ఇది వర్తిస్తుంది. దీంతో కంపెనీలకు రెండు దేశాల్లో ఈ పథకాల కోసం పెద్ద మొత్తంలో చెల్లింపుల భారం తగ్గనుంది. ఈ మినహాయింపు సర్వీస్ బేస్డ్ ఐటీ కంపెనీలకు బాగా మేలు చేయనుంది. దీంతో భారత ఐటీ కంపెనీలు బ్రిటన్‌పై మరింత శ్రద్ధ పెడతాయని భావిస్తున్నారు.

75,000 మంది ఐటీ ఉద్యోగులకు లబ్ధి

షరతులకు లోబడే ఆటో దిగుమతులు

రొయ్యలు, మామిడి గుజ్జు ఎగుమతులకూ ఊతం



ఆటోమొబైల్స్

బ్రిటన్‌తో కుదిరిన ఎఫ్‌టీఏలో దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమ ప్రయోజనాలను రక్షించేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంది. బ్రిటిష్ కార్ల దిగుమతులపై సుంకాన్ని ప్రస్తుత 110 శాతం నుంచి 10 శాతానికి తగ్గించింది. అయితే ఈ సౌలభ్యం కోటాలు, దిగుమతి చేసుకునే వాహనాల ఇంజన్ సామర్థ్యం, ధరలకు లోబడి మాత్రమే ఉంటుంది. కోటాకు లోబడి పెట్రోల్ వాహనాలైతే ఇంజన్ సామర్థ్యం 3,000 సీసీపైన, డీజిల్ వాహనాలైతే ఇంజన్ సామర్థ్యం 2,500 సీసీపైన ఉన్న వాహన దిగుమతులకు మాత్రమే 10 శాతం దిగుమతి సుంకం వర్తిస్తుంది.

పెట్రోల్, డీజిల్ వాహనాలైతే కనీస ధర 40,000 పౌండ్ల (సుమారు రూ.46.80 లక్షలు) పైన, ఈవీలైతే 80,000 పౌండ్ల పైన ఉండాలని ఆంక్షలు పెట్టింది. టాటా గ్రూప్‌నకు చెందిన జాగ్వార్ అండ్ లాండ్ రోవర్, మహీంద్రా ఎలక్ట్రిక్, భారత్ ఫోర్జ్ వంటి కంపెనీలకు ఈ వాణిజ్య ఒప్పందం ఎంతో మేలు చేకూర్చనుంది. అలాగే ఆటోమొబైల్ కాంపోనెంట్ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తుందని భారత ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ సమాఖ్య (ఏసీఎంఏ) తెలిపింది.

ఇతర ప్రధాన అంశాలు

- ఎలాంటి సుంకాలు లేకుండా భారత్ నుంచి పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, పసుపు, మిరియాలు, యాలకులు, పప్పులు, మామిడి గుజ్జు, పచ్చళ్ల, కాఫీ, టీ వంటి రెడీ టు ఈట్ ఆహార ఉత్పత్తుల దిగుమతికి బ్రిటన్ గ్రీన్ సిగ్నల్
- బ్రిటన్ పాల ఉత్పత్తులు, యాపిల్స్, ఓట్స్, వంట నూనెలు మాత్రం ఎఫ్‌టీఏ పరిధి లోకి రావు
- భారత్ నుంచి చేపలు, రొయ్యలు, టూనా చేపల దిగుమతులపై సుంకాలు పూర్తిగా ఎత్తివేత
- భారత్ నుంచి దిగుమతయ్యే జౌళి, వస్త్రాలు, దుస్తులు, ఫుట్‌వేర్‌పై సుంకాలు పూర్తిగా ఎత్తివేత
- సుంకాలు పూర్తిగా ఎత్తివేయడంతో వచ్చే ఐదేళ్లలో బ్రిటన్‌కు రెట్టింపు కానున్న భారత ఇంజనీరింగ్ ఎగుమతులు
- భారత ప్లాస్టిక్ వస్తువుల దిగుమతుల పైనా జీరో సుంకాలు
- భారత నగలు, రత్నాల ఎగుమతులపైనా తగ్గనున్న దిగుమతి సుంకాలు
- భారత తోలు ఉత్పత్తుల ఎగుమతుల పైనా జీరో డ్యూటీ

బిజినెస్

కెనరా బ్యాంక్ లాభం రూ.4,752 కోట్లు

ఈ త్రైమాసికంలోనే కెనరా రొబెకో ఏఎంసీ లిస్టింగ్



బెంగళూరు (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.38,063 కోట్ల ఆదాయంపై రూ.4,752 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే సమయంలో ఆర్జించిన ఆదాయం రూ.34,020 కోట్లు కాగా లాభం రూ.3,905 కోట్లుగా ఉంది. వార్షిక ప్రాతిపదికన క్యూ1లో లాభం 22% పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు ఆర్జించిన వడ్డీ ఆదాయం రూ.28,701 కోట్ల నుంచి రూ.31,003 కోట్లకు పెరిగింది. అయితే నికర వడ్డీ ఆదాయం మాత్రం 2 శాతం క్షీణించి రూ.9,166 కోట్ల నుంచి రూ.9,009 కోట్లకు తగ్గింది. నికర వడ్డీ మార్జిన్ 2.55 శాతం నుంచి 2.9 శాతానికి పెరిగిందని కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ కే.సత్యనారాయణ రాజు తెలిపారు. కాగా రెగ్యులేటరీ అనుమతులకు లోబడి ప్రస్తుత త్రైమాసికంలోనే తమ అనుబంధ కంపెనీల్లో ఒకటైన కెనరా రొబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ) లిస్టింగ్ చేయనున్నట్లు ఆయన చెప్పారు. మరో కంపెనీ కెనరా హెచ్‌ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్‌ను వచ్చే త్రైమాసికంలో లిస్టింగ్ చేస్తామని ఆయన వెల్లడించారు. సమీక్షా కాలంలో బ్యాంక్ నిర్వహణాపరమైన లాభం రూ.7,616 కోట్ల నుంచి రూ.8,554 కోట్లకు పెరిగింది.

తగ్గిన ఎన్‌పీఏలు: కాగా జూన్ త్రైమాసికంలో బ్యాంక్ స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 4.14% నుంచి 2.69 శాతానికి, నికర ఎన్‌పీఏలు 1.24% నుంచి 0.63 శాతానికి తగ్గాయి. బ్యాంక్ మంజూరు చేసిన స్థూల రుణాలు 12% వృద్ధితో రూ.10,96,329 కోట్లకు చేరాయి. ఎన్‌పీఏలు తగ్గిన కారణంగా మొండి బకాయిల కోసం కేటాయింపులు రూ.2,171 కోట్ల నుంచి రూ.1,845 కోట్లకు తగ్గాయి. ఈ ఏడాది జూన్ నాటికి ఆస్తులపై రాబడి 1.14% ఉంది. బ్యాంక్ సీఏఆర్ 16.38% నుంచి 16.52 శాతానికి చేరింది. బ్యాంక్ ప్రపంచ వ్యాపారం 10.98% పెరిగి రూ.25,63,984 కోట్లకు చేరగా ప్రపంచ డిపాజిట్లు 9.92% వృద్ధితో రూ.14,67,655 కోట్లకు చేరాయి.

54% పెరిగిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లాభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.7,083 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.508 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే లాభం 54 శాతం వృద్ధి చెందగా ఆదాయం 49 శాతం పెరిగింది. ఈ కాలంలో న్యూట్రియంట్, అలైడ్ వ్యాపారాల ఆదాయం రూ.4,198 కోట్ల నుంచి రూ.6,311 కోట్లకు పెరగగా క్రాప్ ప్రొటెక్షన్ వ్యాపారం రూ.551 కోట్ల నుంచి రూ.724 కోట్లకు పెరగటం కలిసి వచ్చిందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో 7.5 లక్షల టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఫెర్టిలైజర్ గ్రాన్యులేషన్ ప్లాంట్‌ను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు తెలిపింది.

ఐఆర్‌డీఏఐ చైర్మన్‌గా అజయ్ సేథ్

న్యూఢిల్లీ: భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) చైర్మన్‌గా ఆర్థిక శాఖ, ఆర్థిక వ్యవహారాల శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్‌ను ప్రభుత్వం నియమించింది. నియామకాల వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ నియామకానికి ఆమోదం తెలిపింది. అధికార బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడు సంవత్సరాల కాలం లేదా 65 సంవత్సరాల వయసు నిండే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఆయన ఈ పదవిలో ఉంటారు. నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన సేథ్ ఈ ఏడాది జూన్‌లోనే రిటైర్ అయ్యారు. దేబాశిష్ పాండా ఈ ఏడాది మార్చిలో పదవీ విరమణ చేసిన నాటి నుంచి ఐఆర్‌డీఏఐ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది.

మార్కెట్లో లాభాల స్వీకరణ

సెన్సెక్స్ 542 పాయింట్లు డౌన్


ముంబై: ప్రధాన కంపెనీల షేర్లలో మదుపరులు లాభాలు స్వీకరించడంతో పాటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లూ పెట్టుబడులు వెనక్కి తీసుకోవడంతో ప్రామాణిక సూచీలు గురువారం భారీగా నష్టపోయాయి. ఒక దశలో 679 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. చివరికి 542.47 పాయింట్ల నష్టంతో 82,184.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 157.80 పాయింట్లు క్షీణించి 25,062.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 24 నష్టపోగా.. ట్రెంట్ షేరు 3.92 శాతం పతనమై సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టెక్ మహీంద్రా 3.15 శాతం క్షీణించగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోటక్ బ్యాంక్ షేర్లు ఒక శాతానికి పైగా నష్టపోయాయి. బీఎస్‌ఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలూ 0.50 శాతం వరకు తగ్గాయి. రంగాలవారీ సూచీల్లో ఫోకస్డ్ ఐటీ 2.27 శాతం, ఐటీ 1.90 శాతం, టెక్ 1.54 శాతం, ఎఫ్‌ఎంసీజీ 1.09 శాతం, రియల్టీ 1.03 శాతం తగ్గాయి.

మైండ్‌స్పేస్ రీట్స్ గూటికి క్యూ-సిటీ

8.1 లక్షల చ.అడుగుల స్థలం రూ.512 కోట్లకు కొనుగోలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ రీట్స్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్) హైదరాబాద్‌లో తన ఆస్తుల పోర్టుఫోలియోను మరింత విస్తరించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మ్యాక్ సాఫ్ట్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన క్యూ-సిటీ అనే 8.1 లక్షల చదరపు అడుగుల కార్యాలయ సముదాయాన్ని (ఆఫీస్ కాంప్లెక్స్) రూ.512 కోట్లకు కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. ఈ కొనుగోలు అనంతరం మైండ్‌స్పేస్ రీట్స్ ఆస్తుల పోర్టుఫోలియో 3.79 కోట్ల చదరపు అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం ఈ ట్రస్ట్ హైదరాబాద్‌తో పాటు ముంబై రీజియన్, పుణె, చెన్నైలో ఐదు ఇంటిగ్రేటెడ్ బిజినెస్ పార్క్‌లు, ఏడు స్వతంత్ర ఆఫీస్ కాంప్లెక్స్‌లను కలిగి ఉంది.

- క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ, ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈ, సీడీఎస్‌ఎల్, ఎన్‌ఎస్‌డీఎల్, ఎంసీఎక్స్ వంటి మార్కెట్ ఇంటర్మీడియేట్ సంస్థలు (ఎంఐఐ), అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) కలిసి 'సెబీ వర్సెస్ స్కామ్' పేరుతో సంయుక్త అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించాయి. మార్కెట్లో జరుగుతున్న ఆర్థిక మోసాలు, కుంభకోణాల నుంచి సెక్యూరిటీస్ మార్కెట్ ఇన్వెస్టర్లను రక్షించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,00,970 ▼	92,550 ▼	1,28,000 ▼
విజయవాడ	1,01,900 ▼	96,500 ▼	1,18,400 ▼
విశాఖపట్నం	1,01,980 ▼	92,550 ▼	1,28,000 ▼
రాజమండ్రి	1,00,960 ▼	92,550 ▼	1,18,200 ▼
ప్రొద్దుటూరు	98,900 ▼	90,990 ▼	1,17,000 ▲
ముంబై	98,880 ▼	90,574 ▼	1,15,092 ▼

సైయెంట్ లాభంలో 30 శాతం వృద్ధి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సైయెంట్ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో రూ.163 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే లాభం 30 శాతం వృద్ధి చెందింది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో రెవెన్యూ 3.6 శాతం పెరిగి రూ.1,393 కోట్లుగా నమోదైంది. గ్రూప్‌కు చెందిన డీఈటీ, డీఎల్‌ఎం, సెమీకండక్టర్స్ విభాగాలు అంచనాలకు తగ్గట్టుగా పనితీరును కనబరచటం కలిసివచ్చిందని సైయెంట్ ఎండీ కృష్ణ బోదనపు తెలిపారు.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



25వ తేదీ			
హైదరాబాద్	425	విజయవాడ	475
వరంగల్	427	గోదావరి	455
చిత్తూరు	503	విశాఖపట్నం	465
		డజను గుడ్లు రూ.	72

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	115	విజయవాడ	114
వరంగల్	115	గుంటూరు	119
కరీంనగర్	115	ఒంగోలు	122
మహబూబ్‌నగర్	115	చిత్తూరు	111
కర్నూలు	115	నెల్లూరు	116
విశాఖపట్నం	97	అనంతపురం	116
గోదావరి	114		

బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదించకుంటే ఉద్యమమే..

» బీజేపీది గల్లీలో ఓ మాట.. ఢిల్లీలో మరో మాట: మహేశ్ గౌడ్



న్యూఢిల్లీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించకుంటే రాహుల్ గాంధీ నేతృత్వంలో ఉద్యమిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌తో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ యూటర్న్ తీసుకుందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఓ మాట, ఢిల్లీలో మరో మాట మాట్లాడుతోందన్నారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి, కేంద్రంలో తాత్సారం చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తే, బీజేపీ బిల్లుకు ఆమోదం లభించకుండా అడ్డు పడుతోందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వ్యాఖ్యలతోనే బీసీ బిల్లుకు బీజేపీ వ్యతిరేకమని తేలిపోయిందన్నారు. తెలంగాణలో శాస్త్రీయంగా, చట్టబద్ధంగా జరిగిన కులగణన సర్వేపై అధిష్ఠానం.. సీఎం సహా మంత్రివర్గాన్ని, రాష్ట్ర పార్టీని అభినందించిందని చెప్పారు. బిల్లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని, రాష్ట్రం తరఫున కేంద్రంతో పోరాడాలని అధిష్ఠానాన్ని కోరామని వెల్లడించారు. అంతకుముందు భేటీలోనూ ఆయన మాట్లాడారు. న్యాయమైన రిజర్వేషన్ల కోసం దశాబ్దాలుగా బీసీలు ఎదురు చూస్తున్నారని, ఆ కల సాకారం కాంగ్రెస్‌తోనే సాధ్యమైందన్నారు. రాహుల్ స్ఫూర్తితోనే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనను పూర్తి చేశామని చెప్పారు. దేశానికే తెలంగాణ కులగణన ఆదర్శంగా నిలిచిందని, ఇది తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనకెంతో గర్వకారణమని వ్యాఖ్యానించారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్య: దుద్దిళ్ల

» యంగ్ ఇండియా సమీకృత గురుకులానికి శంకుస్థాపన

పరిగి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మునిసిపాలిటీ పరిధిలోని తుంకులగడ్డలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి గురువారం స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉజ్వల భవితను అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. అందుకోసం కోట్లాది రూపాయల ఖర్చుతో సమీకృత పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. కులాలకతీతంగా విద్యను అందించాలనే ఒక మంచి సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. సమీకృత పాఠశాలల్లో కార్పొరేట్‌కు మించిన వసతులు ఉంటాయని తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. పరిగి ప్రాంతానికి సాగునీరు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని మంత్రి అన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గురించి చర్చిస్తానని తెలిపారు.

హ్యామ్ రోడ్ల పనులకు టెండర్లు!

» 31 నుంచి ప్రక్రియ ప్రారంభించనున్న ఆర్‌అండ్‌బీ

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హ్యామ్) విధానంలో ఆర్‌అండ్‌బీ పరిధిలోని పలు రోడ్ల నిర్మాణం, అభివృద్ధికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో మరో అడుగు ముందుకు పడింది. రోడ్ల అభివృద్ధి పనులకు టెండర్లను ఆహ్వానించేందుకు ఆర్‌అండ్‌బీ సన్నద్ధమవుతోంది. ఈ నెల 31 నుంచే ప్రక్రియను ప్రారంభించి.. ఆగస్టు రెండో వారానికల్లా కొలిక్కి తేవాలని నిర్ణయించారు. ఈ మేరకు హ్యామ్ రోడ్ల పనులపై ముఖ్య అధికారులు గురువారం సచివాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హ్యామ్ రోడ్ల పనుల్లో జాప్యం జరగడకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. అలాగే మొదటి దశలో చేపట్టాలని నిర్ణయించిన 372 రోడ్ల సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లపైనా చర్చించారు. ఈ సమావేశంలో హ్యామ్ రోడ్ల కోసం నియమించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మరోవైపు హ్యామ్ రోడ్ల పనులపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నారు. పనులు త్వరగా పూర్తయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి సూచనలు ఇస్తున్నారు.

ఉప రాష్ట్రపతిగా బీసీలకు అవకాశం కల్పించాలి

» బండారు దత్తాత్రేయ లేదా తమిళిసైను నియమించాలి: జాజుల

హైదరాబాద్, జూలై 24(ఆంధ్రజ్యోతి): భారత ఉప రాష్ట్రపతిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండారు దత్తాత్రేయ లేదా తమిళిసైను నియమించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశానని ఆయన తెలిపారు. బీసీలకు అవకాశం కల్పించడం ద్వారా చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఉప రాష్ట్రపతిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన జగదీప్ ధన్‌ఖడ్‌కు అవకాశం ఇచ్చి మరో రెండేళ్లు ఉన్నా అర్థాంతరంగా రాజీనామా చేయించారని జాజుల ఆరోపించారు.

బీఆర్ఎస్ తీరు దొంగే.. దొంగ అన్నట్లుంది!

» ట్యాపింగ్ చేయాల్సిన కర్మ మాకు లేదు: ఆది శ్రీనివాస్

» బీసీల పక్షపాతి ఎప్పటికీ కాంగ్రెస్సే: చనగాని

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ తీరు.. దొంగే.. దొంగ.. దొంగ.. అన్నట్లుగా ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. పదేళ్ల పాటు ఫోన్ ట్యాపింగ్‌లు చేసి దొరికిన దొంగలు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆడిపోసుకుంటూ సొంత పత్రికలో రోత రాతలు రాయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన కర్మ కాంగ్రెస్ సర్కారుకు పట్టలేదన్నారు. గురువారం గాంధీభవన్‌లో 'అందుబాటులో ప్రజా ప్రతినిధులు కార్యక్రమం'లో భాగంగా ఆది శ్రీనివాస్.. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి నిందితులు ఏ కలుగులో దాక్కున్నా వదిలే ప్రసక్తి లేదని చెప్పారు. కాంగ్రెస్ సర్కారుపై విష ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌కు స్థానిక ఎన్నికల్లో ఎదురు దెబ్బ తప్పదన్నారు. బీజేపీ పట్ల.. గల్లీలో లొల్లి, ఢిల్లీలో దోస్తీ వైఖరిని బీఆర్ఎస్ అనుసరిస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం బీజేపీ నేతలకు ఇష్టం లేదని రాష్ట్ర గ్రంథాలయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రియాజ్ అన్నారు. అందుకే వారు.. పేద ముస్లింల భుజాలపై తుపాకీ పెట్టి.. బీసీ రిజర్వేషన్లను కాల్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలలో వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇస్తామని ఓ వైపు ప్రధాని మోదీ చెబుతుంటే.. బీజేపీ రాష్ట్ర నేతలు మాత్రం అడ్డుకుంటామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. బీసీల పక్షపాతి ఎప్పటికీ కాంగ్రెస్సేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్‌గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరిని.. ఆ పార్టీ కుట్రలను బీసీ సమాజం గమనిస్తోందని చెప్పారు.

టీబీఆర్‌బీఎల్‌ఎల్‌సీకి 17.41 టీఎంసీలు చాలు

» కృష్ణా ట్రైబ్యునల్-2 ఎదుట తెలంగాణ వాదన

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తుంగభద్ర రైట్ మెయిన్ లోలెవల్ కెనాల్ (టీబీఆర్‌బీఎల్‌ఎల్‌సీ) ఆయకట్టుకు శాస్త్రీయంగా 17.41 టీఎంసీలు చాలని తెలంగాణ వాదించింది. టీబీఆర్‌బీఎల్‌ఎల్‌సీకి బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 29.5 టీఎంసీల్లో 5.5 టీఎంసీలు ఆవిరవుతాయని గుర్తు చేసింది. కనుక మిగతా 6.59 టీఎంసీల నీటిని తెలంగాణలోని కృష్ణా బేసిన్ పరిధిలోని ప్రాజెక్టులకు కేటాయించాలని పేర్కొంది. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీపై జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రైబ్యునల్-2 ఎదుట రెండో రోజు గురువారం వాదిస్తూ తుంగభద్ర ఎస్ఎల్‌సీ అయకట్టుకు గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకం, ఆర్డీఎస్ కుడి కాల్వతోపాటు ద్వారా తుంగభద్ర నది నుంచి ఏపీ నీళ్లు తరలించుకునేందుకు అనుమతించరాదని కోరారు. గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకం ద్వారా తుంగభద్ర జలాలను ఏపీ వాడుకోవడంతో దిగువన శ్రీశైలానికి వరద తగ్గిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇక విచారణలో మూడోరోజైనా శుక్రవారం కూడా ట్రైబ్యునల్ ఎదుట తెలంగాణ వాదనలు కొనసాగనున్నాయి.

కోటాపై పోరాడుదాం

బీసీ బిల్లుల ఆమోదానికి మీరు పార్లమెంటులో కొట్లాడండి.. మేము జంతర్ మంతర్ వద్ద పోరాడుతాం

» కుల సర్వే ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ ఎంపీలతో సీఎం రేవంత్

» కులగణన ఓ చరిత్ర: భట్టి

» చిక్కులున్నా విజయం మాదే: ఉత్తమ్



ఏఐసీసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజెంటేషన్‌లో రాహుల్, ప్రియాంక, ఖర్గే, కేసీ వేణుగోపాల్, రేవంత్ తదితరులు

న్యూఢిల్లీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో తమ ప్రభుత్వం ఇంటింటికీ తిరిగి ప్రజల స్వీయ ధ్రువీకరణ పత్రంతో సేకరించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల (ఎస్ఈఈఈపీసీ) సర్వే దేశానికే ఆదర్శం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమగ్ర వివరాలతో క్షుణ్ణంగా చేపట్టిన ఈ సర్వేకు సంబంధించి.. తమ వద్ద 88 కోట్ల పేజీల డేటా ఉందని తెలిపారు. ఈ సర్వేపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కుల గణనకు హామీ ఇచ్చారని గుర్తుచేసిన ఆయన.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 ఫిబ్రవరి 4న సర్వేను ప్రారంభించి 2025, ఫిబ్రవరి 4నాటికి పూర్తి చేశామని తెలిపారు. అందుకే, ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకొంటున్నామని వెల్లడించారు. కుల గణనకు సంబంధించి తమ ప్రభుత్వం 56 ప్రశ్నలతో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సమాచారం సేకరించిందని.. సర్వే సమయంలో అందుబాటులో లేనివారికి ఆన్‌లైన్ ద్వారా, టోల్ ఫ్రీ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని వివరించారు. సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారని తెలిపారు. సర్వేలో 3.9 శాతం మంది తమకు కులం లేదని చెప్పారని.. ఇది తెలంగాణలో సరికొత్త పరిణామమని రేవంత్ అన్నారు. సర్వే ప్రకారం తాము స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, విద్యా, ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని గుర్తుచేశారు. బీజేపీ తొలి నుంచి బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని రేవంత్ ఈ సందర్భంగా విమర్శించారు. ప్రధాని మోదీ లీగల్లీ కన్వెర్టెడ్ బీసీ అని పునరుద్ఘాటించారు.

రాహుల్ వల్లే..

తాము జనగణనతోపాటు కుల గణన చేపట్టబోమని రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంట్లో చెప్పారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. రైతులకు సంబంధించిన నల్లచట్టాల విషయంలో రాహుల్ గాంధీ గళం విప్పిన తర్వాత ప్రధాని మోదీ వాటిని రద్దు చేసి క్షమాపణ చేశారని.. అదే కోవలో ఇప్పుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ సర్కారు కులగణన చేపట్టిన తర్వాత కేంద్రం కూడా కులగణనకు అంగీకరించిందని.. ఇదంతా రాహుల్ ఘనతేనని ఆయన పేర్కొన్నారు. తాము చేపట్టిన సర్వే దేశానికే ఆదర్శం అని.. ఇది తెలంగాణ మోడల్ అని, తాను దీనిని రేర్ (ఆర్ఏఆర్ఈ) మోడల్ అంటున్నానని తెలిపారు. రేర్ అంటే ఏమిటో త్వరలో వివరిస్తానన్నారు. తెలంగాణ శాసనసభలో తాము ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లులను.. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదింపజేసేందుకు రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో పోరాడాలని ఎంపీలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. దీనిపై తాను తన మంత్రులు, శాసనసభ్యులతో కలిసి జంతర్ మంతర్‌లో పోరాడతానని, ఎంపీలు పార్లమెంట్‌లో పోరాడాలని కోరారు. కుల సర్వేను కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. కుల సర్వే, బీసీ బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ సోనియా గాంధీ స్వహస్తాలతో లేఖ రాశారని.. ఆ లేఖ తనకు నోబెల్, ఆస్కార్, జీవన సాఫల్య పురస్కారం (లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్) అని చెబుతూ రేవంత్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఈ స్థానంలో ఉన్నా లేకున్నా ఆ లేఖ తనకు ప్రత్యేకంగా మిగిలిపోతుందని సీఎం పేర్కొన్నారు. కాగా.. ఈ సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏఐసీసీ కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి ప్రసంగించారు. పీసీసీ అధ్యక్షుడు కార్యక్రమ సంధానకర్తగా వ్యవహరించారు. సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అగ్రనేతలు దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ ఎంపీలు, స్వతంత్ర నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తొలుత.. గురువారం ఉదయమే.. సీఎం రేవంత్ బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఖర్గే నివాసంలో భేటీ అయ్యారు. సర్వే ప్రక్రియ, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం, పార్లమెంట్‌లో వాటి ఆమోదంపై చర్చించారు.

పొరపాట్లు లేకుండా..

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు.. తెలంగాణలో చేపట్టిన కుల గణన ఒక చరిత్ర అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ మొత్తాన్ని బ్లాక్‌లుగా విభజించి.. ఎలాంటి పొరపాట్లూ లేకుండా సర్వే నిర్వహించామని అన్నారు. ఇక.. ఈ కులగణనకు చట్టపరంగా ఎటువంటి చిక్కులు ఏర్పడ్డా తట్టుకుని అంతిమంగా విజయం సాధిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే బీసీల సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ అంశాలపై కులగణన చేపట్టి ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేయడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. దీనిపై ఎవరైనా కోర్టు మెట్లెక్కినా అంతిమంగా విజయం రాష్ట్ర ప్రభుత్వానిదేనని ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను గవర్నర్ ఆమోదించి రాష్ట్రపతికి పంపినా నాలుగు నెలలుగా అవి పెండింగ్‌లో ఉండడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.

ప్రియాంక గాంధీతో రేవంత్ భేటీ

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తెలంగాణ కుల సర్వే వివరాలను ఆమెకు అందించినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవుల్లో ఓబీసీలకు 42 శాతం కోటా కల్పించాలనే నిర్ణయాన్ని, సంకల్పాన్ని ప్రియాంక అభినందించారని వెల్లడించారు. ఓబీసీలకు పూర్తి న్యాయం కోసం జరిగే ఈ పోరాటంలో మద్దతుగా నిలుస్తానంటూ ఆమె హామీ ఇచ్చినట్లు చెప్పారు.

హోంశాఖకు 'బీసీ రిజర్వేషన్ల' ఆర్డినెన్స్

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు వీలుగా పంచాయతీరాజ్ చట్టం-2018లో ఉన్న రిజర్వేషన్ల గరిష్ఠ పరిమితిని తొలగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్ర ప్రభుత్వ సలహా కోరినట్టు సమాచారం. ఈ ఆర్డినెన్స్ విషయంలో ఎలా వ్యవహరించాలి? న్యాయపరమైన అంశాలేమైనా ఇమిడి ఉన్నాయా? అని ఆయన అడిగినట్టు తెలిసింది. అయితే ఈ విషయాన్ని రాజ్‌భవన్ వర్గాలు ధ్రువీకరించట్లేదు. రెండు రోజుల క్రితం ఇదే అంశంపై ఆయన అడ్వొకేట్ జనరల్ (ఏ.జీ)తో పాటు ఇతర న్యాయ నిపుణులతో గవర్నర్ భేటీ అయ్యారు. ఆర్డినెన్స్‌పై తనకున్న అనుమానాలను వారి ముందుంచారు. ఈ అంశం రాష్ట్ర పరిధిలో ఉందా, ఆర్డినెన్స్ న్యాయపరంగా నిలుస్తుందా? అని ప్రశ్నించినట్టు.. రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీం తీర్పు గురించి ఆయన ప్రస్తావించినట్టు సమాచారం. ఈ అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాల గురించి.. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285(ఏ)కి మాత్రమే సవరణ చేయాలన్న సర్కారు నిర్ణయం గురించి అడ్వొకేట్ జనరల్ ఆయనకు విపులంగా వివరించినట్టు తెలిసింది. కాగా హైకోర్టు సూచించిన మేరకు రిజర్వేషన్ల ఖరారుకు గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో నిర్వహించే క్యాబినెట్ భేటీలో చర్చించాలని సర్కారు ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. రిజర్వేషన్ల కల్పనపై ముందుకెలా వెళ్లాలనేదానిపైనా చర్చించి, నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం.

'కులగణన' ప్రజెంటేషన్‌పై రేవంత్‌కు సోనియా అభినందన

» ముందే నిర్ణయించుకున్న కార్యక్రమాల వల్ల హాజరుకాలేకపోయానంటూ లేఖ

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కులగణన సర్వే ప్రజెంటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అభినందించారు. ఈ మేరకు రేవంత్‌కు ఒక లేఖ పంపారు. గురువారం ఢిల్లీలో ఇచ్చిన 'తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే 2024' పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు తనను ఆహ్వానించడం సంతోషకరమని చెప్పారు. అయితే ముందే నిర్ణయమైన ఇతర కార్యక్రమాల నేపథ్యంలో ప్రజెంటేషన్‌కు హాజరు కాలేకపోయినట్టు తెలిపారు. ఈ ప్రజెంటేషన్ విజయవంతమైన కార్యక్రమమని, ఇందులో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

ఆడబిడ్డలకు సాయం.. ఆర్టీసీకి ప్రాణం..

» మహాలక్ష్మి పథకం విజయవంతమైంది

» 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని పోస్ట్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మహాలక్ష్మి పథకం ఆడబిడ్డలకు అండగా నిలిచి విప్లవాత్మక మార్పులకు కారణమైందని, అదే సమయంలో ఆర్టీసీని బతికించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'ఆంధ్రజ్యోతి' నవ్యలో గురువారం ప్రచురితమైన 'మన మహాలక్ష్మి పెద్ద హిట్ కథనాన్ని సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేసి తన కామెంట్‌ను జోడించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించినప్పుడు కొందరు ఎగతాళి చేశారని సీఎం గుర్తు చేశారు. అయితే, ఆ పథకం గొప్పగా విజయవంతమై ఆడబిడ్డలకు ఆర్థిక భారం తగ్గించటమేగాక వారి ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచి ఆనందకర జీవితానికి ఆలంబన అయిందన్నారు. ఆరోగ్య సమస్యలతో చికిత్సకోసం ఆస్పత్రులకు వచ్చే మహిళల సంఖ్య 31 శాతం పెరిగిందని గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. మహాలక్ష్మి వల్ల ఆర్టీసీలో మహిళల ఆక్యుపెన్సీ 35% నుంచి 60%పైగా పెరిగిందని, దీనివల్లే సంస్థ గట్టెక్కిందని అదే ఆర్టీసీలో పనిచేస్తున్న చెల్లెమ్మలు చెప్పడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఆర్టీసీ కథ కంచికే అన్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. అక్కడి నుంచి మొదలైన ప్రయాణం మహాలక్ష్మి కారణంగా 200కోట్ల జీరో టిక్కెట్లకు చేరుకుందని, ఆర్టీసీకి ప్రాణం పోసిందని వెల్లడించారు. ఈ విజయం సాధించిన ఆర్టీసీ సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యాన్ని, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అభినందించారు.

రేవంత్‌రెడ్డి టీమ్ భేష్!

(మొదటిపేజీ తరువాయి)

నిలవబోతోందని చెప్పారు. తెలంగాణలో కులగణన ఎలా జరగాలో అధికారులు నిర్ణయించలేదని, ప్రజలందరికీ తలుపులు తెరిచి, ఏమేం ప్రశ్నలు అడగాలో అభిప్రాయాలు కోరారని, చివరకు 56 కీలక ప్రశ్నలు గుదిగుచ్చి వాటికి సంబంధించిన సమాచారం ప్రజల నుంచి సేకరించారని రాహుల్‌గాంధీ తెలిపారు. తమకు అవకాశం లభించలేదని ఎవరు చెప్పినా వారికి మళ్లీ సర్వేలో సమాచారం ఇచ్చే అవకాశాన్ని కొత్తగా కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం 21వ శతాబ్దం డేటా అందుబాటులో ఉందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరుడికి సంబంధించి ప్రభుత్వం తన అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకొనే అవకాశం ఈ సర్వేతో ఏర్పడిందని చెప్పారు. కులం, విద్య, ఆరోగ్యం అంశాల్లో వెనుకబాటుతనం స్పష్టంగా కనిపిస్తోందని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించేందుకు అవకాశం ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్రానికీ తెలంగాణ మాదిరిగా ప్రతీ వ్యక్తికి సంబంధించి అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించగలిగిన శక్తి లేదని చెప్పారు. కులగణన అనంతరం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించుకోవడం తెలంగాణ వేయబోయే రెండో అడుగని రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత బిల్లును రాష్ట్రపతికి పంపిందని, కేంద్రంలోని బీజేపీ సర్కారు పచ్చజెండా ఊపడం లేదని చెప్పారు. 50 శాతం రిజరేషన్ల పరిమితిని ఎత్తేయడం ద్వారానే హిందూత్వ రాజకీయాలను విధ్వంసం చేయడం సాధ్యమవుతుందని ప్రకటించారు. బీజేపీ బిహార్‌లో కులగణన సరైన పద్ధతిలో జరిపించలేదని రాహుల్ అన్నారు. ప్రజలకు తమ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం



రాహుల్, ఖర్గేతో భేటీ అయిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

బీజేపీకి ఇష్టం లేదని చెప్పారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసులు, ఇతర సాధారణ కులాల స్థితిగతులు కులగణనతో వెలుగులోకి రావడాన్ని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో భూమి, ఇతర ఆస్తుల కన్నా చదువే సాధికారతకు ప్రధాన సంకేతంగా నిలిచిందని నిపుణుల కమిటీ చెప్పిందని రాహుల్‌గాంధీ ప్రస్తావించారు. హిందీ, ఇతర ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లిషును ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతల పిల్లలు ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో చదువుతున్నా నాయకులు మాత్రం ఇంగ్లీషును వ్యతిరేకిస్తారని చెప్పారు.

ఏకమైతే సామాజిక న్యాయం

బీసీలు, ఎస్సీలు, మైనారిటీలు రాజకీయంగా ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతునిస్తే దేశవ్యాప్తంగా 60-70 శాతం ప్రజల మద్దతు లభించినట్లేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అప్పుడే సామాజిక న్యాయం సాధించగలమన్నారు. కులగణనను ప్రధానాంశంగా లేవనెత్తిన ఘనత రాహుల్‌గాంధీకే దక్కుతుందని ప్రశంసించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగాన్ని రక్షించండి నినాదాలు ఇచ్చింది కూడా రాహుల్‌గాంధేనన్నారు. రాహుల్‌గాంధీ కారణంగానే మోదీ జనగణనలో కులగణనను చేర్చారని చెప్పారు. దేశవ్యాప్తంగా బలహీన వర్గాల సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'సామాజిక న్యాయం 2.0' కొత్త ఉద్యమం తెలంగాణలో ప్రారంభమైందని అన్నారు. కీలకమైన కార్పొరేట్ బోర్డులు, న్యాయ వ్యవస్థ, బ్యూరోక్రసీ, ప్రధాన సంస్థల్లో బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం లేదని చెప్పారు. సెంట్రల్ వర్సిటీల్లో 80 శాతం ఓబీసీ, 83 శాతం ఎస్టీ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రస్తావించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీకి, రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్ కూడా కులగణన గురించి వివరించారు. రాహుల్‌గాంధీ, ఖర్గేలు నిపుణుల కమిటీ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో మాట్లాడారు. ఆయన కృషిని రాహుల్ ప్రశంసించినపుడు తన సామాజిక బాధ్యతను నెరవేర్చానని సుదర్శన్‌రెడ్డి బదులిచ్చారు.

మద్యం నిందితులకు శ్రవణ్‌రావు ఆశ్రయం

» వైసీపీ, బీఆర్ఎస్ అవినాభావ సంబంధం

» జగన్ కోసం నాడు షర్మిల ఫోన్ ట్యాపింగ్

» దర్యాప్తుల్లో బయటపడుతున్న విషయాలు

(అమరావతి- ఆంధ్రజ్యోతి)

రాజకీయ పార్టీలు కూటములు కట్టడం మామూలే! లోపాయికారీగా సహకరించుకోవడమూ సహజమే! కానీ... 'పార్ట్‌నర్స్ ఇన్ క్రైమ్' తరహాలో అక్రమాల్లోనూ 'అవిభక్తం'గా కలిసి మెలిగి సాగడమే ఓ విచిత్రం! ఆ రెండు పార్టీలు... తెలంగాణకు చెందిన బీఆర్ఎస్, ఏపీలో జగన్ అధ్యక్షుడిగా ఉన్న వైసీపీ! తెలంగాణలో ఫోన్‌ట్యాపింగ్, ఏపీలో మద్యం స్కామ్‌పై ఒకే సమయంలో వేర్వేరుగా జరుగుతున్న దర్యాప్తుల్లో ఆ రెండు పార్టీల మధ్య లింకులు బయటపడుతుండటం విశేషం! తెలంగాణలో నమోదైన టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడైన శ్రవణ్‌రావు.. ఇదే శ్రవణ్‌రావు ఏపీలో మద్యం స్కామ్ నిందితులకు దుబాయ్‌లో తన ఫ్లాట్‌లో ఆశ్రయం ఇచ్చారు. నెలకు సుమారు రూ.5లక్షల అద్దె వదులుకుని మరీ... ఫ్లాటులో ఆతిథ్యం ఇచ్చారు. శ్రవణ్ రావు కూడా కొన్నాళ్లు వారితో కలిసి అదే ఫ్లాటులో ఉన్నారంటే... 'ట్యాపింగ్, లిక్కర్' బంధం ఎంత బలమైనదో అర్థం చేసుకోవచ్చు. రాజ్ కసిరెడ్డి, శ్రవణ్‌రావు ఇద్దరూ సన్నిహితులని... ఈ క్రమంలోనే ఇతర నిందితులు కిరణ్ కుమార్ రెడ్డి, వరుణ్, చాణక్య దుబాయ్‌లోని ఫ్లాటులో ఆశ్రయం పొందారని తెలుస్తోంది. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ నిందితుడు దుబాయ్‌లో స్థిరాస్తులు కొనుగోలు చేస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ కుంభకోణం కింగ్‌పిన్ రాజ్ కసిరెడ్డి తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టినట్లు తేలింది. రాజ్ కసిరెడ్డి హైదరాబాద్ సమీపంలో పారిశ్రామిక కారిడార్‌లో రూ.150 కోట్లతో 90ఎకరాల భూమి, ఖరీదైన ప్రాంతంలో స్థిరాస్తి కొనుగోలు చేసినట్లు సిట్ గుర్తించింది. ఆ భూములు ఎలా కొనుగోలు చేశారు? విక్రయంతో వచ్చిన సొమ్ము ఎక్కడికి దారిమళ్లించారు? అనే కోణంలో 'సిట్' ఆరా తీసింది. ఈ లావాదేవీలకు అప్పటి బీఆర్ఎస్ సర్కారు సహకరించిందని అనుమానిస్తోంది. బీఆర్ఎస్ సిఫారసు చేసిన కాంట్రాక్టర్లకు ఏపీలో పనులు అప్పగించడం, వైసీపీ నేతలకు తెలంగాణ కాంట్రాక్టులు దక్కడం.. ఆ రెండు పార్టీల మధ్య 'క్విడ్‌ప్రో' కోకు మరో ఉదాహరణ. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న దర్యాప్తుల్లో ఇప్పటికి ఈ సంగతులు బయటపడ్డాయి.

నా ఫ్లాట్‌కు వచ్చి వెళ్లే వారు!: శ్రవణ్‌రావు

మద్యం కుంభకోణంలో కీలక నిందితులైన చాణక్య, వరుణ్ పురుషోత్తం దుబాయ్‌లో యాభై రోజుల పాటు ఉన్నట్లు తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు శ్రవణ్‌రావు వెల్లడించారు. ఏపీలో లిక్కర్ స్కామ్ దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసు ఇవ్వడంతో గురువారం ఆయన విజయవాడకు వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం వరకూ సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించి, వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. 'తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ముందస్తు బెయిలు కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాను. ఆ సమయంలో దుబాయ్‌లోని పారమౌంట్ రెసిడెన్సీలోని నా ఫ్లాట్‌లో ఉన్నా. ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా వరుణ్ పురుషోత్తం, చాణక్య నాకు పరిచయమయ్యారు. తరచూ నా ఫ్లాట్‌కు వచ్చి వెళుతుండేవారు. తెలుగు వాళ్లం కావడంతో అక్కడ ఏదో మాట్లాడుకునే వాళ్లం. అప్పటికి మద్యం కుంభకోణంలో వారు నిందితులు కాదు. నాకు వాళ్లతో ఆర్థిక లావాదేవీల్లేవు' అని సిట్‌కు శ్రవణ్ రావు చెప్పినట్లు తెలిసింది.

'టెండరు ధాన్యం'లో దోషులు ఎవరు?

» చర్యలు బిడ్డర్లపైనా.. మిల్లర్లపైనా?

» నేటి మంత్రివర్గ సమావేశంలో చర్చ!

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రైస్ మిల్లర్ల దగ్గర మిగిలిపోయిన టెండరు ధాన్యం విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైంది. నిర్ణీత వ్యవధిలో ధాన్యం ఎత్తకుండా ఏడాదిన్నర జాప్యం చేసిన టెండరు ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటుందా? ఏజెన్సీలకు సహకరించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈఎండీ జప్తు చేయడం ద్వారా టెండరు ఏజెన్సీలకు; మిగిలిపోయిన ధాన్యం నిల్వలపై 25 శాతం జరిమానా విధించడం ద్వారా మిల్లర్లకు శిక్ష వేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అయితే బిడ్డర్లు ఢిల్లీలో మకాం వేసి ఈఎండీ, సెక్యూరిటీ డిపాజిట్ ఎగ్గొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వహించే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ధాన్యం టెండర్ల అంశాన్ని అజెండాగా పెట్టినట్లు తెలిసింది. ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఈ సమావేశంలో తేలనుంది.

అత్యవసరమైతేనే సెలవు

» ఆర్ అండ్ బీ అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప సెలవులు తీసుకోవద్దన్నారు. జిల్లాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు (ఎస్.ఈ) అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో ఈఈ, డీ.ఈ, ఏ.ఈల నుంచి ఎప్పటికప్పుడు రహదారులు, బ్రిడ్జిల పరిస్థితులను ప్రతి 3-4 గంటలకోసారి పర్యవేక్షిస్తూ, వివరాలు సేకరించాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర స్థాయిలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ), చీఫ్ ఇంజినీర్‌లు పర్యవేక్షించడంతోపాటు తనకూ నివేదిక ఇవ్వాలన్నారు. కల్వర్టులు, బ్రిడ్జిలు, నిర్మాణంలో ఉన్న రోడ్లతోపాటు వాగులు పొంగే దగ్గర గల బ్రిడ్జిల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

'మేడిగడ్డ'ని పరిశీలించిన నిపుణుల బృందం

» ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు పరీక్షల నిర్వహణకు..

మహదేవపూర్ రూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీని పుణెకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణుల బృందం గురువారం సందర్శించింది. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎస్ఏ) ఇటీవల ఇచ్చిన నివేదికలో పేర్కొన్న పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ చేపట్టనుంది. ఇందులో భాగంగా శరబ్‌జిత్ సింగ్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల బృందం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించింది. ఎన్‌డీఎస్ఏ సూచనల ప్రకారం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కూడా పరీక్షించాల్సి ఉంది. దీంతో పుణె నుంచి వచ్చిన బృందం మంగళ, బుధవారాల్లో అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను కూడా సందర్శించింది. మూడు ప్రాంతాల్లో నదీ గర్భం, బ్యారేజీ ఎగువ, దిగువ ప్రవాహాలు, సాయిల్(మట్టి), కాంక్రీట్ టెస్టులతోపాటు మరికొన్ని పరీక్షలు చేయనున్నారు. మేడిగడ్డ బ్యారేజీకి వచ్చిన సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం వెంట ఈఈ తిరుపతిరావు, డీఈఈలు సురేష్, భీమ్‌రాజు తదితరులు ఉన్నారు.

సచివాలయంలో మళ్లీ ఊడిపడిన పెచ్చులు



హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సచివాలయంలో మరోసారి పెచ్చులు ఊడిపడ్డాయి. సచివాలయం లోపల తూర్పు వైపున గ్రౌండ్ ఫ్లోర్‌లోని 29వ గదికి బయట మొదటి అంతస్తు వరకు ఉన్న కిటికీల రెయిలింగ్ ఊడిపడింది. సీఎం, మంత్రులు ప్రెస్ మీట్లు నిర్వహించేది ఆ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే కావడం గమనార్హం. రెయిలింగ్ ఊడిపడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఊడిపడిన పెచ్చులు కాంక్రీట్‌వి కాదని.. కిటికీల చుట్టూ డిజైన్ కోసం అమర్చిన జీఆర్‌సీ ఫ్రేమ్‌లని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ ఏడాది ఫిబ్రవరిలో సచివాలయం దక్షిణభాగం వైపు ఐదో అంతస్తు వద్ద పోర్టికో మోడల్ కోసం అమర్చిన రెయిలింగ్ పెచ్చులు ఊడిపోయి.. కింద ఉన్న రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి కారుపై పడ్డాయి. "సచివాలయంలో చాలాచోట్ల రెయిలింగ్స్ ఫ్రేమ్స్‌లో ఇలాంటి పగుళ్లు ఉన్నాయి. అలంకరణ కోసం ఏర్పాటు చేసిన ఈ రెయిలింగ్స్‌ను నట్లు, బోల్టులతో అమర్చారు. వాన నీరు లీకవుతుండటంతో అవి ఊడిపడుతున్నాయి" అని ఆ ఘటనపై నియమించిన కమిటీ నివేదికలో పేర్కొనడం గమనార్హం. సచివాలయం లోపల పిల్లర్లకు అమర్చిన ఫ్రేమ్‌లలోనూ పగుళ్లు ఉన్నాయని, నాసిరకం నిర్మాణ పనులే దీనికి కారణమని సిబ్బంది పేర్కొంటున్నారు.

మబ్బులు.. జల్లులు!



శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగడంతో రెండు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో చాలాచోట్ల రోజంతా ముసురు.. రోడ్లు చిత్తడి.. లోతట్టు ప్రాంతాలు జలమయం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)



ఎడతెరిపిలేని వర్షంతో ఉప్పొంగి ప్రవహిస్తున్న బొగత జలపాతం

ఆలస్యంగా వచ్చినా జోరుగానే వచ్చి రైతులను మురిపిస్తోంది వాన! రాష్ట్రవ్యాప్తంగా గురువారం కూడా పలుచోట్ల వర్షాలు పడ్డాయి. ఉదయం నుంచే ఆకాశం మబ్బు పట్టింది. పొద్దున నుంచి రాత్రిదాకా జల్లులు పడ్డాయి. కొన్నిచోట్ల మోస్తరుగా ఇంకొన్నిచోట్ల భారీగా వర్షం పడింది. వరదకు వాగులు, కుంటలు, చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. వరినాట్లు వేసిన, వేస్తున్న రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ చినుకులతో వర్షాధార మెట్ట పంటలకు ఊపిరిపోసినట్లయింది. మొత్తంగా నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సాగు పనులు ముమ్మరమయ్యాయి. గురువారం వరంగల్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు.. ఖమ్మం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జిల్లాల్లో వర్షం పడింది. హైదరాబాద్‌లో వర్షం కారణంగా పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. రోడ్లపై ట్రాఫిక్ సమస్య నెలకొంది. ములుగు జిల్లా వెంకటాపురంలో 23.52 సెం.మీ వర్షపాతం నమోదైంది. కరీంనగర్‌లో 12.5 సెం.మీ, పెద్దపల్లి జిల్లా ఓదేలులో 6.5 సెం.మీ, ఆదిలాబాద్ జిల్లా బేలలో 5.6 సెం.మీ, నిర్మల్ జిల్లా ముథోల్‌లో 5.4 సెం.మీ, సిరిసిల్ల జిల్లా చందుర్తిలో 5 సెం.మీ, జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో 4.9 సెం.మీ, మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో 4.8 సెం.మీ, నారాయణపేట రూరల్‌లో, ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 4.7సెం.మీ, ఖమ్మం జిల్లా కామేపల్లిలో 4.1 సెం.మీ, మేడ్చల్ జిల్లా బాచుపల్లిలో 4.4 సెం.మీ, మహబూబ్‌నగర్ జిల్లా మహ్మదాబాద్‌లో 3.4 సెం.మీ, మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో 2.7 సెం.మీ, వనపర్తి జిల్లా రేవల్లిలో 2 సెం.మీ వర్షపాతం నమోదైంది. వనపర్తి జిల్లా రేవల్లి మండలం తల్పునూరులో వర్షంతో ఓ ఇల్లు కూలింది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం ఉప్పర్‌పల్లిలో ఓ ఇంటిగోడ కూలిపోయింది. నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలం సిర్సవాడలో దుందుభి వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, మణుగూరు, ఇల్లెందు సింగరేణి ఏరియాల్లోని గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. మేడ్చల్ జిల్లాలో బీజాపూర్-చేవెళ్ల రహదారి వర్షానికి దెబ్బతింది.

ఇంకా వర్షాలు

ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ద్రోణి వల్ల రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుందని వివరించింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. శనివారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ 14 జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

ఓపీ కౌంటర్లు పెంచాలి: దామోదర

వర్షాలు, వాతావరణ మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఈ విషయంలో వైద్య ఆరోగ్య శాఖాధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రాష్ట్ర ఉన్నతాధికారులు తక్షణమే జిల్లాలకు వెళ్లి, ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించాలని చెప్పారు. సంగారెడ్డి నుంచి గురువారం ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, ఇతర ఉన్నతాధికారులతో దామోదర టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జ్వరాలు, ఇతర వ్యాధుల కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలను అప్రమత్తం చేయాలని.. అలాగే వైద్య శిబిరాలను నిర్వహించాలని ఆదేశించారు.. క్రమం తప్పకుండా మంచి నీటి నమూనాలను సేకరించి, పరీక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ పెరిగే అవకాశం ఉందని, ఓపీ కౌంటర్లను పెంచాలని, అవసరమైతే ఓపీ వేళలను పొడిగించుకోవాలని చెప్పారు. అన్ని రకాల మందులు, వైద్య పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో శానిటేషన్, డైట్ నిర్వాహణ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో వార్డులు, వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా లేకపోయినా, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత లోపించినా ఆస్పత్రి సూపరింటెండెంట్‌లు, ఆర్ఎంవోలు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు క్రమంతప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట ప్రజలను దోచుకునే ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో పాముకాటు ఔషధాలను అందుబాటులో ఉంచాలన్నారు.



నారాయణపేట జిల్లా పస్పులలో ప్రాథమిక పాఠశాలలోకి చేరిన వర్షపు నీరు

ఉధృతంగా గోదావరి

భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి 7.3 మీటర్ల ఎత్తుతో ప్రవహిస్తోంది. మేడిగడ్డ బ్యారేజీలోకి 2.3 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. అంతేనీటిని బయటకు వదులుతున్నారు. దిగువన ఉన్న సమ్మక్క సాగర్ ప్రాజెక్టు 12 గేట్లను ఎత్తారు. ప్రాజెక్టులోకి 1.73 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. 2.14 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాగా పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువకు బొల్లారం గ్రామ సమీపంలో బుంగపడింది. జేసీబీ సాయంతో బుంగను పూడ్చేశారు. ఇక శ్రీశైలం ప్రాజెక్టుకు వరద తగ్గింది. రెండు గేట్ల ద్వారా 79,983 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆల్మట్టిలోకి 42,500 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. అంతేనీటిని వదులుతున్నారు. నారాయణపూర్‌లోకి 45వేల క్యూసెక్కుల వరద వస్తుండగా 54,410 క్యూసెక్కులను వదులుతున్నారు. జూరాలలోకి 60వేల క్యూసెక్కుల వరద వస్తోంది. 61వేల క్యూసెక్కులను వదులుతున్నారు.



నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలం సిర్సవాడలో దుందుభీ నది వద్ద నిలిచిపోయిన రాకపోకలు

ఎక్కడా ప్రాణ నష్టం జరగొద్దు: సీఎం రేవంత్

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి గురువారం ఆయన ఢిల్లీ నుంచి సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటలు, వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు.

సాగర్ కుడి కాలువకు నీటి విడుదలపై వివాదం

తెలంగాణకు సమాచారం ఇవ్వకుండానే నీరు విడుదల చేసుకున్న ఏపీ అధికారులు

» కేఆర్ఎంబీకి తెలంగాణ అధికారుల లేఖ

» సాగర్‌కు 1.21 లక్షల క్యూసెక్కుల వరద

నాగార్జునసాగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అనుమతి లేకుండా, ప్రాజెక్టు నిర్వహణను పర్యవేక్షిస్తున్న తెలంగాణ అధికారులకు సమాచారం ఇవ్వకుండా నాగార్జున సాగర్ కుడి కాల్వకు ఏపీ అధికారులు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ అధికారులు గురువారం కేఆర్ఎంబీకి లేఖ రాశారు. ఈ నీటి సంవత్సరంలో (ఈ ఏడాది జూన్ 1 నుంచి వచ్చే ఏడాది మే 31 వరకు) కేఆర్ఎంబీ ఉభయ తెలుగు రాష్ట్రాలకు కుడి, ఎడమ కాల్వలకు నీటి వాటాలను కేటాయించలేదు. దీంతో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఆయకట్టులో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసుకుంటున్నాయి. తెలంగాణ పరిధిలోని ఎడమ కాల్వకు ఈ నెల 4 నుంచి 11 వరకు పాలేరు జలాశయం నింపేందుకు 1.7 టీఎంసీలు విడుదల చేశారు. ఈ నెల 20 నుంచి పాలేరు జలాశయం నింపటంతోపాటు, రైతుల నారుమళ్ల అవసరాల నిమిత్తం నీటి విడుదల కొనసాగుతోంది. తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీకి సమాచారం ఇచ్చిన అనంతరం ఎడమ కాల్వకు, జంటనగరాల తాగు నీటి అవసరాలకు ఎస్ఎల్‌బీసీ ద్వారా నీటిని విడుదల చేసుకుంటోందని ప్రాజెక్టు ఇన్‌చార్జి ఎస్ఈ మల్లిఖార్జున్‌రావు తెలిపారు. అయితే ఏపీ ప్రభుత్వం తెలంగాణ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే బుధవారం సాయంత్రం నుంచి 500 క్యూసెక్కులు విడుదల చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీనిపై గురువారం కేఆర్ఎంబీకి లేఖ రాసినట్లు తెలిపారు.

సాగర్‌కు పెరిగిన ఇన్‌ఫ్లో

సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద రాక పెరిగింది. నీటిమట్టం గురువారం సాయంత్రానికి 576 అడుగులకు చేరింది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3,972 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తం 6,283 క్యూసెక్కులు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 1,21,400 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

పెళ్లి చేయకుంటే నగ్న ఫొటోలు బయటపెడతా

» బాలికతో పెళ్లి వద్దన్నందుకు కుటుంబసభ్యులకు ప్రియుడి బెదిరింపులు

» మాట్లాడదామని పిలిచి.. కొట్టి చంపిన ఆమె అన్న, స్నేహితుడు.. మెదక్ జిల్లా మగ్దుంపూర్‌లో ఘటన

తూప్రాన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బాలికతో పెళ్లి వద్దన్నందుకు ఆమె నగ్న ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ ఆమె కుటుంబసభ్యులను ఓ యువకుడు బెదిరించాడు. దాంతో ఆమె అన్న తన స్నేహితుడితో కలిసి అతడిని హత్య చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం మగ్దుంపూర్ (దొంతి)లో జరిగింది. హైదరాబాద్ బోరబండకు చెందిన మహ్మద్ సాబిల్(21) ఓ బాలికను ప్రేమించాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని భావించగా, బాలిక కుటుంబసభ్యులు అంగీకరించలేదు. బాలికతో తనకు పెళ్లి చేయకపోతే ఆమెతో తాను సాన్నిహిత్యంగా కలిసి ఉన్న ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ ఆమె పెద్దనాన్న కుమారుడు సంగారెడ్డికి చెందిన సయ్యద్ అఫ్సర్‌కు ఫోన్ చేసి సాబిల్ బెదిరించాడు. ఫొటోలు డిలీట్ చేయాలని పలుమార్లు అఫ్సర్ కోరినా సాబిల్ వినలేదు. అఫ్సర్ అతడి స్నేహితుడు పోతారెడ్డిపల్లికి చెందిన సార్లోల్ల సంతోష్.. మాట్లాడుకుందామని ఈ నెల 21న సాబిల్‌కు ఫోన్ చేసి పిలిచారు. అఫ్సర్ చెప్పిన చోటుకు సాబిల్ రాగానే అతడిని కారులో ఎక్కించుకుని శివ్వంపేట మండలం మగ్దుంపూర్ శివారుకు తీసుకెళ్లారు. అక్కడ మొబైల్‌లో ఉన్న ఫొటోలో తొలగించాలని కోరగా సాబిల్ అంగీకరించలేదు. పైగా ఏం చేసుకుంటారో చేసుకోండని బెదిరించాడు. దాంతో కోపోద్రిక్తులైన అఫ్సర్, సంతోష్.. సాబిల్ మొబైల్‌ను లాక్కొని అతడి గొంతు నులిమి పక్కనే ఉన్న ప్రీకాస్ట్ గోడకు తల బలంగా కొట్టారు. సాబిల్ స్పృహతప్పి పడిపోగా, బండరాయితో తలపై కొట్టి చంపేశారు. తర్వాత అతని ఒంటిపై ఉన్న దుస్తులు తొలగించి, అక్కడే పడేసి పారిపోయారు. గత సోమవారం రాత్రి ఈ ఘటన జరగ్గా మంగళవారం ఉదయం మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. దర్యాప్తు చేపట్టిన పోలీసుల అఫ్సర్, సంతోష్‌ను గురువారం అరెస్ట్ చేశారు.

నేటి నుంచి 'దోస్త్' ప్రత్యేక విడత కౌన్సెలింగ్

హైదరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాల కౌన్సెలింగ్ శుక్రవారం నుంచి ప్రారంభంకానుంది. రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈనెల 31వరకు కొనసాగుతుందని దోస్త్ కన్వీనర్, తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు. దివ్యాంగులు, ఎన్‌సీసీ, క్రీడల విభాగం దరఖాస్తుదారులకు సంబంధించి ప్రత్యేక విభాగం విద్యార్థుల ధ్రువీకరణపత్రాల పరిశీలన ఈ నెల 31న ఉంటుందని, ఆగస్టు 3న జాబితా విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు సాధించని విద్యార్థులు శుక్రవారం నుంచి జరగనున్న ప్రత్యేక కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చని, ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయనివారు రూ.400 చెల్లించి చేసుకోవచ్చన్నారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు సీటు ఖరారు కోసం ఎక్కువ ఆప్షన్లు ఇవ్వాలని బాలకిష్టారెడ్డి కోరారు. అలాగే అన్ని ప్రైవేటు, సెల్ఫ్ ఫైనాన్స్ కాలేజీల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆగస్టు 11, 12న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, ఇందులో నాన్ లోకల్ విద్యార్థులందరికీ అవకాశం ఇస్తామన్నారు.

సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీలో ప్రవేశాలు

ములుగులోని సమ్మక్క-సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి షెడ్యూల్ విడుదలైంది. నాలుగేళ్ల కాలవ్యవధి కలిగిన బీఏ (హానర్స్) ఇన్ ఇంగ్లిష్, బీఏ (హానర్స్) ఇన్ ఎకనామిక్స్‌లో జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించిన కేంద్రీయ విశ్వవిద్యాలయాల ప్రవేశ పరీక్ష (సీయూఈటీ)లో లభించిన స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నట్టు తెలిపింది. విద్యార్థులు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని, ప్రాథమిక మెరిట్ జాబితాను ఆగస్టు 4న వెలువరించనున్నట్టు పేర్కొంది. తుది మెరిట్ జాబితా, కౌన్సెలింగ్ నోటిఫికేషన్ ఆగస్టు 6న విడుదలవుతుందని, ఆగస్టు 11న ప్రత్యక్ష విధానంలో కౌన్సెలింగ్/ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందని తెలిపింది. మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్ కోసం www.ssctu.ac.in వెబ్‌సైట్‌లో లేదా admissions@ssctu.ac.in ఈమెయిల్ చిరునామాలో సంప్రదించవచ్చు.

ఆగస్టు 3న టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ పరీక్షలు

టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ లోయర్ గ్రేడ్ థియరీ పరీక్షలు ఆగస్టు 3న నిర్వహించనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు కృష్ణారావు గురువారం తెలిపారు. 3న ఈ పరీక్షల పేపర్-1.. ఎడ్యుకేషనల్ సైకాలజీ అండ్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ ఉదయం 11 గంట నుంచి ఒంటి గంట వరకు, పేపర్-2.. మెథడ్స్ ఆఫ్ టీచింగ్ జనరల్ మధ్యాహ్నం 2 గంట నుంచి 3, పేపర్-3.. మెథడ్స్ ఆఫ్ టీచింగ్ స్పెషల్ 3.30 గంటల నుంచి 4.30 వరకు ఉంటుందని పేర్కొన్నారు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84, RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.